సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమం ద్వారా ప్రచురించబడుతున్న

# ఋషి ప్రసాద్

Rishi Prasad (Telugu)

Price : Rs. 6/-
Publication Date : 1st Sep 2013
Year : 8 Issue : 10
(Continuing Issue : 249)

2004 సం॥లో శంకరాచార్య శ్రీ జయేంద్ర సరస్వతి గారిని అరెస్టు చేసి 'వీరు దోషులు' అనే హేయమైన వాతావరణం సృష్టించడం జరిగింది. లోక కల్యాణంలో నిమగ్నమైన మన సంత్ సమాజం మరియు సంస్కృతిపైన ఈ విధమైన ఆక్రమణలు జరిగినప్పుడల్లా పూజ్యబాపూజీ గారు సంస్కృతిని రక్షించడానికై తమ గళాన్ని విప్పుతూ ఉన్నారు. ఇప్పుడు ఎప్పుడైతే పూజ్యబాపూజీ గారిని దుష్టవ్యూహంతో అరెస్టు చెయ్యడం జరిగిందో అప్పుడు కోట్లాది సంఖ్యలో దేశ ప్రజలు, సంత్ సమాజం రోడ్లపైకి దిగి వచ్చింది.




సంత్-సమ్మేళనం, సూరత్


జంతర్-మంతర్, ఢిల్లీ

కుట్రతో జరిగిన పూజ్యబాపూజీగారి అరెస్టును వ్యతిరేకించడానికి ఢిల్లీలో ఒక్కచోటికి చేరిన లక్షలాది జనసమూహం

## అలా ఎందుకు ?

| | |
|---|---|
| అమ్మాయి యొక్క ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన పోలీసు ఎఫ్.ఐ.ఆర్‌లో బలాత్కారం అనే ఆరోపణ లేదు → | అటువంటప్పుడు బలాత్కారానికి చెందిన నాన్-బెయిలబుల్ సెక్షన్ ఎందుకు బనాయించబడింది ? |
| అమ్మాయి యొక్క మెడికల్ టెస్ట్ రిపోర్టు - సాధారణం → | అలాంటప్పుడు మీడియా ద్వారా బలాత్కారం నిర్ధారణ అయ్యిందనే దుష్ప్రచారం ఎందుకు చెయ్యబడింది ? |
| అమ్మాయి ఉత్తరప్రదేశ్ వాసి, చదువుతున్నది మధ్యప్రదేశ్‌లో, చెప్పబడే సంఘటన జోధ్‌పూర్ (రాజ.)లో అని చెబుతుంది → | మరి ఎఫ్ఐఆర్ ఐదు రోజుల తరువాత ఢిల్లీలో కమలా మార్కెట్ పోలీసు స్టేషన్‌లో రాత్రి 2.45ని॥లకు ఎందుకు నమోదయ్యింది ? |
| "మాకు ఎటువంటి సీ.డీ. లేదా వీడియోక్లిప్ దొరకలేదు. ఇవి అసత్యాలు." - పోలీసు డీ.సీ.పి. అజయ్ పాల్ లాంబా → | అటువంటప్పుడు అశ్లీల సీ.డీ. లభించిందనే అసత్యపు దుష్ప్రచారం ఎందుకు చెయ్యబడింది ? |
| తాంత్రిక విధి మరియు ఇతర ఆరోపణలు ఏవైతే ఉన్నాయో వాటిని సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. → | వాటినే కొన్ని మీడియాల ద్వారా మిర్చి-మసాలాలు కలిపి మళ్ళీ ఎందుకు ప్రసారం చేస్తూ ఉన్నారు ? |

మరి ఇప్పటికీ ఈ దుష్ప్రచారం యొక్క గుట్టు బయట పడడం ఇంకా మిగిలి ఉందా ?



ముట్టడించబడిన హిందువులారా ! అబద్ధపు ఆరోపణలతో, దుష్ప్రచారాలతో మీ మార్గదర్శకులు మరియు సంత్‌లు ప్రణాళికా బద్ధంగా సమాప్తం గావించబడతారు. ఈ విషయం మీకు అర్థమయ్యేటప్పటికి చాలా ఆలస్యమై ఉంటుంది. - ప్రసిద్ధ న్యాయవాది శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి.

పూజ్యబాపూజీగారి పైన జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా లక్షలాది ప్రజలు ఎన్నో ర్యాలీలు, ధర్నాప్రదర్శనలు చేశారు.
అయినప్పటికీ ఎక్కువ భాగం మీడియా ఈ నిజాన్ని సమాజానికి దాచిపెట్టి కొంతమంది వ్యతిరేక ప్రదర్శనలను అధికం చేసి చూపాయి.




స్థలాభావం వలన అన్ని ఫోటోలను ప్రచురించలేకపోతున్నాము. ఇతర అనేక ఫోటోల కొరకు వెబ్‌సైట్ www.ashram.org ను చూడండి

# ఋషి ప్రసాద్

(**Rishi prasad**) Monthly Magazine

హిందీ, గుజరాతీ, మరాఠీ, ఒడియా, తెలుగు, కన్నడ, ఇంగ్లీషు, సింధీ, సింధీ (దేవనాగరి) మరియు బెంగాలీ భాషలలో ప్రచురించబడుతుంది.

**Year-08** **Issue-10**

**Language - Telugu** (Continuing Issue-249)

Publication Date : 1st Sep 2013 Price : Rs. 6/-

**Bhadrapad-Aswayujam Vikram Samvat 2070**

**Swamy : Sant Shri Asharamji Ashram**

**Publisher & Printer :** Shri Kaushikbhai P. Wani

**Place of Publication :** Sant Shri Asharamji Ashram, Motera, Sant Shri Asharamji Bapu Ashram Marg, Sabarmati, Ahmedabad - 380 005 (Gujarat).

**Printed At :** Hari Om Manufacturers, Kunja Matraliyon, Pounta Sahib, Sirmour (H.P.) - 173025.

**Editor :** Shri Kaushikbhai P. Wani

**Co-Editors :** Dr P.K. Makwana, Srinivas


**సభ్యత్వ రుసుము (పోస్టు ఖర్చులతో సహా)**

**భారతదేశంలో**

| గడువు | హిందీ, ఇతర భాషలలో | ఇంగ్లీషు భాషలో |
|---|---|---|
| 1 సం॥ | రూ. 60/- | రూ. 70/- |
| 2 సం॥ | రూ. 100/- | రూ. 135/- |
| 5 సం॥ | రూ. 225/- | రూ. 325/- |
| జీవితచందా | రూ. 500/- | ---- |

**విదేశాలలో (అన్ని భాషలలో)**

| గడువు | సార్క్ దేశాలు | ఇతర దేశాలు |
|---|---|---|
| 1 సం॥ | రూ. 300/- | US $ 20 |
| 2 సం॥ | రూ. 600/- | US $ 40 |
| 5 సం॥ | రూ. 1500/- | US $ 80 |

దయచేసి మీ సభ్యత్వ రుసుమును లేదా ఇతర ఏ విధమైన పైకాన్నిగానీ రిజిష్టర్డ్ లేదా సాధారణ పోస్టు ద్వారా పంపించకండి. ఈ విధంగా పంపబడే పైకం జమకాక పోవడంలో ఆశ్రమం వారి బాధ్యత ఏమాత్రమూ ఉండదు. మీరు పంపే పైకాన్ని మనియార్డరు ద్వారా గానీ, డిమాండ్ డ్రాఫ్టుద్వారా గానీ (ఋషి ప్రసాద్' పేరున అహ్మదాబాదుకు) పంపవలసిందిగా ప్రార్థన.


సంప్రదించండి : 'ఋషి ప్రసాద్', సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమము, సంత్ శ్రీ ఆశారామ్‌జీ బాపూ ఆశ్రమ మార్గ్, సాబర్‌మతి, అహ్మదాబాదు-380005 (గుజరాత్); **ఫోన్ నెం : (079) 27505010 - 11, 39877788.**

E-mail : ashramindia@ashram.org

Web-site : www.ashram.org
www.rishiprasad.org


## ● ఈ సంచికలో... ●


(1) దుష్టపన్నాగానికి వ్యతిరేకంగా సంత్ సమాజం యొక్క శంఖారావం 4

(2) వీరంటారు... 5

(3) అన్యాయానికి వ్యతిరేకంగా నినాదాలు... 6

(4) పూజ్యబాపూజీగారిని అపకీర్తి పాలు చెయ్యడానికి యోచించి పన్నిన... 7

(5) తత్త్వ దర్శనం 11

❁ ధ్రువుడు మరియు విష్ణు భగవానుని యొక్క రహస్యమగు మాటలు

(6) సద్గురువు మహిమ 12

❁ శిష్యునిగా కాదు, నేరుగా గురువును చేశారు

(7) జీవన పథం 14

❁ దీని ఆధీనతతో పరమ స్వాధీనత

(8) ఇప్పుడు కాకపోతే మరెప్పుడు చేస్తావు ? 15

(9) మంగళ పర్వం 16

❁ ఇంద్రియాలపై విజయాన్ని సాధించే పర్వం : విజయదశమి

(10) సంయమనం యొక్క శక్తి 18

❁ భారతీయ మనోవిజ్ఞానం ఎంతటి యథార్థం !

(11) ఉపాసనా అమృతం 19

❁ సుఖ-శాంతులను, పుణ్యాన్ని వృద్ధి చేసేది : శ్రాద్ధ కర్మ

(12) శ్రీకృష్ణ భగవానుని యొక్క 64 దివ్య గుణాలు 21

(13) శాస్త్ర మంథనం 22

❁ ఇష్టునిపై నిష్ఠ, దృఢత్వం మరియు ఆత్మ విశ్రాంతి వలన సాఫల్యత

(14) జ్ఞాన గంగోత్రి 23

❁ దు:ఖాన్ని పండుగగా మార్చుకొనే కళ

(15) చింతన ధార 24

❁ అయ్యయ్యో ! ఎటువంటి దు:ఖదాయకమైనదో మమత !

(16) శాస్త్ర ప్రసాదం 25

❁ పెద్దలను గౌరవించడం వలన కలిగే శుభ ఫలం

(17) సంత్ సతాయే తీనోం జాయేం, తేజ్ బల్ ఔర్ వంశ్ 30

(18) మంగళ పర్వం 31

❁ ఆ ఘడియలు ఆత్మసాక్షాత్కారం నాటివి.

(19) శరీర ఆరోగ్యం 33

❁ ఆరోగ్యానికి, పర్యావరణానికి అమోఘమైనది ఆవునెయ్యి

(20) సంస్థా సమాచారం 34



## వివిధ టీ. వీ. ఛానళ్ళలో పూజ్య బాపూజీ గారి సత్సంగ ప్రవచనాలు

| A2Z NEWS | AASTHA | ఆస్థా భజన | care WORLD | సత్య | మంగళమయ |
|---|---|---|---|---|---|
| రోజూ ఉ॥ 3, 5-30, 7-30 గం॥లకు, రాత్రి 10 గం॥లకు మరియు మ॥2-40 గం॥లకు (కేవలం మంగళ,గురు,శనివారాలు) | రోజూ ఉ॥ 9-40 ని॥లకు | రోజూ రాత్రి 9-20 ని॥లకు | రోజూ ఉ॥ 7-00 గం॥లకు | రోజూ మ॥ 2-00 గ॥లకు | ఛానల్ www.ashram.org లో లభిస్తుంది |

❁ '**A 2 Z** ఛానల్' బిగ్ టీ.వీ.(ఛానల్ నం. **425**)లో లభిస్తుంది. ❁ 'ఆస్థా ఛానల్' డిశ్ టీ.వీ.(ఛానల్ నం. **761**), టాటా స్కై (ఛానల్ నం.**180**), వీడియోకాన్ (ఛానల్ నం.**677**), డీడీ డైరెక్ట్ +.(ఛానల్ నం.**30**) మరియు బిగ్ టీవీ (ఛానల్ నం.**650**)లో లభిస్తుంది.

❁ 'మంగళమయ ఛానల్' ఇంటర్నెట్‌లో **www.ashram.org/live** లింక్‌లో లభిస్తుంది.



Opinions expressed in this magazine are not necessarily of the editorial board. Subject to Ahmedabad Jurisdiction

# దుష్టపన్నాగానికి వ్యతిరేకంగా సంత్ సమాజం యొక్క శంఖారావం



ఈ రోజున పూర్తిగా అమ్ముడు పోయిన కొందరు వ్యక్తులను నేను కొన్ని ప్రశ్నలు అడగాలను కొంటున్నాను. ఎప్పటి దాకా నేరం ఋజువు కాదో అప్పటిదాకా ఏ వ్యక్తినీ దోషిగా భావించకూడదని రాజ్యాంగం చెబుతుంది. అలాంటప్పుడు మీరు మా సంత్ శ్రీ ఆశారామ్‌జీ బాపూగారిని దోషి అని ఎలా అంటున్నారు ? ఇది భారతరాజ్యాంగానికే అవమానం. ఆరు కోట్ల అనుచరుల హృదయాలలో కరవాలాలను దింపడం – ఇది భారత రాజ్యాంగం యొక్క హత్య కాదా ?

జగద్గురు జయేంద్ర సరస్వతిగారిపైన కూడా మీరు ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టులో వారు నిర్దోషులని ఋజువయ్యింది. దానిని మీడియా ఎందుకు చూపలేదు ? ఈ రోజు దాకా మీరు ఎందుకు క్షమాపణ కోరలేదు ? మా సంత్ సమాజానికి చాలా పెద్ద సంఘం ఉంది. అది శాంతి–శాంతి–శాంతి అని అంటూ ఉంది. కాబట్టి దానిని కేవలం శాంతమైనదని భావించకండి. క్రాంతి... క్రాంతి !"

**– మహామండలేశ్వర్ శ్రీ సునీల్ శాస్త్రీజీ మహారాజ్**



"మన పరమపూజ్య బాపూజీ భారత దేశానికి గౌరవం, హిందూ ధర్మానికి గౌరవం." **– స్వామీ శ్రీ ఓంజీ మహారాజ్, అధ్యక్షులు, హిందూ రాష్ట్ర నిర్మాణ మహా సంఘం.**




"ఏ సంస్థలు భారతదేశ వికాసానికి పనిచేస్తూ ఉన్నాయో వాటిపైన గొడ్డలివేటు వెయ్యబడుతూ ఉంది. పూజ్య బాపూజీ వంటి మహాపురుషులపై ఇటువంటి తుచ్ఛ ఆరోపణలు చెయ్యబడుతూ ఉన్నాయి ! మేము వీటిని సహించబోము." **– శ్రీ మహంత్ స్వామి విశ్వేశ్వరానందజీ, అధ్యక్షులు, అఖిల భారతీయ సంత్ సమితి, గుజరాత్**

"పూజ్యబాపూజీ మన యొక్క విశ్వగురువులు. రాముడెక్కడ ఉంటే కాముడు అక్కడ ఉండడు. ఎక్కడైతే సాక్షాత్తు ఆశారామ్ కూర్చొని ఉంటారో అక్కడ కామునికి ఏం పని ? ఎంత దుష్ప్రచారం ఉందో దాని వెనుక అంత డబ్బు ఉంది, రాజకీయం, మతమార్పిడి



చేసేవారి బలం ఉంది, అనేక ఎన్జీవోల (నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్) రూపుదాల్చి వ్యాప్తి చెంది ఉన్న భారతీయ సంస్కృతిని నశింపజేసే దుష్టపన్నాగ దారులున్నారు."

**– మహామండలేశ్వరులు శ్రీ పరమాత్మానందజీ మహారాజ్**



దుష్టులైనవారు ఏ అవమానాన్ని చేస్తూ ఉన్నారో అది ఒక్క బాపూజీ గారికి అవమానం కాదు. హిందూ సమాజానికే అవమానం. భారతదేశానికే అవమానం."

**– శ్రీ ప్రమోద్ ముతాలిక్, అధ్యక్షులు, శ్రీరామ్ సేన**



"పూజ్య బాపూజీ వంటి సంత్‌లు కామవాంఛలకు వేలాది కోసుల దూరంలో ఉంటారు. అటువంటివారిపైన నీచమైన ఆరోపణలను చెయ్యడం ఎంత దౌర్భాగ్యం !" **– శ్రీ పరమేశ్వర దాస్‌జీ మహారాజ్, ఉపాధ్యక్షులు అఖిల భారతీయ సంత్ సమితి**



"కొందరు రాజకీయ నాయకులు మరియు అమ్ముడుపోయిన మీడియా వాళ్ళు దేశాన్ని పాడుచెయ్యడానికై పూనుకొని ఉన్నారు. మన యొక్క సంత్‌లను అవ మానించడానికి పూనుకొని ఉన్నారు. ఇప్పుడు మీరు మేల్కొండి, మేల్కొల్పండి. దుష్ప్రచారాలను పట్టించు కోకండి." **– డా. మస్త్ బాబాజీ, శ్రీకృష్ణ ప్రణాళీ సంప్రదాయం**



"లక్షలాది, కోట్లాది ప్రజలకు వ్యసనాల నుండి ముక్తిని కలిగించే, ఆధ్యాత్మిక దీపాన్ని వెలిగించే బాపూ పైన ఇటువంటి ఆరోపణ ఒక లోతైన కుట్ర."

**– యువ క్రాంతి ద్రష్ట సంత్ దినేశ్ భారతీజీ**



"నమ్మండి, బాపూజీ నిజాయితీ పరుడు, సహృదయుడు, అల్లాకు మంచి భక్తుడు."

**– మౌలానా బిలాల్ అబ్దుల్ కరీం ఖాదరీ**

"ఈ నాడు ఈ లోకంలో అవినీతికి, దుష్కృత్యాలకు అందరికంటే పెద్ద శత్రువు ఎవరైనా ఉన్నారంటే వారు బాపూజీగారే. అందువలన వారిపైన అందరికంటే ఎక్కువ దాడులు (దుష్టపన్నాగాలు) జరుపబడుతూ ఉన్నాయి.



సూరత్ ఆశ్రమంలో 2006 గురు పూర్ణిమ సందర్భంగా నేను కెమెరా ఎదుట చెప్పి ఉన్నాను. 'బాపూజీ ! ఇప్పుడు మీకు వ్యతిరేకంగా దుష్టపన్నాగాలు జరుప బడుతూ ఉన్నాయి. త్వరలోనే మీకు ఎలాంటి-ఎలాంటి అపకీర్తి జరుగుతుందంటే మీరు ఊహించను కూడా ఊహించలేరు.' ఆ సమయంలో నేను డాంగ్ (గుజరాత్) ప్రాంతం నుండి వచ్చాను. అక్కడ బాపూజీ మతమార్పిడిని అడ్డుకొనే చాలా గొప్ప పనిని చేశారు. గత 10 సంవత్సరాలలో ఈ దేశాన్ని బానిసగా మార్చడాన్ని అడ్డుకోవడంలో అన్నింటి కంటే ఏదైతే గొప్ప శక్తి ఉందో అది ఆశారామ్‌జీ బాపూయే. ఈ కారణంగానే వీరు అందరికంటే ఎక్కువగా గురిపెట్టబడి ఉన్నారు. అటువంటి పరిస్థితిలో పూజ్యబాపూజీగారికి తోడుగా ఉండడం అవసరం.

ఈ ఛానళ్ళు రెండు కారణాల వల్ల ఈ విధమైన దుష్ప్రచారానికి పాల్పడతాయని నేను అంటున్నాను. ఒక పెద్ద కారణం స్పాన్సర్‌షిప్, రెండవ కారణం టి.ఆర్.పి. ఒక సులభమైన పద్ధతి ఎప్పుడైతే ఈ వార్తలు మొదలౌతాయో అప్పుడు దేశంలోని కోట్లాది భక్తులు ఆ ఛానళ్ళను మూసెయ్యాలి. ఒకవేళ ఆరుకోట్ల మంది అలా ఛానళ్ళను మూసేశారంటే ఈ వ్యర్థ ప్రలాపనలు చేసేవారి నోళ్ళు మూతపడతాయి. మరొకటి సోషల్ మీడియాలో అటువంటి ఛానళ్ళ పేజీ ఏదైతే ఉందో దానిని డిస్‌లైక్ చెయ్యండి, దానిలో మీ మాటలను ఉంచండి. మూడవది ఇటువంటి సమ్మేళనాలు మండలాలు, జిల్లా, రాష్ట్రస్థాయిలో విభిన్న ప్రాంతాలలో జరపాలి. చివరికి ఈ నాటికీ టీ.వీ. కంటే ఎన్నో రెట్లు ప్రత్యక్ష సత్‌సంగం ప్రభావాన్ని చూపిస్తుంది. సత్యం ఇంకా దృఢం అవుతుంది. అది నిజమైనదిగా, బలమైనదిగా ఉంటుంది. ఈ పోరాటానికి మీడియాలో ఇంకా మంచి వాళ్ళ యొక్క అవసరం ఉంది. 'సుదర్శన్' వంటి ఎన్నో ఛానళ్ళ అవసరం ఉంది."

**– శ్రీ సురేశ్ చౌహాన్, చైర్మన్, సుదర్శన్ ఛానల్**



"ఇది బాపూజీగారిపైన దాడి కాదు, ఇది సంత్ సమాజంపైన దాడి."

**– మహాత్యాగీ రామ్‌బాలక్ దాస్‌జీ, అధిపతి, పాటేశ్వర్ ధామ్.**

## వీరంటారు...



"సాధుసంత్‌లను గురించి అనేక ఆరోపణలు చేసే పరంపర దేశంలో పెరిగిపోయింది. మీరు ఎవరైనా మౌల్వీ పైన గానీ, క్రిష్టియన్ ఫాదరీలపైన గానీ ఆరోపణలు చెయ్యడం చూశారా ? ఆశారామ్ బాపూజీగారి జీవితం చాలా సాత్త్వికమైన జీవనం."

**– శ్రీ ప్రవీణ్ తొగాడియా, అంతర్జాతీయ కార్యకారి అధ్యక్షులు, వి.హి.ప.**



"బాపూజీగారికి వ్యతిరేకంగా రాజకీయ కుట్ర జరుపబడుతూ ఉంది. మొదటి నుండీ వారు ఒక రాజకీయ పార్టీచే గురిపెట్టబడి ఉన్నారు."

**– డా. రమణ్ సింగ్, ముఖ్యమంత్రి, ఛత్తీస్‌గఢ్**



"పూజ్యబాపూజీగారిని అనవసరంగా ఇబ్బంది పెట్టకూడదు."

**– శ్రీ ఉద్ధవ్ ఠాకరే, శివసేన ప్రముఖ్**



"ఎవరిపైనైనా ఇటువంటి ఆరోపణ చెయ్యడం సులభం. ఈ రోజున సంత్ ఆశారామ్‌జీ యొక్క అనుయాయులు ప్రపంచమంతటా ఉన్నారు. ఇటువంటి సంఘటన కారణంగా వారి కీర్తికి ఎంతటి విఘాతం కలుగుతుందో ఇది అర్థం చేసుకోవలసిన విషయం. సంఘటన చెప్పబడుతుంది జోధ్‌పూర్‌లో జరిగినట్లుగా, ఐదు రోజుల దాకా ఆ అమ్మాయి, వారి కుటుంబసభ్యులు ఢిల్లీలో ఉన్నారా లేక మరింకెక్కడ ఉన్నారో ఎవరికీ తెలియదు. దాని తరువాత ఢిల్లీలో రిపోర్టు వ్రాయించారు, రాజస్తాన్‌లో ఎందుకు వ్రాయించలేదు ? ఇది కేవలం కుట్ర మాత్రమే."

**– శ్రీ కైలాస్ విజయ వర్గీ, వాణిజ్య ఉద్యోగ మరియు సూచన, ప్రౌద్యోగిక మంత్రి, మధ్యప్రదేశ్.**



"నా నమ్మకమేమిటంటే ఏదో పన్నాగాన్ని గౌరవనీయులైన ఆశారామ్‌జీ బాపూపైన పన్నుతూ ఉన్నారు. దీనిపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసినట్లయితే బాపూజీగారు నిర్దోషులుగా నిరూపించ బడతారు."

**– శ్రీ నరోత్తమ్ మిశ్రా, ఆరోగ్యమంత్రి, మ.ప్ర.**

## అన్యాయానికి వ్యతిరేకంగా బలంగా నినాదాలు చెయ్యడానికి వివిధ సంఘాలు రోడ్లపైకి వచ్చాయి

పూజ్యబాపూజీగారిపైన అబద్ధపు, ఇష్టారీతి ఆరోపణలు చేసి వారిని జైలుకు పంపించిన కుట్రకు వ్యతిరేకంగా అనేక సామాజిక మరియు ధార్మిక సంఘాలు రోడ్లపైకి దిగి వచ్చాయి. వివిధ ప్రాంతాలలో వేర్వేరు మాధ్యమాల ద్వారా శాంతియుత పద్ధతిలో వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ ఉన్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలలో శ్రీ యోగ వేదాంత సేవా సమితి, యువా సేవా సంఘాలు, హిందూ జన జాగృతి సమితి, విశ్వహిందూ పరిషత్తు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సనాతన సంస్థ, జైన్ జాతీయ యువ సేన, విశ్వలోకార్పణ్ బహు ఉద్దేశీయ సేవా సంఘ్, జాతీయ వార్కరీ సేన, భారత స్వాభిమానం, సంకల్ప మిత్ర మండల్, హిందూ సామ్రాజ్య సేన, భజరంగ దళ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు, శివసేన, పతంజలి యోగ సమితి, సావర్కర్ ప్రతిష్ఠాన్, హిందూ విఘ్ను పరిషత్తు, శ్రీరామ్‌సేన, హిందూ ఏకతా ఆందోళన్, స్వాతంత్ర్య వీర్ సావర్కర్ స్మృతి ప్రతిష్ఠాన్, సమస్త హిందూ ఆఖాడీ మొదలగు అనేకానేక సంఘాల యొక్క విభిన్న శాఖలు వ్యతిరేక ప్రదర్శనల ద్వారా సమాజానికి వాస్తవాన్ని వివరించాయి. మరియు బాపూజీగారికి వ్యతిరేకంగా కుట్రలు, దుష్ప్రచారాలు చేసేవారి పట్ల వ్యతరేకతను తెలియజేశాయి.

విశ్వహిందూ పరిషత్తు, భజరంగ దళ్, ధర్మ జాగరణ్, హిందూ క్రాంతి దళ్, హిందూ జాగృతి మంచ్, యువా జాగృతి మంచ్, భగవాన్ వాల్మీకి యువా దళ్, సద్గురు కబీర్ ముఖ మందిర్ ట్రస్ట్, హిందూ ధర్మ రక్షా సమితి, సనాతన ధర్మ సభా మరియు గీతా జయంతి ఉత్సవ సభకు చెందిన అధికారులు జాలంధర్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మరుసటి రోజున విశాల ర్యాలీతో విరోధ-ప్రదర్శనను నిర్వహించారు.

జంతర్-మంతర్, ఢిల్లీలో సనాతన సంస్కృతి దళ్, సార్థక మహిళా సంఘటన్ మొదలగు విభిన్న సంఘాల ఆధ్వర్యంలో సత్యాగ్రహం మరియు విశాల సంత్-సమ్మేళనం జరిగింది. దీనిలో దేశం యొక్క అనేక సంత్‌లు నిర్దోషులైన పూజ్యబాపూజీగారిపైన జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా గొంతెత్తారు, వారిని వెంటనే విడుదల చెయ్యాలని కోరారు.

పంజాబ్‌లో అక్కడి ప్రసిద్ధ సంత్‌లు బాపూజీగారిపైన మోపబడిన ఆరోపణలు మరియు కుట్రలకు వ్యతిరేకంగా సంత్-సమ్మేళనాన్ని జరిపి తమ గళాన్ని విప్పారు. ఈ సంత్ సమ్మేళనంలో 'ప్రధాన విరక్త్ వైష్ణవ మండల్'కు చెందిన మహామండలేశ్వరులు 1008 మహంత్ శ్రీ గంగాదాస్‌జీ మహారాజ్, షడ్దర్శన్ సంత్ సమాజ్'కు చెందిన మహామాత్యులు మహంత్ శంభూనాథ్‌జీ శాస్త్రి, ఉదాసీన్ ఆశ్రమానికి చెందిన మహంత్ బాబా రాజ కిశోర్‌జీ, 'షడ్దర్శన్ సంత్ సమాజ్'కు చెందిన అమాత్యులు మహంత్ కేశవదాస్‌జీ మహారాజ్, 'విరక్త వైష్ణవ మండల్'కు చెందిన అమాత్యులు మహంత్ బలిరామ్ దాస్‌జీ మహారాజ్, 'విరక్త వైష్ణవ మండల్'కు చెందిన నిర్వాహక సభ్యులు స్వామీ రామచంద్రదాస్‌జీ మహారాజ్ మొదలగు అనేక సంత్‌లు హాజరయ్యారు.

స్థలాభావం కారణంగా అన్ని సంఘాల,ప్రదేశాల పేర్లను ఇక్కడ ఇవ్వలేకపోతున్నాము. ఇతర అనేక ప్రదేశాలలో జరిగిన విరోధ-ప్రదర్శనలు మరియు ర్యాలీల ఫోటోలను మీరు ఈ పత్రిక యొక్క కవరు పేజీలలో, ఆశ్రమ వెబ్‌సైట్ www.ashram.org లో తప్పక చూడండి.

### వీరంటారు...



ఒక పన్నాగం పన్నబడుతూ ఉంది, ప్రజలను భ్రమింపజేస్తూ ఉన్నారు. పూజ్య బాపూజీ గారిపైన విదేశీ శక్తులు, దుష్ట పన్నాగ దారులు ఏదైతే పన్నాగాన్ని ఈ సారి పన్నారో, అది ఎంతో నిందించదగినది. ఈ రోజు ఇది మనకు ఎంత దు:ఖదాయకమైన విషయమేమిటంటే బాపూజీగారిని వీరు ఎటువంటి సరియైన ఆధారం లేకుండా జోధ్‌పూర్ జైలులో ఇన్ని రోజులదాకా ఉంచారు. బాపూజీగారి పట్ల ప్రవర్తించిన విధంగా వీళ్ళు ఎన్నడూ ఉగ్రవాదుల పట్ల ప్రవర్తించలేదు.

బాపూజీ మన జాతీయ సంత్‌లు మరియు కుట్రతో వారిని జైలులో ఉంచారు. మేము ఎలుగెత్తి చాటేదేమి టంటే వీలైనంత త్వరగా బాపూజీగారిని జైలు నుండి విడుదల చెయ్యాలని."

**- మహంత్ శ్రీ ఘనశ్యామానందజీ మహారాజ్,**
**అధ్యక్షులు, 'డివైన్ వైదిక్ అసోసియేషన్.'**

(ప్రతి మానవతాప్రేమి, దేశప్రేమి దీనిని తప్పక చదవండి.)

### పూజ్యబాపూజీగారిని అపకీర్తి పాలు చెయ్యడానికై

# యోచించి పన్నిన దుష్ట పన్నాగం

గత 50 సంవత్సరాల నుండి సంయమనం, సాధన మరియు సత్‌సంగం యొక్క మహిమను ప్రతి వ్యక్తి వద్దకు చేర్చే మరియు గత 8 సం॥ల నుండి ప్రపంచంలో యువత యొక్క ఓజస్సును, తేజస్సును నశింపజేసే టటువంటి 'వేలంటైన్ డే' స్థానంలో 14 ఫిబ్రవరిని 'మాతృ-పితృ పూజా దినోత్సవం'గా జరుపుకొనే చక్కని ప్రేరణను ఇచ్చి పూజ్య సంత్ శ్రీ ఆశారామ్‌జీ బాపూ సంయమనం, మైత్రి, బ్రహ్మజ్ఞానం, బ్రహ్మనిష్ఠ మరియు లోకకల్యాణం మూర్తీభవించిన స్వరూపులు. కానీ భారతీయ సంస్కృతికి వ్యతిరేకంగా పనిచేసే ధర్మవ్యతిరేక శక్తులు వేటికైతే నైతికత, సాంస్కృతిక ఉన్నతితో భారీ నష్టం జరుగుతుందో అవి మీడియాను మాధ్యమంగా చేసుకొని కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి నిరంతరం సంత్ శ్రీకి వ్యతిరేకంగా పెద్ద పెద్ద పన్నాగాలను పన్నుతూ వస్తూ ఉన్నాయి. అలాగే ముందుగా వేసుకొన్న ఒక పథకం ప్రకారం 20 ఆగస్టున ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఒక అమ్మాయిని పావుగా చేసుకొని ఆమె ద్వారా వేధించారనే అసత్యపు ఆరోపణ చేయించి, బలాత్కారం జరిగిందని ప్రచారం చేశారు. ఎక్కువ శాతం మీడియా ద్వారా అబద్ధపు, నిరాధారమగు మరియు బాపూజీగారి కీర్తిని పాడుచేసే వార్తలు వ్యాపింపజేసి కోట్లాది దేశవాసుల ధార్మిక భావనలకు దు:ఖాన్ని కలిగించారు.

### ఎలా మొదలయ్యింది హేయమైన పన్నాగం ?

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అమ్మాయి, ఎవరైతే మధ్యప్రదేశ్‌లో చదువుతూ ఉందో ఆమె జోధ్‌పూర్ (రాజస్థాన్)లో తనను వేధించడం జరిగిందని ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయిస్తుంది, ఎక్కడికి వెళ్ళి ? ఢిల్లీలోని కమలా మార్కెట్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ! 5 రోజుల తరువాత రాత్రి 2-45 గంటలకు !

అమ్మాయి ఎఫ్ఐఆర్‌లో స్పష్టంగా గానీ, అస్పష్టంగా గానీ ఎక్కడా, ఏ రకంగానూ రేప్ అనే మాటే లేదు. కానీ ప్రసార-మాధ్యమాలను ఆధారంగా చేసుకొని 'రేప్ జరిగింది' మరియు 'మెడికల్ టెస్ట్‌లో రేప్‌కు నిర్ధారణ జరిగింది' అనే అబద్ధపు ఆరోపణలు ప్రచారం చెయ్యబడ్డాయి.

అమ్మాయి యొక్క మెడికల్ టెస్ట్ రిపోర్టులో రేప్ అనే మాటను పూర్తిగా కొట్టి పారేయడం జరిగింది. ఆ తరువాత కూడా రేపుకు సంబంధించిన నాన్‌బెయిలబుల్ సెక్షన్ 376 బనాయించబడింది, ఇది బాపూజీగారిని అపకీర్తిపాలు చెయ్యడానికి ముందుగా ఆలోచించుకొని పన్నిన కుట్ర. ఈ విషయం మీద రాజస్థాన్ పోలీసు ఢిల్లీ పోలీసును చివాట్లు పెట్టింది, జోధ్‌పూర్ పోలీసు డీసీపీ అజయ్ పాల్ లాంబా ఢిల్లీ పోలీసులు కేసును తప్పుడు పద్ధతిలో నమోదు చేశారని స్పష్టంగా అంగీకరించడం జరిగింది.

ఆగస్టు 27వ తేదీన పూజ్యబాపూజీ ఇండోర్ ఆశ్రమంలో ఉన్నారు. అక్కడ 'సమన్లు' ఇవ్వడం జరిగింది 30వ తేదీ దాకా జోధ్‌పూర్ రావాలని. ఆ సమయంలో బాపూజీగారు ఎన్నో ముఖ్యమగు కారణాలను తెలియ పరుస్తూ కొన్ని రోజుల గడువును కోరారు. 'సమన్లు' ఇచ్చేవారు ఆ విన్నపంపై తమ సంతకాలను కూడా చేశారు 'మేము ఈ విన్నపాన్ని ముందుకు చేరుస్తామ'ని. బాపూజీగారు ముందుగా నిర్ణయించబడిన జన్మాష్టమి కార్యక్రమానికై 28 ఆగస్టున సూరత్ ఆశ్రమంలో ఉండడం జరిగింది.

### తమ కర్మయోగి శిష్యుని యొక్క అంత్య క్రియలు చెయ్యడానికై భోపాల్ చేరుకొన్నారు

మధ్యప్రదేశ్‌కు చెందిన ఎన్నో ఆశ్రమాలకు సేవా-సంచాలకుడు, సేవానిష్ఠ సాధకుడు, భోపాల్ ఆశ్రమానికి ప్రధాన అధికారి మరియు నారాయణ సాయీ౦ గారి మామ శ్రీ దేవ కృష్ణానీజీ ఈ దుష్ట పన్నాగాన్ని ఓర్చుకోలేకపోయారు. రాజస్థాన్ పోలీసుల ఛింద్‌వాడా గురుకుల బాలికలపైన మానసిక ఒత్తిడి, బెదిరింపులతో ఇష్టం వచ్చినట్లుగా వాంగ్మూలాలను తీసుకొనే చేష్టలతో మరియు పూజ్యబాపూజీగారి అరెస్టుకై దుష్టపన్నాగదారుల ద్వారా రచింపబడిన లోతైన కుట్రతో వారికి ఎంతో పెద్ద దు:ఖం కలిగింది. వారి యొక్క ధార్మిక భావనలకు దెబ్బ తగలడంతో వారు అన్న-పానాదులను త్యజించారు. తన మనోవ్యథను కలెక్టరుకు విన్నపం ద్వారా తెలిపారు. వ్యథకు ఎటువంటి నివారణ కనిపించక పోవడంతో హార్ట్-ఎటాక్‌కు గురై తన ప్రాణాలను కోల్పోయారు. అబద్ధపు, కల్పిత కథలను తయారు

చేసేవారు రెండు రోజుల నుండి అన్న- పానాదులను త్యజించి కూర్చొన్న ఈ సేవాయోగి సాధకుని ప్రాణాలను బలిగొన్నారు. 29 ఆగస్టు ప్రాత:వేళ 3.20 గంటలకు వారు శరీరాన్ని విడిచిపెట్టేశారు. దుష్ప్రచారానికి ముందు పూర్తిగా ఆరోగ్యంతో ఉన్నారు. దేశమంతటా గల సాధకులు తమ సంతాపాన్ని తెలిపారు. వారు ఇలా ఎలుగెత్తి చాటారు, ఎటువంటి ఆధారాలు లేకుండా అబద్ధపు వార్తలను ప్రచారం చెయ్యకండి. దీని వలన మేము మా యొక్క ముఖ్యమైన, దేశ సేవకులైన సాధకులను ఈ విధంగా పోగొట్టుకోకూడదు.

పూజ్యబాపూజీ దేవ కృష్ణానీజీ గారి సంఘటనను విని వారి యొక్క అంత్యక్రియల కొరకు జన్మాష్టమి కార్యక్రమం మధ్యలోనే సూరత్ నుండి భోపాల్ చేరుకొన్నారు. వారికి పుత్రికలు మాత్రమే ఉన్నారు, అందువలన బాపూజీ, అన్య బంధువులు మరియు సాధకులు తమ భుజాన్ని అందించారు.

### పూజ్య బాపూజీగారిని అరెస్టు చెయ్యడానికై చేసిన హేయమైన కుతంత్రం

రాజస్థాన్ పోలీసులను సమయాన్ని పెంచవలసిందిగా కోరడమైనది. ఎటువంటి జవాబు అందకపోవడంతో 30వ తేదీన జెట్ ఎయిర్‌వేస్‌కు టికెట్‌ను బాపూజీగారు బుక్ చేయించడం జరిగింది. కానీ ట్రాయిజెమినల్ న్యూరాల్జియా (ఆయుర్వేదాన్ని అనుసరించి అనంత వాతం) అనే భయంకర బాధ కారణంగా టికెట్‌ను క్యాన్సిల్ చేయించడం జరిగింది. ఈ బాధ ప్రసూతి మరియు హార్ట్-ఎటాక్ బాధ కంటే ఎంతో భయంకరంగా ఉంటుంది. దీనిలో కొద్దిపాటి అజాగ్రత్తతో శరీరం అంతం కూడా కావచ్చు, వ్యక్తికి మరణం కూడా కలగవచ్చు. ఇంటర్‌నెట్‌లో అన్నిటికంటే బాధాకరమగు వ్యాధిగా దీని వర్ణన వస్తుంది. మళ్ళీ సాయంత్రం భోపాల్ నుండి వయా ఢిల్లీ జోధ్‌పూర్ వెళ్ళడానికై భోపాల్ ఎయిర్‌పోర్ట్ చేరుకొన్నారు కానీ మీడియా మరియు ప్రజల గుంపు కారణంగా బోర్డింగ్ కౌంటర్ మూసివేయ బడింది. టికెట్ల ప్రూఫ్ కూడా మా వద్ద ఉంది.

శ్రమ, జాగరణ, ఒత్తిడి ఉన్నప్పటికీ బాపూజీ రోడ్డు ద్వారా ఇండోర్‌లోని తమ ఆశ్రమానికి చేరుకొన్నారు. ఏదో తెలియని ప్రదేశానికి వెళ్ళ లేదు. దీనికి విరుద్ధంగా ఏదో ప్రచారం చెయ్యడం జరిగింది పారిపోయారు మొ॥న విధంగా. మధ్యప్రదేశ్‌కు చెందిన పోలీసులు 31వ తేదీన ఉదయం సుమారు 6 గంటలకు ఆశ్రమానికి చేరుకొన్నారు, మొత్తం కుటీరాన్ని వందలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. మధ్యాహ్నం దాకా భక్తులు భారీ సంఖ్యలో గుమిగూడారు. 31వ తేదీ రాత్రి ఇండోర్ ఆశ్రమంలో వ్యాసపీఠం నుండి బహిరంగ సత్‌సంగంలో బాపూజీ 167 దేశాలకు ఇంటర్‌నెట్ లైవ్ ద్వారా సందేశాన్నిస్తూ ఇలా అన్నారు : "మేము జోధ్‌పూర్ పోలీసుల కొరకు ఎదురు చూస్తున్నాం, వారికి స్వాగతం పలుకుతున్నాం. ఏదో కారణాన శరీరానికి ఒక్కసారిగా బాధ కలగడంతో వెళ్ళలేకపోయాం. ఆ బాధ ఇప్పటికీ యథావిధంగానే ఉంది."

పూజ్యశ్రీ గారి రక్తపోటు 160/120 గా ఉంది. గుండెలో భారీతనం మరియు ఛాతీలో నొప్పికూడా ఉన్నాయి. వైద్యులు పోలీసులకు విన్నవించుకొన్నారు మేము డాక్టర్లను పిలవాలనుకొంటున్నాము, డాక్టర్లు వచ్చారు.

జోధ్‌పూర్ పోలీసులు ఆశ్రమానికి చేరుకొన్నారు. బాపూజీ వారితో ఇలా అన్నారు : "మీరు నిశ్చింతగా ఉండండి. మేము పారిపోము, మేము పలాయనవాదులం కాము. మేము మాట ఇస్తున్నాము మీకు పూర్తిగా సహకరిస్తాము."

పోలీసులు అన్నారు : "రేపు ఉదయం 7.50ని॥లకు విమానంలో మేము మిమ్మల్ని ఢిల్లీ తీసుకు వెళ్తాము. అక్కడ కనెక్టింగ్ ప్లేన్ ద్వారా జోధ్‌పూర్‌కు." బాపూజీగారు అంగీకారాన్ని తెలిపారు.

### మోసంతో - కపటంతో అరెస్టు

రాత్రి 10.30 గంటలకు బాపూజీ తమ గదిలో విశ్రాంతి తీసుకోవడానికి వెళ్ళారు. 11 గంటల సమయంలో ఆశ్రమంలో అంతటా శాంతియుతంగా కూర్చొని జప-పఠనాదులను చేస్తున్న భక్తులను పోలీసులు లేపడం మొదలుపెట్టారు. ఎంతో నిర్దయగా అవమానకరమగు మాటలతో తమ లాఠీలతో మోదుతూ పోలీసులు భక్తులను లేపి ఆశ్రమం యొక్క రోడ్లను ఖాళీ చేశారు. భక్తులను ఒక్కచోటకు చేర్చి నలువైపులా బ్యారికేడ్లను కట్టారు. ఆ సమయంలో ఇండోర్ ఆశ్రమంలో 800 కంటే అధిక సంఖ్యలో పోలీసులు ఉన్నారు. రాత్రి 12 గంటలకు ఎంతో పెద్ద కోలాహలం చెలరేగింది. 12 గంటలకు పోలీసు వ్యాను కుటీరంలోకి వచ్చింది. పోలీసులు సేవకులతో ఇలా అన్నారు : "మేము 10-15 నిముషాలు

బాపూజీని ప్రశ్నించాలనుకొంటున్నాము. మీరు బయటకు పిలవండి."

సేవకులు చేతులు జోడించి ప్రార్థించారు : "బాగా అలసి ఉన్నారు, విశ్రాంతి తీసుకొంటున్నారు. మీరు ఏదైనా అడగాలనుకొంటే, ఉదయం అడగండి."

పోలీసుల ఒత్తిడి పెరగసాగింది. ఎప్పుడైతే వాళ్ళు పెద్ద గొంతుతో అరవడం మొదలుపెట్టారో అప్పుడు గురుదేవులు తమ గది నుండి బయటకు వచ్చారు. పోలీసులు అన్నారు : "రాత్రి 12 గంటలయ్యింది. 4 రోజుల 'సమన్ల' సమయం పూర్తయ్యింది, మేము మిమ్మల్ని ఇక్కడి నుండి తీసుకువెళ్తాము."

సేవకులు ఇలా అన్నారు : "మీరే అన్నారు ఉదయం ప్లేన్‌లో తీసుకు వెళ్తామని, రాత్రికి ఇక్కడే విశ్రాంతి తీసుకోమని. మరి అర్ధరాత్రి ఎందుకు బలవంత పెడ్తున్నారు ?"

పోలీసులు అరవసాగారు : "మేము మీ మాటల్ని వినడానికి వచ్చామా ? సమయం పూర్తయ్యింది, మేము తీసుకొని వెళ్తాము."

గురుదేవులు లేచి పోలీసుల వ్యానులో కూర్చో సాగారు. సేవకునితో తమ ఆసనాన్ని అడిగారు. పోలీసులు అమర్యాదగా ఇలా అన్నారు : "ఏమీ అవసరం లేదు ఆసన-వాసనానికి, వెళ్ళి కూర్చో."

ఒక సేవకుడు పరుగెత్తుతూ నీళ్ళ బాటిల్ మరియు బ్యాగ్ తీసుకొని వచ్చాడు. పోలీసులు వ్యానులో పెట్ట నివ్వలేదు. గురుదేవులకు ఇరువైపులా, ముందూ వెనుక పోలీసులు కూర్చొన్నారు. పోలీసుల వ్యాను కుటీర ద్వారం నుండి బయటకు వెళ్ళింది. మిగిలిన పోలీసులు కుటీరం లోపల సేవకులపై లాఠీచార్జి మొదలుపెట్టారు. భక్తులు గురుదేవుల కారువైపుగా పరుగెత్తవలసి వచ్చింది. లాఠీచార్జి కొనసాగుతూ ఉంది. వ్యాను ఆశ్రమ ప్రవేశ ద్వారం గుండా బయటకు వెళ్ళిపోయింది. పోలీసులు అన్నారు ఉదయం తీసుకొనివెళ్తామని కానీ రాత్రి 12.20 ని॥లకు 'మార్షల్ లా' పద్ధతిలో ఎయిర్‌పోర్టుకు తీసుకు వెళ్ళారు. రాత్రి 1 గం॥ నుండి ఉదయం దాకా బాపూజీని ఎయిర్‌పోర్టులో ఉంచడం జరిగింది. ఉదయాన విమానంలో ఎక్కగానే మీడియా అక్కడ కూడా వేధించడం మొదలుపెట్టింది. ఢిల్లీ నుండి జోధ్‌పూర్ వెళ్ళే విమానంలో జోధ్‌పూర్ చేరుకొన్నారు. అక్కడ దిగగానే చట్టపరమైన విచారణ మొదలయ్యింది. అది కూడా తక్కువన్నట్లుగా రాత్రి 12.30 దాకా విచారిస్తూనే ఉన్నారు. ఇది వరుసగా రెండవ రోజు బాపూజీని ఏమాత్రం నిద్రపోకుండా చేశారు. అడిగే సందర్భంలో బాపూజీగారు లైంగిక వేధింపులను గురించి ఇలా అన్నారు, "మేము అటువంటి పనులను ఏమాత్రం చెయ్యనే చెయ్యం."

పూజ్యబాపూజీ పోలీసుల కనుచూపు బందీలో ఉన్నారు. కెమెరాలు అమర్చబడి ఉన్నాయి. ఒక సేవకుడు తోడుగా ఉన్నాడు. సేవకుడు చూశాడు తలకు కుడి ప్రక్కన బాగా వాపు ఉంది. అడగడంతో తెలిసింది తీవ్రమైన నొప్పి కూడా ఉందని. రాత్రంతా జాగారణతో 'ట్రాయి జెమినల్ న్యూరాల్జియా' యొక్క బాధ భయంకరమైన రూపాన్ని దాల్చిందని. జోధ్‌పూర్ పోలీసుల కస్టడీలో శిరోధార చికిత్స ఒక్కటే మార్గం. భయంకర పరిస్థితిని చూసి పోలీసులు తమ మానసిక ఒత్తిడిని ఆపుకోవలసి వచ్చింది. బాపూగారిని చికిత్స చేసుకోవడానికి అనుమతించారు. ఎమ్ఆర్ఐ స్కాన్‌లో ఈ వ్యాధి యొక్క అన్ని కారణాలను తెలుసుకోలేరు. వెబ్‌సైట్‌లో దీనిని గురించిన భయంకర వర్ణన లభిస్తుంది. గత 13 సంవత్సరాలుగా బాపూజీ ఈ భయంకర బాధను అనుభవిస్తూ ఉన్నారు. ఇన్ని సంవత్సరాలలో జరిగిన చికిత్స వివరాలకు సంబంధించిన 100 పైగా రిపోర్టులు వైద్యురాలు నీతా వద్ద ఉన్నాయి. మానవత్వం ఏమయ్యింది ? బాపూజీగారిపట్ల ఎలా వ్యవహరించారో అలా మరెవ్వరి పట్లా వ్యవహరించకండి.

## "ఇప్పటికైనా మీరు నన్నెక్కడ పట్టుకొన్నారు ?"

సేవకుడు చూశాడు, బాపూజీగారు ఆ చిన్న గదిలోనే తమ ఎర్రటోపీని, ధోతీని ధరించి తిరుగుతూ పాడుతూ ఉన్నారు. **"మమ దిల్ మస్త్ సదా తుమ్ రహనా... ఆన్ పడే సో సహనా । మమ దిల్..."** (నా హృదయంలో సదా పరవశించి ఉండాలి... ఎదురైన పరిస్థితిని ఓర్చుకోవాలి.) పోలీసులకు సత్‌సంగ ప్రవచనాలను వినిపిస్తూ ఉన్నారు. ప్రతిరోజూ సత్‌సంగం చెయ్యడం వారి యొక్క నియమం ! పోలీసులు ప్రశ్నించే సమయంలో కూడా వారు పోలీసులకు మధ్య మధ్యలో జ్ఞానానికి సంబంధించిన విషయాలను వినిపిస్తూ ఉండేవారు. ఒక పోలీసు వారితో ఇలా అన్నారు : "బాపూ ! మీరనేవారు పోలీసులు మమ్మల్ని పట్టుకోలేరని."

బాపూజీ ఇలా అన్నారు : "అది నిజమే. ఇప్పటికైనా మీరు నన్నెక్కడ పట్టుకొన్నారు."

**"హిందూ ధర్మాన్ని ఎవ్వరూ ఎన్నటికీ అంతం చెయ్యలేరు."**

సేవకుడు పూజ్యబాపూజీని ఇలా అడిగాడు : గురుదేవా ! సత్యానికే విజయం లభిస్తుందనేది మా నమ్మకం. దానిని పోగొట్టనివ్వకండి

బాపూజీ : అది నిజమే. దానికి చరిత్రే సాక్ష్యం.

సేవకుడు : గురుదేవా ! ఇదంతా మేము సహించ లేకున్నాము. భక్తులు చాలా దు:ఖంతో ఉన్నారు. రోడ్లపైకి దిగి వచ్చారు.

పూజ్యబాపూజీ : భగవన్నామాన్ని జపించండి.

సేవకుడు : గురుదేవా ! ఒకవేళ ఇటువంటి కూటనీతి ఇలా కొనసాగుతూ ఉన్నట్లయితే, సంత్ శిరోమణినే జైలులో ఉంచినట్లయితే మొత్తం సంత్-సమాజం క్రమక్రమంగా అంతమైపోతుంది. హిందూ ధర్మం యొక్క వేర్లు పెరికివేయబడతాయి."

పూజ్యశ్రీ (కళ్ళుమూసుకొని ప్రశాంతంగా) : హిందూ ధర్మాన్ని ఎవ్వరూ ఎన్నటికీ అంతం చెయ్యలేరు.

పోలీసులు సేవకులను గదిబయటకు పంపించే శారు. గురుదేవుల శ్రీచరణాలకు ప్రణామం చేసి వారు వెళ్ళిపోయారు.

రిమాండ్ హోమ్‌లో సేవకులు చూడసాగారు పోలీసులెవరైనా వస్తే పూజ్యశ్రీ వారి ఆరోగ్యం గురించిన ఉపాయాలు చెప్పేవారు. వారి యొక్క సహజ వినోద స్వభావాన్ని అనుసరించి పరిహాసమాడుతూ ఉండేవారు. ఉదయం-సాయంత్రం ఆరుబయట గాలిలో తిరిగే నియమం ఉండేది. దానిని గదిలోనే తిరుగుతూ పూర్తి చేసేవారు.

తరువాత సాయంత్రం 4-4.30 గంటలకు కోర్టుకు తీసుకు వెళ్ళడం జరిగింది. 5 నిముషాలలో 'జైలు'కు అని తీర్పు చెప్పబడింది. పూజ్యశ్రీగారిని జోధ్‌పూర్ సెంట్రల్‌జైలుకు తీసుకువెళ్ళడం జరిగింది.

దోమలు అధికంగా ఉండడం మరియు వ్యాధికి చికిత్స అభావ కారణంగా ఈ సంత్ ఎంత కష్టాన్ని ఓర్చుకొన్నారో అది భగవంతునికే తెలుసు, వారికే తెలుసు. బాపూజీగారికి జైలులో కూలర్, మంచం మొదలగు సౌకర్యాలు కల్పించబడుతూ ఉన్నాయని మీడియా ద్వారా ప్రచారం చెయ్యడం జరిగింది. అయితే అటువంటిదేమీ లేదు. కూలర్ లేదు, పరుపులేదు, ఎటువంటి వసతీ లేదు ! స్వయంగా జైలు సూపరిండెంట్ ద్వారా దీని నిర్ధారణ జరిగింది.

ఆశ్చర్యాన్ని కలిగించే వార్తలు 'పీడిత-పీడిత' అంటూ లక్షలాది మహిళలను పీడించే పనిని చేశాయి. కుట్రతో బాపూజీగారిని అరెస్టు చెయ్యడంతో దు:ఖితులైన లక్షలాది తల్లులు-సోదరీమణులు మరియు మహిళలు ఉపవాసం ఉన్నారు.

వరకట్నం మరియు రేప్ మొదలగు అసత్యపు కేసులతో అసంఖ్య నర-నారీమణులు, ఎన్నో నిర్దోష కుటుంబాలు, నిర్దోష ఆత్మలు కుట్రదారుల కుతంత్రాలకు బలికాబడి కారాగారంలో బాధలను అనుభవిస్తూ ఉన్నారు. అటువంటి అసత్యపు కేసులు దేశం యొక్క మరియు మానవత్వం యొక్క గొంతును నులమడం లేదా ?

ఒక అధికారి ఇలా చెప్పడం జరిగింది, "98% రేప్ కేసులు అసత్యంగా నిరూపించబడ్డాయి. నా యొక్క 12 సంవత్సరాల సర్వీసులో కేవలం 3 కేసులు మాత్రమే నిజమని నిరూపించబడ్డాయి."

**"నేను ఈ గురుకులాన్ని అపకీర్తిపాలు చేసి మూసివేయిస్తాను"**

కొన్ని రోజుల క్రితం అమ్మాయి అనారోగ్యానికి లోనయ్యింది. ఆమెకు చికిత్స కూడా జరిగింది. దీనికి సాక్ష్యం కూడా ఉంది. తరువాత ఆమె మానసిక అనారోగ్యాన్ని ప్రదర్శించింది. స్నేహితురాళ్ళవలన లభించిన సమాచారం ప్రకారం ఆమె బాత్‌రూమ్ తలుపులు వేసుకొని మరియు అర్ధరాత్రిదాకా పైకప్పుపై తిరుగుతూ గంటల తరబడి ఫోనులో మాట్లాడుతూ ఉండేది.

ఆరోపణలు చేసే అమ్మాయి గురించి ఛింద్‌వాడా గురుకులానికి చెందిన ఒక విద్యార్థిని ఇలా అంది : "ఆమె గురుకులంలో ఉండాలని కోరుకొనేదే కాదు. ఆమె సినిమాలు చూడడం, అబ్బాయిల గురించి చర్చించడం, ఫాస్ట్‌ఫుడ్ - వీటిల్లో అధిక ఇష్టాన్ని కలిగి ఉండేది. ఈ కారణాలతో అమ్మాయి చెడిపోకూడదని తండ్రి బల వంతంగా ఆమెను గురుకులంలో చేర్పించాడు.

**(శేషం పేజీ నం.27లో చూడండి)**



## ధృవుడు మరియు విష్ణుభగవానుని యొక్క రహస్యమయమగు మాటలు

**(గత సంచిక తరువాయి)**

పరాశర మహర్షి మైత్రేయునితో ఇలా అన్నాడు : ధృవుడిని విష్ణుభగవానుడు తన దర్శనంతో కృతార్థుని గావించి అతడు కోరినట్లుగా శాశ్వతమగు స్థిరమైన పదవిని వరంగా ఇచ్చాడు. మొదట ధృవుడికి ఆ పదవిని పొంది అహంకారం కలిగింది. కానీ భగవత్ దర్శనం యొక్క ప్రభావం వలన వెంటనే నిరభిమానిగా మారి అతడు భగవంతుడిని ఇలా ప్రశ్నించాడు. "స్వామీ ! శాశ్వత స్థానాన్ని స్వీకరించే నేనెవరిని. శాశ్వతమైన స్థానాన్ని ఇచ్చే మీరెవరు ? శాశ్వతమైన పదవి, జగత్తు యొక్క వాస్తవిక స్వరూపం ఏమిటి ? దీనికి విష్ణుభగవానుడు ఇలా అన్నాడు : "ఓ ధృవా ! ఈ మాటలతో నీకేం లాభం ? ఈ ప్రశ్నలకు జవాబులు చెప్పడం వలన నువ్వుండవు, నేనుండను. ఈ జగత్తు కూడా ఉండదు. స్థిరమైన పదవి కూడా ఉండదు. అందువలన ఈ మాటలను అడగకు.

అప్పుడు ధృవుడు ఇలా అన్నాడు : ఏది జరిగితే అది జరగనీ. కానీ ప్రశ్నకు సమాధానం మాత్రం కృపతో నాకు యథార్థంగా తెలియజేయండి."

ఓ ధృవుడా ! వాస్తవానికి నువ్వు గానీ, నేను గానీ ఈ జగత్తు గానీ లేవు. ఇవన్నీ కేవలం భ్రమ మాత్రమే, సత్యం కావు. ఎలాగైతే తాడులో (భ్రమతో) సర్పాదులు కనిపిస్తాయో అలా నిజానికి మనస్సుకంటే, మాటకంటే వేరైన, నీ యొక్క, నా యొక్క మరియు సర్వ జగత్తు యొక్క సాక్షీ స్వరూపం ఏదైతే ఉందో అదే సత్యం."

దీనిని విని ధృవుడు ఇలా అన్నాడు : "అటువంటప్పుడు నేను వ్యర్థంగా భ్రమతో నిర్ణయించుకొన్నాను మీరు నాకు స్థిరమైన పదవిని ఇచ్చారని. ఏదైనా కలను చూస్తూ ఉన్నప్పుడు స్వప్నద్రష్ట ద్వారా కల్పితమైన ఒక స్వప్న పురుషునికి ఒక స్థిరమైన పదవిని ఇచ్చినట్లయితే దానిని ఆ స్వప్న పురుషుడు స్వీకరించినట్లయితే అది కేవలం భ్రమ మాత్రమేనా."

"ఓ ధృవా ! స్థిరమైన పదవిని వదిలిపెట్టకు. ఎందుకంటే జ్ఞానియగు వ్యక్తికి ఏదైతే ప్రారబ్ధం వలన లభిస్తుందో దానితోనే అతడు ప్రసన్నంగా ఉండగలుగుతాడు."

తరువాత ధృవుని ద్వారా తన స్వరూపాన్ని గురించి అడగడం వలన విష్ణు భగవానుడు ఇలా అన్నాడు : "ఎలాగైతే తాడు-పామును లేదా ఆభరణం బంగారాన్ని నా స్వరూపం ఏమిటని ప్రశ్నిస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. ఒకవేళ స్వప్న నరుడు స్వప్నద్రష్టను, 'ఓ స్వప్న ద్రష్టా ! నా స్వరూపం ఏమిటి ?' అని ప్రశ్నించి నట్లయితే స్వప్న నరుడు చేతులెత్తి, 'నేను స్వప్నద్రష్ట రూపాన్ని కాను, స్వప్నద్రష్టకంటే వేరైన స్వతంత్ర సత్తా మాకు ఉంది.' అని అంటాడు. అప్పుడు అతడి మాటలు విని పండితులైన వారు నవ్వుతారు. ఇతడు వ్యర్థప్రలాపన చేస్తున్నాడని. అలాగే ఓ ధృవుడా ! నువ్వు నన్ను అడుగుతూ ఉన్నావు. 'నేనెవరిని ?' అని - ఇది కూడా నవ్వులాటే. అహంభావం, త్వంభావం అనేవాటికి నాలో చోటులేదు. నేను కేవలం స్వయంప్రకాశ స్వరూపమగు అద్వితీయుడిని."

"ఓ భగవంతుడా ! అప్పుడు నేను వ్యర్థంగా దేహానికి బాధను కలిగించాను. ఎప్పుడైతే నువ్వు అద్వితీయుడవో అప్పుడు నేను లేను. ఎప్పుడైతే నేనే లేనో అప్పుడు శాశ్వతమైన పదవితో, మీతో, మీ భజనతో, ఈ లోక పరలోకాలతో ఏమిటి ప్రయోజనం ?"

"ఓ ధృవుడా ! చిన్న పిల్లల వలె విలపించకు. అవిద్య కారణంగా ఏదైతే జరిగిందో జరిగింది, దానికి పశ్చాత్తాపమెందుకు ? దేనినైతే నువ్వు చేశావో అది నీ యొక్క కోరికతోనే చేశావు. నేను నీకు ఏదీ ఇవ్వలేదు."

"ఆశ్చర్యం, మూర్ఖుడనైన నన్ను, జ్ఞాననేత్రాలతో గ్రుడ్డివాడినైన నన్ను మీరు చీకటిబావిలో పడద్రోశారు. ఎందుకంటే చైతన్యం కంటే వేరైన ఈ శాశ్వతపదవితో కూడిన సంపూర్ణ జగత్తు అంధకారంతో కూడిన బావి మరియు మిథ్య. అందువలన ఓ భగవంతుడా ! ఇప్పుడే ఆ మార్గాన్ని తెలియజేయండి దేనివలన ఈ చీకటి బావి నుండి బయటపడగలనో." **(శేషం పేజీ నం.26లో)**



# శిష్యునిగా కాదు, నేరుగా గురువును చేశారు

**- పూజ్యబాపూజీ**

రాజస్థాన్‌లో కేతాజీ మహారాజ్ అనే సాధువు ఉండేవాడు. వారి వద్దకు దీక్షను తీసుకోవడానికై ఒక శిష్యుడు వచ్చాడు. మహారాజ్ ఇలా అన్నాడు. "ఏమివ్వాలి దీక్ష, కొంతసేపు ఉండు చూద్దాం." శిష్యుడు కూడా నిశ్చలంగా ఉన్నాడు. చూస్తూ చూస్తూ ఉండగా గురువు యొక్క ఆవులను మేపుతూ 1-2 సంవత్సరాలు గడిచిపోయాయి. అతడు గురువును మళ్ళీ ప్రార్థించాడు. "మహారాజ్ దీక్షను ఇవ్వండి."

మహారాజ్ అన్నాడు : "అరే, తరువాత చూద్దాం."

2-3 ఆవులతో ఎన్నో ఆవులయ్యాయి. అడవిలోకి పశువులను మేపడానికి వెళ్తాడు. ఎప్పుడో ఒకసారి గురువు వద్దకు వస్తూ ఉంటాడు. అలా చేస్తూ ఉంటే గురువు తన కుటీర సేవను ఇచ్చాడు. కేతాజీ మహారాజ్ ఈ రోజు ఇస్తా, పది నెలల తరువాత ఇస్తా అలా అంటూ, అంటూ పది సంవత్సరాలు గడిచిపోయాయి. గురుదేవుడు కూడా పూర్తిగా స్థిరంగా ఉండేవాడు. శిష్యుడు కూడా స్థిరంగా ఉన్నాడు. శిష్యుడు వెళ్ళలేదు, గురువు దీక్షను ఇవ్వలేదు.

ఒకరోజున గురువు ఇలా అనుకొన్నాడు ఇప్పుడు కొంచెం చూద్దాం అని. కేతాజీ మహారాజ్ ఇలా అన్నాడు, "చూడు, కొంచెం కుండను తీసుకువెళ్ళి చెరువు నుండి నీటిని నింపుకురా." ఆ రోజులలో కుళాయిల వంటివి ఉండేవి కావు. చాలా పురాతనమైన విషయం. కుండను నింపుకొని తెచ్చాడు. కేతాజీ మహారాజ్ ఇలా అడిగాడు, "ఏ చెరువులోని నీటిని తీసుకొని వచ్చావు ?" అతడన్నాడు, "ఫలానా చెరువు నుండి."

"ఛీ, దానిలో గేదెలు కూడా కూర్చొంటాయి."

కట్టెతో కొట్టి కుండను పగలకొట్టేశాడు. వేకువ జామున పుష్యమాస చలి, సూర్యుడు ఉదయించలేదు. శిష్యుడు చలితో వణుకుతూ ఉన్నాడు, కుండను పగలకొట్టడంతో ఆ నీళ్ళన్నీ ఇతడిపైననే పడ్డాయి దానితో అతడు పూర్తిగా తడిసిపోయాడు.

"ఎలాంటి మూర్ఖుడివి ! వేరొక చెరువు నుండి నీళ్ళు తీసుకురా."

అతడు వెళ్ళి వేరొక చెరువు నుండి నీటిని తెచ్చాడు. "అరే ! రెండవ చెరువు నుండి తెచ్చావా ? కానీ చెరువు మధ్య నుండి తెచ్చావా లేక ఒడ్డున నుండి తెచ్చావా?" కేతాజీ మహారాజ్‌కు తెలుసు చెరువు మధ్యకు వెళ్ళినట్లయితే మునిగి చనిపోతాడని. గట్టు నుండే నీళ్ళు నింపుకోవలసి ఉంటుంది.

"గురుదేవా ! నేను ఒడ్డునుండే నీటిని తీసుకువచ్చా."

"అత్తెరేకీ",

మళ్ళీ కుండను పగలకొట్టాడు. ఆ పిల్లవాడు మళ్ళీ తడిసిపోయాడు. అలాగే ఏదో ఒక నెపం చూపుతూ ఏడు సార్లు కుండలను పగలకొట్టాడు. చలిలో ఆ పిల్లవాడు వణుకుతూ ఉన్నాడు. కానీ గురువు యొక్క ద్వారాన్ని విడిచిపెట్టలేదు.

"ఇక వెళ్ళిపో, మీ ఇంటికి ! వెళ్ళి ఏదో ఒక పనో, వ్యాపారమో చేసుకో. బాబాల వెంట ఎందుకు పడ్డావు. కానీ వెళ్తూ వెళ్తూ ఒక కుండ నీటిని గురువుకు ఇచ్చి వెళ్ళు." ఒక కుండను చేతిలో పెట్టాడు.

అతడు చెరువు గట్టుకు వెళ్ళాడు. కుండను క్రిందపెట్టి కూర్చొన్నాడు. పాపం అతడు చలికి వణుకుతూ ఉన్నాడు. ఆలోచించాడు, 'ఇప్పుడు వెళ్ళానంటే చలికి చచ్చిపోతాను.' మనస్సులో అనిపించింది 'ఇక్కడి నుండి పారిపో. గురువు ఎనిమిదవ కుండను కూడా పగలగొట్టేస్తాడు. శరీరంలో ఇప్పుడు బలం కూడా లేదు. నేను పారిపోనా, ఏం చెయ్యను ?'

మెల్లగా లేచాడు, గురువు యొక్క ప్రాంతానికి నమస్కరించి వెళ్ళిపోసాగాడు. కుండలో నుండి శబ్దం వినిపించింది, "ఏయ్ ఎక్కడికి వెళ్తున్నావు ?"

బాలుడు ఇలా ఆలోచించాడు 'ఈ కుండ నుండి గురుదేవుల గొంతు ఎలా వినిపిస్తుంది ! లేదు, లేదు

ఇది నా మనస్సు యొక్క భ్రమ కావచ్చు. గురుదేవులు ఆశ్రమంలోని కుటీరంలో ఉన్నారు.' ఇంకొంచెం దూరం వెళ్ళాడు. మళ్ళీ మాటలు వినిపించాయి. 'ఏరా వినవేం ?'

అప్పుడు యోగశక్తి అనుకోండి, భగవంతుని యొక్క లీల అనుకోండి ఆ కుండ తన గాథను వినిపించసాగింది, "నేను పలుగు, పారలతో మట్టి కుప్ప నుండి వేరుచేయబడ్డాను. తరువాత కుమ్మరి నాపై నీటిని పోసి, తొక్కాడు. తరువాత కుమ్మరిచక్రంపై తిప్పాడు. వెనుకాముందు చేతులు పెట్టి కొట్టి కొట్టి నన్ను కుండగా చేశాడు. తరువాత ఎండలో ఎండబెట్టాడు. తరువాత నన్ను బట్టీలో పెట్టి కాల్చాడు. ఇంతింతగా ఓర్చుకొన్నప్పటికీ నేను స్థిరంగా ఉండడం వలన ఈరోజున నీ వంటి భక్తుని యొక్క తలపైన కూర్చొనే అవకాశం వస్తే నువ్వు నన్ను విడిచిపెట్టి వెళ్ళిపోతూ ఉన్నావా."

కేతాజీ మహారాజ్ యొక్క శిష్యుడు ఇలా ఆలోచించసాగాడు, 'ఇదేమిటి ?'

ఇది నీ యొక్క పుణ్యం. అందువలననే కుండ రూపంలో భగవంతుడు నీకు ప్రేరణను కలిగిస్తూ ఉన్నాడు. గురుదేవుని యొక్క సత్తా అనుకో, గురుమహారాజ్ యొక్క చైతన్యం అనుకో నీకు ప్రేరణను కలిగిస్తూ ఉన్నాడు.

మళ్ళీ మాటలు వినిపించాయి, "పద, నింపు నీళ్ళు. పిరికివాడివెందుకౌతావు ?"

అతడు కుండను తీసుకొన్నాడు, 'జై గురుమహారాజ్ !' అని దానిని నింపి గురుమహారాజ్ వద్దకు వెళ్ళాడు.

కేతాజీ ఇలా అన్నాడు : "ఏరా నీళ్ళు తెచ్చావా ?"

"ఆం తెచ్చాను గురూజీ !"

"నువ్వు ఇంటికి పారిపోబోయావా ?"

"అవును గురూజీ !"

"తరువాత ఏమయ్యింది ?"

"ఈ కుండనుండి మాటలను వినపడ్డాయి."

కేతాజీ ఇలా అన్నాడు : "భగవంతుడు ఎంతటి సమర్థుడు ! జడపదార్థం నుండి కూడా మాటలను రప్పించగలుగుతాడు. చైతన్యం నుండి కూడా అలా చెయ్యగలుగుతాడు. ఎటువంటి రక్షకుడు, పోషకుడు ! ఎటువంటి సర్వనియంత !

నిన్ను శిష్యుడినిగా ఎలా చెయ్యను ? ఎవర్నువ్వు, కొంచెం ఆలోచించు, శిష్యునిగా కావాలని ఎందుకు అనుకొంటున్నావు ? ఎవరు గురువు ? ఎవరు శిష్యుడు? సాగుతున్న ఈ తిరునాళ్ళలో."

శిష్యుడు గురువును చూస్తూ ఉన్నాడు, గురువు శిష్యుడిని చూస్తూ ఉన్నాడు. గురువు తన బ్రాహ్మీస్థితిని స్ఫురించుకొన్నాడు. శిష్యుడి యొక్క జ్ఞాననేత్రాలు తెరుచుకొన్నాయి. శిష్యుడు నేరుగా గురువయ్యాడు. శిష్యుడుగా కానేలేదు !

కేతాజీ మహారాజ్ అతడిని శిష్యునిగా చేసుకోలేదు. నేరుగా గురువును చేసేశాడు. నాపట్ల కూడా అదే జరిగింది. నాపట్ల కూడా గురూజీ ఎటువంటి శిష్యుడు-గిష్యుడు వంటి పద్ధతులనేమీ పాటించలేదు. ఆజ్ఞాపించాడంతే. మేము అందులోనే ఉండిపోయాము. దానితోనే అంతరాత్మ యొక్క సుఖం లభించింది. ❐

---

## జీవన సంజీవని

**– శ్రీ పరమహంస అవతార్‌జీ మహారాజ్**

❋ సద్గురువు యొక్క హస్తం మొత్తం అఖండ బ్రహ్మాండాల దాకా చేరుకొంటుంది. వారు తమ నిజమైన సేవకునికి లోక-పరలోకాలలో సహాయపడతారు.

❋ నిన్ను నువ్వు సమీక్ష చేసుకో. నీలో గురుచరణాలపట్ల ప్రేమ పెరుగుతూ ఉందా లేదా మాయావియగు మోహంపైననా ? సద్గురువు యొక్క ప్రేమ నిన్ను ఈశ్వరునితో ఏకాకారం గావిస్తుంది. మాయావియగు మోహం ఎనభైనాలుగు జన్మలలో పడద్రోస్తుంది.

❋ నిజమైన సేవకుడు (శిష్యుడు) ప్రతిక్షణం సద్గురువును జ్ఞాపకం చేసుకొంటాడు. అందువలననే అంతిమ సమయంలో యమదూతలు అతడి దగ్గరికి రాలేకపోతారు.

❋ ఎవరైతే గురుమతి యొక్క, భగవన్నామం యొక్క అభ్యాసాన్ని విడిచిపెట్టి మనస్సు యొక్క ఆలోచనలను అనుసరించి కర్మలను ఆచరిస్తారో వారు కర్మఫలం నుండి తప్పించుకోలేరు. శ్రద్ధాభ్యాసం (ఓంకారం/భగవన్నామ ఉచ్చారణ, జపం యొక్క అభ్యాసం) లేకుండా కర్మల యొక్క వేర్లు నరకబడవు. ❐



## దాని ఆధీనతతో పరమ స్వాధీనత

**- పూజ్యబాపూజీగారు**

పంచభౌతికమగు శరీరం మాయకు చెందినది, మనస్సు, బుద్ధి, అహంకారం అనేవి కూడా మాయయే. ఇది అష్టధా ఎనిమిది రకాలైన ప్రకృతికి చెందినది. భగవంతుడు ఇలా అంటాడు, 'ఈ అష్టధాప్రకృతి నేను కాను' అంటే నువ్వు కూడా ఇది కావు. భగవంతుని యొక్క మాటను నమ్ము.

**భూమిరాపోనలో వాయు: ఖం మనో బుద్ధిరేవ చ ।**
**అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ॥**
**(గీత : 7.4)**

ఈ ప్రకృతి, పంచభౌతిక శరీరం, మనస్సు, బుద్ధి, అహంకారం నాకంటే వేరైనవి, కాబట్టి మీకంటే కూడా వేరైనవి. శరీరం, మనస్సు, బుద్ధి మారుతూ ఉంటాయి. మీరు మారరు. మీరు వీటిని తెలుసుకోగలుగుతారు. 'నేను దు:ఖితుడినై ఉన్నాను, నేను సుఖంగా ఉన్నాను' అనే అహంకారం కూడా మారుతుంది. 'నేను చింతితుడనై ఉన్నాను, నేను పేదవాడినై ఉన్నాను, నేను ధనవంతుడినై ఉన్నాను' ఈ అహంకారం కూడా మారుతుంది. ఈ ఎనిమిది మీకైనా, భగవంతునికైనా మారుతూ ఉంటాయి. అన్నప్పుడు ఏదైతే భగవంతుని యొక్క ఆత్మయో అదే నీ యొక్క ఆత్మ కూడా. శరీరం భగవంతునిది కూడా ఉండదన్నప్పుడు మీది ఎప్పటిదాకా ఉంటుంది ?

నువ్వు శరీరానివి కావు, నువ్వు అమరమగు ఆత్మవు. భగవంతుడు తనను తాను ఎలా తెలుసుకోగలుగుతాడో అలాగే నువ్వు కూడా నిన్ను తెలుసుకో. గురువు తనను తాను ఎలా తెలుసుకొంటాడో అలాగే నువ్వు కూడా నిన్ను తెలుసుకో. మరణించడానికి భయపడకు. ఎవరినీ భయపెట్టకు. మూర్ఖుడివి కావద్దు, ఇతరులను మూర్ఖులను చెయ్యొద్దు. దు:ఖితుడివి కావద్దు, ఇతరులకు దు:ఖాన్ని కలిగించకు.

నిన్ను నువ్వు దు:ఖితుడివిగా చేసుకోవడానికి కారణమేమిటి ? మూర్ఖత్వం, మూర్ఖత్వం వలన కాకుండా దు:ఖమనేది కలగనే కలగదు. మూర్ఖత్వం అనేది లేకుండా తప్పుడు నిర్ణయం జరగనే జరగదు. ఎప్పుడైనా తప్పుడు నిర్ణయం జరిగినట్లయితే దాని మూలంలో మూర్ఖత్వం ఉంటుంది. దీని వలన దు:ఖం కలుగుతుంది. దు:ఖితుడవై నిర్ణయాన్ని తీసుకోకూడదు. ద్వేషంతో నిర్ణయం తీసుకోకూడదు, చింతలో నిర్ణయం తీసుకోకూడదు, భయపడి నిర్ణయాన్ని తీసుకోకూడదు.

ఉదయాన స్నానాదులను ముగించుకొని సూర్యునికి అర్ఘ్యాన్ని సమర్పించి, ధ్యానం చేసి గురువుతో తాదాత్మ్యత చెంది ఆ తరువాత నిర్ణయాన్ని తీసుకొన్నట్లయితే దుర్గతి కలగదు. లేదంటే మళ్ళీ అదే పాన్‌మసాలా దుర్గతి ! తరువాత, తరువాత సిగరెట్, తరువాత తరువాత సినిమా. వద్దనుకొన్నా వాటినే చేస్తారు. ఇదేమిటి ? ఆ అలవాట్లు మనపైన స్వారీ చేస్తాయి. నువ్వు అలవాట్ల యొక్క ఆజ్ఞలలో నడవకు, శాస్త్రాల ఆజ్ఞలలో, గురువు యొక్క ఆజ్ఞలలో నడువు, భగవంతుని ఆజ్ఞలలో కొనసాగు.

భగవంతుడు, శాస్త్రాలు మరియు గురువు యొక్క ఆధీనంలో ఉంటే అది అధీనం కాదు పరమ స్వాధీనత ఎందుకంటే మనం స్వీకరించి ఉన్నాం. సత్యం యొక్క ఆధీనత ఆధీనత కాదు, శాస్త్రాల యొక్క ఆధీనత ఆధీనత కాదు, శ్రీరామభగవానుడు శాస్త్రాల ఆధీనంలో ఉండేవాడు. శ్రీకృష్ణ భగవానుడు శాస్త్రాలను అనుసరించి నడుచుకొనేవాడు. నా గురూజీ కూడా అలాగే నడుచుకొనేవారు. శాస్త్రాల యొక్క, భగవంతుని యొక్క, గురువు యొక్క ఆజ్ఞలలో నడుచుకోవడం అనేది ఆధీనత కాదు. వాంఛల యొక్క ఆధీనతయే ఆధీనత. ఎవరైతే శాస్త్రాలు, గురువు, భగవంతుని యొక్క ఆజ్ఞను తిరస్కరిస్తారో వారు ఇక వాంఛల యొక్క ఆజ్ఞలలో నడుచుకొంటారు, మూర్ఖత్వం యొక్క ఆజ్ఞలో నడుచుకొంటారు ఎవరైతే తప్పుడు నిర్ణయాల ఆజ్ఞలో నడుచుకొంటారో వారి యొక్క మతి భ్రష్టుపట్టిపోతుంది. ఎవరైతే మనస్సు యొక్క ఆధీనంలో ఉంటారో వారు వానపాముల వంటి నీచజన్మల దాకా వెళ్ళిపోతారు. రెక్కల పురుగుల వంటి నీచజన్మలకు వెళ్తారు. కానీ ఎవరైతే ఒక్కడైన ఆ ఈశ్వరుని శరణుకు చేరుకొంటారో...

ఈశ్వరుడు చెబితేనే శాస్త్రం, గురువు అనేవి వచ్చాయి. గురువు చెబితే భగవంతుడు, శాస్త్రం అనేవి వచ్చాయి. మూడుగా కనిపిస్తాయి. కానీ అవన్నీ ఒక్కటే. **'ఈశ్వరో గురురాత్మేతి మూర్తిభేదే విభాగినో ।'** ఆకృతిపరంగా భేదం వేరువేరుగా ఉన్నప్పటికీ మిగిలినదంతా ఒక్కటే. సత్‌శాస్త్రం చెప్పినట్లయితే ఈశ్వరుడు అందులోకి వచ్చేస్తాడు. ఈశ్వరుడు లేకుండా సత్‌శాస్త్రం అనేది ఉండగలదా ? గురువు లేకుండా సత్‌శాస్త్రం ఉంటుందా ? గురువు చెబితే సత్‌శాస్త్రం, ఈశ్వరుడు వచ్చేశారు. అంటే ఎవరైతే ఈశ్వరుని యొక్క, గురువు యొక్క, శాస్త్రాల యొక్క శరణును స్వీకరిస్తారో వారు దు:ఖం, శోకం, భయం, చింత అనే వాటి యొక్క తలలపై కాలుపెట్టి ఆత్మ-పరమాత్మ యొక్క అనుభూతిని పొందగలుగుతారు.

ఖచ్చితంగా నిర్ణయించుకో. ఇప్పుడు మేము ఈశ్వరమయమగు జీవితాన్నే జీవిస్తాము. గురువు యొక్క ఆజ్ఞను అనుసరించి నడుచుకొంటాము. గురువు యొక్క ఆజ్ఞ, ఈశ్వరుని యొక్క ఆజ్ఞ, శాస్త్రం యొక్క ఆజ్ఞ అనేవి మొదట్లో ఆధీనత వలె కనిపిస్తాయి. కానీ అన్ని ఆధీనతల నుండి దాటింపజేస్తాయి. ❐

## పుణ్యదాయకమగు తిథులు

**29 సెప్టెంబరు :** రవిపుష్యామృత యోగం (ఉదయం 8-13 నుండి 30 సెప్టెంబరు సూర్యోదయం దాకా)

**30 సెప్టెంబరు :** ఇందిరా ఏకాదశి (పాపనాశక మరియు పితరులకు సద్గతిని కలిగించే వ్రతం)

**5 నుండి 13 అక్టోబరు :** శారదీయ నవరాత్రులు

**6 అక్టోబరు :** పూజ్య బాపూజీగారి 49వ ఆత్మసాక్షాత్కార దినోత్సవం

**8 అక్టోబరు :** మంగళవారపు-అంగారకీ చవితి (సూర్యోదయం నుండి రాత్రి 12-05 దాకా)

**13 అక్టోబరు :** విజయదశమి (సంవత్సరంలోని మూడున్నర శుభ ముహూర్తాలలో ఒకటి), విజయ ముహూర్తం (మధ్యాహ్నం 2-22 నుండి 3-09 దాకా) సంకల్పం, శుభారంభం, నూతన కార్యం, సీమోల్లంఘనకై) దశరా

**15 అక్టోబరు :** పాపంకుశా-పాశాకుశా ఏకాదశి (యమ-యాతనల నుండి ముక్తిని కలిగించే వ్రతం)

**17 అక్టోబరు :** సంక్రాంతి (పుణ్యకాలం : ఉదయం 8-01 నుండి సాయంత్రం 4-01 దాకా)

**18 అక్టోబరు :** శరద్ పూర్ణిమ, కార్తీక స్నానారంభం, మాంద్య చంద్రగ్రహణం (19 అక్టో.ప్రాత: 3-18 నుండి 7-21)

# ఇప్పుడు కాకపోతే మరెప్పుడు చేస్తావు ?

– పూజ్య బాపూజీగారు

ఎంత సమయం నువ్వు శాంతంగా కూర్చొంటావో, నిస్సంకల్పుడవై కూర్చొంటావో అంతగా నీ యొక్క ఆత్మిక ఊర్జా, ఆత్మిక ఆభా, పరమాత్మిక శక్తి సంచితమౌతాయి, నీ సామర్థ్యం పెంపొందుతుంది.

ఒక సంత్‌ను ఎవరో అడిగారు. "మేము గృహస్థులం, సంసారులం, మేము ఏకాంతంలో ఉండలేము, శక్తి సంపన్నులం కాలేము."

సంత్ ఇలా అన్నాడు : "మీరు ఒక చెంబుపాలను సరోవరంలో లేదా నీటితో నిండిన పెద్ద పాత్రలో పోసినట్లయితే మీ పాలు వ్యర్థమైపోతాయి. కానీ ఆ పాలల్లో కొంచెం పెరుగును కలిపి తోడు పెట్టినట్లయితే, కొంచెం ఏకాంతాన్ని కలిగించినట్లయితే తరువాత చిలక్కొట్టి నీటితో నిండుగా ఉన్న పాత్ర లేదా సరోవరంలో ఆ వెన్నను వేసినట్లయితే అది తేలియాడుతుంది. అదే విధంగా కొద్ది సమయమైనా నువ్వు సాధన భజనలు చేసి నీ ఆనందస్వరూపమగు ఆత్మ యొక్క సుఖాన్ని పొందినట్లయితే మళ్ళీ లోకమనే కుండలో వ్యవహరించినట్లయితే ఆడుతూ-పాడుతూ ఆనందంతో సఫలుడవు కాగలుగుతావు. లేదంటే లోకం నిన్ను ముంచేస్తుంది. చింత మరియు వికారాలలో, రాగ-ద్వేషాలలో, భయం మరియు రోగంలో ముంచేస్తుంది, చివరికి జనన- మరణ చక్రంలో కూడా ముంచేస్తుంది.

'ఏం చెయ్యాలి ? మేము సంసారులం' – అంటూ మీ ఆయుష్షును నశింపజేసుకోకండి. **మీరు నిజంగా కష్టించి సంపాదించి, ఎంతో మితంగా ఖర్చు చేస్తూ జీవించినట్లయితే సుఖాన్ని పొందడమనేది మీ హక్కు అవుతుంది.** మనుష్య శరీరం కంటే శ్రేష్ఠమైనది మరేదీ లేదు. అటువంటి మనుష్యశరీరాన్ని పొంది నువ్వు శిఖరాలను అందుకోకపోతే మరెప్పుడు అందుకొంటావు ? భూతకాలంలో జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటి నుండే నువ్వు శక్తిని సంచయం చేసుకో, ఆత్మానందాన్ని వృద్ధి చేసుకో, పెంపొందించుకో.



## ఇంద్రియాలపై విజయాన్ని సాధించే పర్వం : విజయదశమి

– పూజ్య బాపూజీ గారు

(విజయదశమి : అక్టోబరు 13)

### సంపూర్ణ విజయాన్ని కలిగించే రోజు

ఇంద్రియాలపైన విజయాన్ని సాధించే పర్వం, బహిర్ముఖం నుండి అంతర్ముఖానికి మారే పర్వం, అన్యాయంపై న్యాయం యొక్క విజయపు పర్వం, తమోగుణంపై దైవికశక్తి యొక్క, సత్త్వగుణం యొక్క విజయాన్ని సాధించే రోజు, దుష్కర్మపై సత్కర్మ ప్రభావం యొక్క పర్వం, సుఖభోగాలపైన సంయమనం మరియు యోగం విజయాన్ని సాధించే పర్వం అలాగే అసుర స్వభావంపై దైవప్రవృత్తి, పశుత్వంపై మానవత్వం యొక్క విజయం మరియు జీవభావంపై శివభావం యొక్క విజయపర్వం విజయదశమి. ఇప్పటిదాకా భావిస్తూ ఉండేవాళ్ళం, 'నేను జీవుడిని, నేను పాపిని, పుణ్యాత్ముడిని, దు:ఖితుడిని, సుఖంగా ఉన్నాను...' అనే ప్రాధాన్యతలు జీవితానికి చెందినవి కానీ సుఖ–దు:ఖాలు మరియు మాన్యతలు ఏర్పడి ఏర్పడి మారిపోతూ ఉంటాయి, వాటిని ఎవరైతే ఎరుగుదురో ఆ శివుడే నా ఆత్మగా ఉన్నాడు. ఆ హరియే నా ఆత్మగా ఉన్నాడు. నేను తుచ్ఛజీవుడిని కాను, హరి యొక్క శాశ్వత అంశను. నేను ఫలానా జాతికి లేదా మజహబ్‌కు లేదా ఫలానా ఆకృతి యొక్క కేవలం శరీరధారిని కాను, శరీరం మరణించిన తరువాత కూడా ఉండే అమర ఆత్మను, హరి యొక్క సనాతన సుపుత్రుడిని నేను. హరి ఓం... ఓం...

సరిహద్దును దాటడం అనగా మన సరిహద్దు నుండి శత్రువుల యొక్క సరిహద్దులోకి ప్రవేశించడం, వారిపై విజయాన్ని పొందడం అనే రోజు విజయదశమి. శ్రీరామచంద్రుడు విజయదశమి రోజున రావణుడిని స్వధామానికి పంపించాడు. ఛత్రపతి శివాజీ దశమి రోజున ఔరంగజేబు ముక్కుమీద వేలు వేసుకొనేలా చేశాడు. రఘు మహారాజు భూమిపై నుండే భగవంతుని యొక్క ధనాగారదేవతయగు కుబేరుడిని యుద్ధానికై సవాలు చేశాడు. "కౌత్స బ్రాహ్మణుడు తన గురువైన వరతంత్ర ఋషికి 14 కోట్ల బంగారు నాణేలను అర్పించడానికి సంకల్పం పూని నా వద్దకు వచ్చి ఉన్నాడు." నేను ఆ బ్రాహ్మణుని యొక్క సంకల్పాన్ని నెరవేర్చవలసి ఉంది. నేను క్షత్రియుడను. నిన్ను యాచించను. నిన్ను ఆదేశిస్తున్నాను. పన్ను రూపంగా నాకు 14 కోట్ల బంగారు నాణేలను ఇవ్వు. లేదంటే యుద్ధానికై సిద్ధం కా." ధనుస్సుపై బాణాన్ని ఎక్కుపెట్టాడు.

కుబేరుడు ఇలా అన్నాడు : "వద్దు రాజా ! నేను ఇప్పటికిప్పుడే బంగారు నాణేల వర్షాన్ని కురిపిస్తాను." దశరా రోజుననే రఘు మహారాజు తన సంకల్పంలో సఫలుడయ్యాడు.

విజయదశమి మనకు మన యొక్క ఐదు కర్మేంద్రియాలు మరియు ఐదు జ్ఞానేంద్రియాలు – ఈ పదింటిపైన నియంత్రణను సాధించి మధ్య మధ్యలో అంతర్యామియగు పరమాత్మలో విశ్రాంతిని పొందే, మరియు తుచ్ఛ విషయవికారాల ఆకర్షణపై విజయాన్ని సాధించే సందేశాన్నిస్తుంది.

### సంకల్పాన్ని శీఘ్రంగా ఫలింపజేసే రోజు

విజయానికి సంబంధించిన విజయదశమి. ముహూర్తం పెట్టని ముహూర్తం. ఈ రోజున ఏదైనా శుభకార్యం చెయ్యడానికి శుభముహూర్తాన్ని చూడవలసిన అవసరం ఉండదు. ఈ రోజున ఏదైనా వస్తువును, పరిస్థితిని అదుపుచేసే సంకల్పం త్వరగా ఫలిస్తుంది. విజయ నక్షత్రం మరియు గ్రహం విజయాన్ని కలిగించడంలో సహాయ పడతాయి. విజయదశమి శత్రువులపైన విజయాన్ని సాధించే రోజు. శత్రువులు రెండు రకాలు. ఒకరు బయటి శత్రువులు, ధన–సంపదలు, పదవి– అధికారం కారణంగా, సిద్ధాంతాలు, వాద వివాదాల కారణంగా బాహ్యజగత్తుకు చెందిన శత్రువులు. వీరిపైన విజయాన్ని పొందడం పెద్ద మాటేం కాదు. మరొకరు అంతరంగ విరోధులు ఉంటారు. కామం, క్రోధం, లోభం, మోహం, అహంకారం, ఈర్ష్య, విషాదం మొదలగునవి. ఇవి మనల్ని జారిపడేటట్లు చేస్తాయి. దానిని మనం కోరుకోము. ఇవి అంతరంగంలోని శత్రువులు. బయటి శత్రువులు ఇక్కడి దాకే ఉంటారు. కానీ అంతరంగ శత్రువులు మరణించిన తరువాత కూడా

వెంబడించకుండా ఉండవు.

ఈ లోపలి శత్రువులపై విజయాన్ని సాధించడానికై విజయదశమి రోజున భగవన్నామాన్ని ఆశ్రయించి దానిని కొంత గుంజనం చెయ్యాలి. లోపలి శత్రువులను ఊహించు కొని బయటకు తీసుకురావాలి. పౌరుషంతో గద లేదా భగవన్నామమనే బాణం యొక్క కొనను వాటి పై గురిచూసి కొట్టాలి.

అంతరంగ శత్రువుల మూలంలో రెండే సూత్రాలు – రాగం, ద్వేషం. దశరా రోజున బంధనాల నుండి ముక్తులయ్యే సంకల్పం చెయ్యి, 'రాగద్వేషాల నుండి ముక్తులమౌతాము, చింత నుండి, భయం నుండి ముక్తుల మౌతాము.' ఏం చేస్తారు ? 'ఎక్కడికైతే రాగం చేరదో, ద్వేషం చేరదో, భయం–చింత అనేవి చేరవో పైగా వీటినన్నింటినీ ఎవరెరుగుదురో మరియు అందరూ వెళ్ళిపోయినప్పటికీ తాను మాత్రం ఎప్పటికీ ఉంటాడో ఆ **వాసుదేవ: సర్వం ఇతి**... అందరిలోనూ నా వాసుదేవుడే. అందరిలోనూ నా వాసుదేవుని యొక్క మూలసత్తా ఉంది. ఓం ఆనంద... ఓం శాంతి...' ఈ ప్రకారంగా చింతన చేస్తూ శాంతులు కావడం వలన రాగద్వేషాలు శాంతిస్తాయి. ద్వేషం అనేది ఇతరుల వలన కలుగుతుంది. ఎప్పుడైతే అందరిలోనూ మనమే ఉన్నట్లయితే ద్వేషం ఎక్కడ నిలబడుతుంది ! రాగం కూడా ఇతరుల వలననే కలుగుతుంది. ఎంతటి సుందరిగానీ, సుందరుడుగానీ ఉండనీ. తనపైన తనకు అనురాగం కలగదు. ఎంతటి కురూపిగానీ, కురూపియగు స్త్రీగానీ తనను తాను ద్వేషించుకోవడం జరగదు. ఇతరులను దూషిస్తారు. అంటే ద్వైత బుద్ధిని అంతమొందించడానికి సంకల్పం చెయ్యడం – అనేది కూడా దసరా యొక్క సందేశం. మీ పది దిక్కులా మంగళమయ దృష్టి కలగాలి.

**సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషామమంగలమ్ ।**
**యేషాం హృదిస్థో భగవాన్ మంగలాయతనం హరి: ॥**

సర్వదా, సకల కార్యాలలో ఎవరి హృదయంలో హృదయస్థుడగు భగవంతునిపై శ్రద్ధ ఉంటుందో వారికి అశుభం అనేదే ఉండదు. రాగద్వేషాల కంటే వాటిని దాటుకొన్న పరమాత్మయే సత్యమైన వాడు. అటువంటి శ్రద్ధ. **'మంగలాయతనం'...** 'ఏ ఆత్మ దేవుని కారణంగా ఈ శరీరం కదులుతుందో అదే సత్యం. అలా భావిస్తారు. శరీరాన్ని మిథ్యగా భావిస్తారు. సుఖ–దు:ఖాలను మిథ్యగా భావిస్తారు. దు:ఖం, సుఖం అనేవి వస్తాయి – పోతాయి, రాగ–ద్వేషాలు వస్తాయి–పోతాయి. అయినప్పటికీ ఏదైతే ఉంటుందో నా యొక్క ఆ ఆత్మ సత్యం.' – అలా ఎవరైతే తెలుసుకోగలుగుతారో వారికి సర్వదా, సకల కార్యాలలో అశుభం అనేది కలగనే కలగదు. ఎందుకంటే వారి హృదయంలో మంగళమయుడగు భగవానుని యొక్క అస్తిత్వం ఉంటుంది. అలాంటప్పుడు మీరు మంగళ మయుడగు భగవంతుడిని, మన యొక్క హృదయానికి నిజమైన యజమానియగు అతడినే మనవాడినిగా భావించండి. శ్వాస లోనికి వెళ్ళినట్లయితే భగవంతుని యొక్క నామం, బయటికి వదిలినప్పుడు లెక్కపెట్టడం లేదా పెదాలపై భగవంతుని యొక్క నామజపం తరువాత కంఠంలో, తరువాత హృదయంలో. మీ యొక్క హృదయంలో 'మంగలాయతనం హరి:' యొక్క జ్ఞానం, హరి యొక్క పరవశత్వం కలగడం వలన అంతా శుభమే శుభంగా మారిపోతుంది.

దశరా రోజున మీరు సంకల్పించుకోండి. ఇక నా జీవితం మంగళమయంగా ఉంటుంది. ఎవరిపట్లనైనా ద్వేషంతో కూడిన ఆలోచన ఏర్పడిందంటే, 'మంగలాయ తనం హరి:' అని స్మరించి ఆ ఆలోచనను శాంత పరుస్తాము. రాగం ఏర్పడిందంటే ఆలోచించాలి. ఆ అనురాగంతో ఏమి చెయ్యాలని ! గొప్ప గొప్ప రాజులు మరియు దారా వంటి వారు వెళ్ళిపోయారు. 'ఇది చేద్దాం, అది చేద్దాం...' బంగారు లంకను పొందినప్పటికీ రాగద్వేషాలు పోలేదంటే ప్రతి 12 నెలలకు ఒకసారి తగలబెట్టించుకోవడమే. ప్రతి సంవత్సరం రావణుని–దహనం జరుగుతుంది. రావణుడు ఒకేసారి మరణిస్తాడు. కానీ ప్రతి సంవత్సరం సమాజానికి గుర్తుకు రావాలి బంగారు లంక పొందినప్పటికీ ఒకవేళ రాగ–ద్వేషాలను దాటుకొని 'మంగలాయతనం హరి:'లో ప్రవేశించనట్లయితే బంగారు లంక కూడా సుఖాన్ని ఇవ్వనప్పుడు రాజకీయ నాయకుల యొక్క పెద్ద పెద్ద వాగ్దానాల ఉపన్యాసాలతో నీ దు:ఖం ఏం నశిస్తుంది ! 'ఇది చేస్తాం, అది చేస్తాం, దీనిని అభివృద్ధి చేస్తాం...' ఏదైనా చెయ్యి నాయకుడా ! కానీ నువ్వు మాత్రం బంగారుభవనాన్ని నిర్మించుకోలేవు ! బంగారులంక గలిగిన రావణుడు కూడా లోకం నుండి దు:ఖించకుండా వెళ్ళలేదు. అతడికి చెందినవారు కూడా దు:ఖించకుండా వెళ్ళలేదు. అటువంటప్పుడు మాకు నువ్వేమిస్తావు. మేము 'మంగలాయతనం హరి:' రాగద్వేషాలను దాటింపజేసే సత్‌సంగాన్నే విందాము. అలాగే భగవంతుని ప్రీతికై, ప్రసన్నతకై పనిచేద్దాం. ❐



## భారతీయ మనో విజ్ఞానం ఎంతటి యథార్థం !

**(246 సంచిక తరువాయి)**

పేరుగాంచిన నేటి గొప్ప గొప్ప డాక్టర్లు మరియు మనో వైజ్ఞానికులు భారతదేశపు ఋషి-మునుల యొక్క బ్రహ్మచర్య ఆలోచనా ధోరణిని, వారు వెలుగుపరచిన విషయాలను సమర్థిస్తున్నారు. డా. ఇ. పెరియర్ చెప్పే దేమిటంటే "సంపూర్ణమైన బ్రహ్మచర్యం వలన హాని జరుగుతుంది అని వ్యాఖ్యానించడం అత్యంత అబద్ధపు ప్రచారమే. నవయువకుల శరీరానికి, వ్యక్తిత్వానికి మరియు బుద్ధికి రక్షణ సంపూర్ణ బ్రహ్మచర్యమే." అని

బ్రిటీషు పరిపాలనాకాలపు వైద్యుడు 'సర్ జేమ్స్ పేజన్' ఇలా వ్రాస్తాడు : "బ్రహ్మచర్యం పాటించడం వలన శరీరానికి మరియు ఆత్మకు ఎటువంటి హాని జరగదు. మనల్ని మనం నియంత్రణలో ఉంచుకోవడ మనేది అన్నిటికంటే గొప్ప విషయం."

నేటి మనో చికిత్సకులు మరియు సెక్స్ స్పెషలిష్టులు సమాజానికి నైతికతలేని స్వేచ్ఛా సంభోగం (ఫ్రీ సెక్స్) మరియు నియంత్రణలేని కామసుఖానికి అనుమతి నిస్తున్నారు. వారు డా. నికోలస్ యొక్క మాటలను తప్పనిసరిగా అర్థం చేసుకోవాలి. డా. నికోలస్ చెప్పే దేమిటంటే "వీర్యాన్ని నీళ్ళలా భావించి ప్రవహింపజేసే నేటి అవివేకులైన యువకుల శరీరాలకు భయంకరమైన రోగాలు ఏ విధంగా చుట్టుముడుతాయంటే, డాక్టర్ కాళ్ళ మీద పడినా వారికి ఉపశమనం కలగకపోగా చివరికి ఒళ్ళు గగుర్పొడిచే కఠినమైన దు:ఖాలను ఎదుర్కొన్న తరువాత ఆ అభాగ్యులకు అకాలమరణం సంభవిస్తుంది."

వీర్యరక్షణ వలన ఎన్నో లాభాలు ఉన్నాయని చెబుతూ డా. మొల్‌విల్ కీథ్ ఎం.డి. అంటాడు : "వీర్యం నీ ఎముకలకు సారం. మస్తిష్కానికి భోజనం, జాయింట్లకు చమురు మరియు శ్వాసకు మాధుర్యం. నీవు మనిషివే అయితే నీకు పూర్తిగా 30 సం॥లు వచ్చేదాకా ఒక్క వీర్యపు బొట్టును కూడా నష్టపరుచుకోవద్దు. ఆ తరువాత కూడా కేవలం సంతాన ప్రాప్తి కోసమే దానిని ఉపయోగించాలి. స్వర్గంలో నివాసముండే ఏదో ఒక దివ్యమైన ఆత్మ మీ ఇంటికి వచ్చి జన్మిస్తుంది. దీనిలో అణుమాత్రమైనా సందేహం వలదు."

మన ఋషి-మునులైతే వేలాది సంవత్సరాల క్రితమే వీర్యరక్షణ మరియు సంయమనం వలన దివ్య ఆత్మలు అవతరించడం గురించి చెప్పి ఉన్నారు. అయినప్పటికీ పాశ్చాత్య మేథావుల ప్రభావానికి లోనైన మనదేశపు విద్యాధికులు మన మహాపురుషుల మాటలను నమ్మేవారు కాదు. ఇప్పుడు పాశ్చాత్య వైద్యుల మాటలనైనా నమ్మి 'సంయమనం' అనే దారికి వస్తే మాకు చాలా సంతోషం. హిందూ ధర్మ శాస్త్రాల ఉపదేశాలను అధర్మపరాయణులు, నాస్తికులు స్వీకరించకపోవచ్చు. కానీ ఇప్పుడు ఆ మాటలనే శాస్త్రవేత్తలు నమ్మడమే కాకుండా బ్రహ్మచర్యాన్ని పాటించవలసిన ఆవశ్యకతను తెలియజేస్తున్నారు. శాస్త్రవేత్తల నుండి అమోదం లభిస్తూ ఉండడం వలన ఇప్పటికైనా దానిని స్వీకరించవలసిందే. సక్రమ మార్గంలో కాకపోయినా డొంక తిరుగుడుగానైనా సరే వారికి భారతీయ సంస్కృతి యొక్క శరణుకి రావలసిందే. దీనిలో వారి యొక్క గొప్ప అదృష్టం ఇమిడి ఉంది.

బ్రహ్మచర్యం వలన కలిగే లాభాల గురించి చెబుతూ డా. మొంటెగాజా అంటాడు : "మనుషులందరికీ ప్రత్యేకించి నవయువకులు బ్రహ్మచర్యం యొక్క లాభాన్ని కొద్ది సమయంలోనే అనుభవ పూర్వకంగా పొందవచ్చు. జ్ఞాపకశక్తిలో స్థిరత్వం, ధారణాశక్తి, గ్రహణశక్తి పెరుగు తాయి. బుద్ధి యొక్క చురుకుదనం తీక్షణ మౌతుంది. ఇచ్ఛాశక్తి దృఢమౌతుంది. మంచి వ్యక్తిత్వం వలన అన్ని అవయవాలలో ఎటువంటి శక్తి కలుగు తుందంటే దీనిని విలావసంతులు కనీసం కల్పన కూడా చెయ్యలేరు. బ్రహ్మచర్య ప్రభావం వలన పరిస్థితులు మనకు ఒక విశేషమైనవిగా, ఆనందదాయకమైనవిగా కనిపిస్తాయి."

బ్రహ్మచర్యం తన తేజోమయం ద్వారా లోకంలోని ప్రతి ఒక్క అణువులో ప్రకాశాన్ని కలిగిస్తుంది. ఇంకా మనల్ని ఎన్నటికీ సమాప్తంకాని పవిత్రమైన మరియు నిర్మలమైన ఆనందదాయకమైన స్థితికి చేరుస్తుంది. ఆ ఆనందం ఎన్నటికీ తరగనిదౌతుంది." ❐



## సుఖ-శాంతులను, పుణ్యాన్ని వృద్ధిచేసేది : శ్రాద్ధకర్మ

**(శ్రాద్ధకర్మ : 19, సెప్టెంబరు నుండి అక్టోబరు 4 దాకా)**

**– పూజ్యబాపూజీగారు**

ఆశ్వయుజ మాసంలోని కృష్ణపక్షాన్ని పితృపక్షం లేదా మహాలయ పక్షం అని అంటారు. **శ్రద్ధయా దీయతే యత్ర, తచ్ఛ్రాద్ధం పరిచక్షతే ।** శ్రద్ధతో ఏదైతే పూర్వీకుల కొరకు చెయ్యబడుతుందో దానిని శ్రాద్ధకర్మ అంటారు. మీకు ఒక నెలగడిస్తే పితృలోకానికి ఒక్క రోజవుతుంది. సంవత్సరంలో ఒక్కసారైనా శ్రాద్ధకర్మ చెయ్యడం వలన వంశానికి చెందిన పితరులకు తృప్తి కలుగుతుంది.

### శ్రాద్ధకర్మ ఎందుకు అవసరం ?

ఎవరైతే శ్రాద్ధం చేస్తారో వారు స్వయంగా కూడా సుఖంగా, సంపన్నులుగా ఉంటారు, వారి తాత ముత్తాతలు, వారి వంశస్తులు అందరూ సుఖంగా ఉంటారు. శ్రాద్ధకర్మ రోజులలో పితరులు తమ పిల్లలు తమకై ఏదైనా అర్పిస్తారని, తమకు తృప్తి కలుగుతుందని ఆశిస్తారు. సాయంత్రందాకా వారు అటూ ఇటూ చూస్తూ ఉంటారు. ఒకవేళ శ్రాద్ధం చెయ్యనట్లయితే వారు ఛీదరించుకొంటూ వెళ్ళిపోతారు. ఇక ఇంట్లో ధన సంపదలు ఉన్నప్పటికీ ఏదో ఒక కష్టం, ఆపద అనేవి ఏర్పడుతూ ఉంటాయి.

'హారీత స్మృతి'లో ఇలా వ్రాయబడి ఉంది. ఎవరి ఇంట్లో శ్రాద్ధకర్మ చెయ్యబడదో వారి కుటుంబంలో, వంశంలో వీరులైన పుత్రులు ఉత్పన్నం కారు. ఎవ్వరూ ఆరోగ్యవంతులుగా ఉండరు. ఆయుర్దాయం ఎక్కువగా ఉండదు. ఏదో రకమైన ఇబ్బందులు, కలహాలు ఉంటూనే ఉంటాయి. ఎటువంటి శుభమూ జరగదు.

విష్ణుపురాణంలో ఇలా వ్రాయబడి ఉంది : శ్రాద్ధం వలన బ్రహ్మ, ఇంద్రుడు, రుద్రుడు, వరుణుడు, అష్టవసువులు, అశ్వినీ కుమారులు, సూర్యుడు, అగ్ని, వాయువు, ఋషిగణం, పితృగణం, పశుపక్షులు, మనుష్యులు మరియు జగత్తు కూడా సంతృప్తిని పొందడం జరుగుతుంది. శ్రాద్ధం చేసేవారిపట్ల వీటన్నిటి యొక్క ప్రసన్న దృష్టి ఉంటుంది. ఇంత మందిని తాను సంతృప్తి పరచడంలో సమర్థుడైనప్పుడు తాను స్వయంగా అసంతృప్తుడుగా ఎలా ఉంటాడు !

### శ్రాద్ధం చేసే స్తోమత లేనట్లయితే...

శ్రాద్ధపక్షంలో తమ శక్త్యానుసారం శ్రాద్ధం చెయ్యాలి. వస్తువులు తీసుకురాగలిగే స్తోమత లేనట్లయితే ఆకుకూరలతో శ్రాద్ధం చెయ్యండి. ఆకు కూరలను కొనడానికి స్తోమత లేనట్లయితే పచ్చిగడ్డిని కోసి గోమాతకు తినిపించండి. చేతులుపైకెత్తి ఓ పితృదేవతలారా ! మీ తృప్తి కొరకు ఆవును తృప్తిపరుస్తూ ఉన్నాను. దీనితోనే మీరు తృప్తి చెందండి. అప్పుడుకూడా ఆ వ్యక్తి అదృష్టం మారిపోతుంది.

ఆవుకు గడ్డిని పెట్టే స్తోమత కూడా లేక పోయినట్లయితే ఏ తిథినాడు తల్లి, తండ్రి పోయారో ఆ రోజున స్నానం చేసి తూర్పుకు తిరిగి రెండు చేతులు పైకెత్తి 'ఓ సూర్యభగవానుడా ! నేను పేదవాడిని, ఏమీ చెయ్యలేను. (వారిపేర్లు వారి తల్లిదండ్రుల పేర్లు, గోత్రం మొదలైనవి చెప్పి) తృప్తిపరచు, సంతుష్టులను చెయ్యి.' ఎవరి వద్దనైతే సాధన సామగ్రి ఉన్నప్పటికీ లోభం చూపిస్తారో వారు పేదవారుగా మారిపోతారు. కానీ ఎవరు పేదలో వారిపైన భగవంతుడు ప్రత్యేక దయను చూపిస్తాడు. మీ ప్రార్థన వలన ఎప్పుడైతే పితరులు తృప్తులు, సంతుష్టులు అవుతారో అప్పుడు మీ జీవితంలో ధనధాన్యాల వృద్ధి, సంతుష్టి మొదలౌతాయి.

### శ్రాద్ధం యొక్క చారిత్రక ఋజువు

శ్రీరామ భగవానుడు వనవాస కాలంలో పుష్కరులో ఉన్నాడు. దశరథులవారు స్వర్గవాసుల య్యారు. శ్రాద్ధ తిథులు వచ్చాయి. శ్రీరాముడు ఋషులను, మునులను, బ్రాహ్మణులను ఆహ్వానిం చాడు. ఏవైతే కందమూలాలు లక్ష్మణుడు తీసుకు రావాలో తీసుకువచ్చాడు. సీతాదేవి వాటిని వండింది. సీతాదేవి బ్రాహ్మణులకు వడ్డించసాగింది. రాముడు

కూడా సహాయపడసాగాడు. ఎలాగైతే పులిని చూసి జింక ఎగిరి దూకి అడవిలోకి పారిపోతుందో అలా సీతాదేవి చెట్ల మధ్యకు వెళ్ళిదాగింది. శ్రీరాముడు లక్ష్మణుని సహాయం తీసుకొన్నాడు. సీత స్థానంలో వడ్డించి బ్రాహ్మణులు ఆరగించేటట్లు చేశాడు. వారందరూ వెళ్ళిపోయిన తరువాత భయపడుతూ భయపడుతూ జింక ఎలా వస్తుందో అలా సీతాదేవి వచ్చింది.

"సీతా ! ఈ రోజున నీవు ప్రవర్తించిన తీరు నన్ను ఆశ్చర్యంలో పడనీయకుండా ఉంచలేకపోయింది."

సీతాదేవి ఇలా అంది : నాథా ! ఏమని చెప్పను. ఎవరినైతే శ్రాద్ధం కోసం పిలిచామో వారు కూర్చొని ఉన్నారు. ఇంతలో మీ తండ్రిగారు, నా మామగారు నాకు వారిలో కనిపించారు. ఇక మామగారి ఎదుట ఇటువంటి వస్త్రాలు ధరించి నేను ఎలా తిరగగలను. అందుకే నేను సిగ్గుతో పారిపోయాను.' అటువంటి కథ వస్తుంది.

## శ్రాద్ధానికై తగిన స్థానం

గయ, పుష్కర్, ప్రయాగ, హరిద్వార్ తీర్థక్షేత్రాలు లేదా గోశాల, దేవాలయం లేదా నదీతీరాలు కూడా శ్రాద్ధానికి ఉత్తమ ప్రదేశాలుగా భావింపబడతాయి. లేదంటే మీ ఇంట్లోనే శ్రీపరమాత్మదేవుని నామంతో నీటిని చిలకరించి గోధూళి మొదలగు వాటితో అలికి శ్రాద్ధం చెయ్యవచ్చు. శ్రాద్ధంలో తులసి ఆకులను ఉపయోగించినట్లయితే పితరులు ప్రళయ పర్యంతం తృప్తులై ఉంటారు. బ్రహ్మలోకం దాకా వెళతారు.

**దేవతాభ్య: పితృభ్యశ్చ మహాయోగిభ్య ఏవ చ ।**
**నమ: స్వధాయై స్వాహాయై నిత్యమేవ నమో నమ: ॥**

'దేవతలకు, పితరులకు, మహాయోగులకు, స్వజనులకు, స్వాహాకు నా యొక్క సర్వదా నమస్కారం.'

**(అగ్ని పురాణం : 117.22)**

శ్రాద్ధం యొక్క ఆరంభంలోను లేదా అంతంలోను ఈ శ్లోకాన్ని మూడు సార్లు ఉచ్ఛరించడం వలన శ్రాద్ధం లో జరిగిన పొరపాట్లు క్షమించబడతాయి. పితరులు ప్రసన్నులౌతారు. ఆసురీ శక్తులు పారిపోతాయి.

## పితరుల సంతృప్తి సుఖమయ జీవితాన్నిస్తుంది

మీ ఇంటికి అతిథులు వచ్చారు 25 మంది, మీరు అందరికీ తినడానికి, త్రాగడానికి ఏర్పాట్లు చేశారు. ఒకరు తిన్నారు, మరొకరు తినలేదు. కానీ మీ యొక్క మధుమయమగు ప్రవర్తన వలన అందరూ తృప్తులై వెళ్ళారు. అలాగే మీకు నేను తినిపించడం లేదు. కానీ మీకు శుభం జరగాలి. అనే భావనతో మాట్లాడినప్పుడు మీరు తృప్తులై వెళ్తారు. దానికి బదులుగా మీరు నా కొరకు ఎలాంటెలాంటి సంతృప్తి భావనలు చేస్తారో – 'ఓ భగవంతుడా ! మా బాపూ ఆరోగ్యంగా ఉండాలి.' మొదలగునవి. అంటే మీ సంకల్పం కూడా పనిచేస్తుంది. ఎలాగైతే మీరు ఇస్తారో అలా దానికి అనంతరెట్లు మీకు లభిస్తుంది. శ్రాద్ధం చెయ్యడం ద్వారా మీరు మీ పితరులకు తృప్తిని కలిగించినట్లయితే వారు కూడా మీకు తృప్తితో కూడిన భావనలతో తృప్తులను గావిస్తారు. శ్రాద్ధకర్మ చేసే వారి యొక్క దారిద్ర్యం వెళ్ళిపోతుంది. రోగాలను, వ్యాధులను పారిపోయేటట్లు చేసే పుణ్యం పెరుగుతుంది. ఇంట్లో స్వర్గ వాతావరణం నెల కొంటుంది. ఆయుష్షు, ప్రజ్ఞ, ధనం, విద్య, స్వర్గం మొదలగు వాటిని పొందడానికి శ్రాద్ధం లాభదాయక మైనది. శ్రాద్ధం వలన సంతుష్టులై పితృగణం శ్రాద్ధకర్తను ముక్తి మార్గాలకు కూడా ప్రేరేపిస్తారు.

## శ్రాద్ధంలో ఈ క్రింది జాగ్రత్తలను పాటించండి

❁ పితరులకు తినిపించకుండా తినకూడదు. ఇతరుల ఆహారం కూడా తినకూడదు.

❁ శ్రాద్ధకర్మ శ్రాద్ధ పక్షంలో కిళ్ళీ తినకూడదు, తైల మర్దన, స్త్రీ సంభోగం, ప్రోగుచేసుకోవడం మొదలగునవి చెయ్యకూడదు.

❁ శ్రాద్ధ–భోక్త రెండవపూట భోజనం మరియు ప్రయాణం మొదలగునవి చెయ్యకూడదు. శ్రాద్ధం తిన్నతరువాత శ్రమపడడం, స్వీకరించడం అనేవాటి నుండి కాపాడుకోవాలి.

❁ శ్రాద్ధం చేసే వ్యక్తి ముగ్గురి కంటే ఎక్కువమంది బ్రాహ్మణులను, ఎక్కువ మంది బంధువులను పిలవ కూడదు.

❁ శ్రాద్ధం రోజులలో బ్రహ్మచర్యాన్ని, సత్య వ్రతాన్ని పాటించాలి. బ్రాహ్మణులు కూడా బ్రహ్మచర్యాన్ని పాటించి శ్రాద్ధాన్ని స్వీకరించడానికి రావాలి. ❒

## శ్రాద్ధపక్షం యొక్క సందేశం

భగవంతుడు ఇలా అంటాడు : ఒకవేళ వైదిక రీతి ద్వారా మీరు నా యొక్క స్వరూపాన్ని తెలుసుకోలేనట్లయితే శ్రద్ధ యొక్క బలం వలన ఏ ఏ దేవతలను, పితరులను నిమిత్తంగా చేసుకొని ఏ కర్మలనైతే చేస్తారో వారి వారి ద్వారా నా యొక్క సత్తా స్ఫూర్తులతోనే మీకు శుభం కలుగుతుంది. దేవతలను పూజించేవారు దేవతలను పొందుతారు, పితరులను పూజించేవారు పితరులను పొందుతారు. భూతాలను పూజించేవారు భూతాలను చేరుకొంటారు. నన్ను పూజించే భక్తుడు నన్నే చేరుకొంటాడు. అందువలన నా భక్తులకు పునర్జన్మ అనేది ఉండదు.' కాబట్టి శ్రాద్ధం చెయ్యండి కానీ 'పితరులలో, దేవతలలో ఏదైతే సత్తా ఉందో అది నా యొక్క భగవంతుడిదే.' భగవంతుని యొక్క సత్తాను అంతటా దర్శించడం వలన సర్వేశ్వరుడగు భగవంతుని యొక్క స్మృతి (జ్ఞాపకం) కలుగుతుంది. మీరు చేసే కర్మ పరమాత్మను సంతుష్టుని చేసేదిగా మారుతుంది.

## సామూహిక శ్రాద్ధకర్మ యొక్క ఏర్పాటు

ఎవరికైతే తమ పూర్వీకులు పరలోకానికి వెళ్ళిన తిథులు తెలియవో అటువంటి వారు సర్వపితృ అమావాస్యనాడు (అక్టోబరు 4న) శ్రాద్ధాన్ని చెయ్యాలి. ఆశ్రమాల యొక్క ప్రముఖ శాఖలలో ఈ రోజున 'సామూహిక శ్రాద్ధం' యొక్క ఏర్పాటు జరుగుతుంది. దానిలో మీరు పాల్గొనవచ్చు. దీని కోసం మీ దగ్గరలోని సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమంలో సెప్టెంబరు 30 దాకా పేరు నమోదు చేయించండి. శ్రాద్ధం కొరకు అవసరమగు సామగ్రి శ్రాద్ధ ప్రదేశంలోనే లభిస్తుంది. మీ బట్టలు, ఆసనం తీసుకురండి. సామూహిక భోజనం ఆశ్రమంలో ఏర్పాటు చెయ్యబడుతుంది. మరిన్ని వివరాలకు ముందుగానే మీ దగ్గరలో ఉన్న ఆశ్రమాన్ని సంప్రదించండి. (శ్రాద్ధానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం ఆశ్రమానికి చెందిన పుస్తకం 'శ్రాద్ధ మహిమ'ను చదవండి.)

## శ్రీకృష్ణ భగవానుని యొక్క 64 దివ్య గుణాలు

**- పూజ్యబాపూజీగారు**

**(గత సంచిక తరువాయి)**

భగవంతుని యొక్క **8వ** గుణం **'సత్యవాక్యః'**, భగవంతుడు సత్యవాది. మన అర్థం కావచ్చు, కాకపోవచ్చు కానీ భగవంతుడు సత్యాన్నే పలుకుతాడు. **9వ** గుణం **'ప్రియంవదః'** అనగా భగవంతుడు నేరస్తునితో కూడా మధురంగా మాట్లాడతాడు. **10వ** గుణం **'వావదూకః'**, భగవంతుడు మాట్లాడే కళలో చాలా నిపుణుడు. **11వ** గుణం **'సుపాండిత్యః'**, భగవంతుడు 'పరమపండితుడు.' పద్నాలుగు విద్యలకు నిధి మరియు నీతి విచక్షణుడు. పండితులకు కూడా ప్రేరకుడు. పండితులకు కూడా దారి చూపేవాడు. **12వ** దివ్యగుణం, **'బుద్ధిమాన్'**, భగవంతుడు బుద్ధిమంతులలో శిరోమణి. **13వది** **'ప్రతిభాన్వితః'**, అతడు ప్రతిభాశాలి. **14వ** గుణం **'విదగ్ధః'**, అనగా కళా పారంగతుడు, అది నృత్యకళ కావచ్చు, వాయిద్య కళ కావచ్చు, సంగీత కళ కావచ్చు, యుద్ధ కళ కావచ్చు, సాధనా కళ కావచ్చు లేదా సాధ్య కళ కావచ్చు, ఈ కళలన్నింటిలోనూ పారంగతుడు. **15వ** గుణం **'చతురః'**, భగవంతుడు చతురుడు. ఈ కాలం నాటి చతురులున్నారే అటువంటి చాతుర్యం కాదు. ప్రజలు దు:ఖంలేనివారు ఎలా అవుతారు అనేదాంట్లో భగవంతుడు చతురుడు. ప్రజలు సమతావంతులు ఎలా అవుతారు ? ఆత్మను కలిగిన వ్యక్తి ఎలా ఉంటాడు ? నా స్వభావాన్ని పొంది నా వాడు ఎలా కాగలుగుతాడు ? అటువంటి చాతుర్యం భగవంతునిలో ఉంది. అలాంటిది ఎవ్వరిలోనూ లేదు. ఇతరులు మాత్రం తమ చాతుర్యంతో తామే మోసపోతారు. ఇతరులను కూడా వస్తుసామాగ్రితో మోసగిస్తారు. అటువంటి తుచ్ఛమగు చాతుర్యాన్ని లోకులు చాతుర్యంగా భావిస్తారు. భగవంతుని యొక్క చాతుర్యం మాత్రం భగవన్మయం.

**16వ** గుణం **'దక్షః'**, భగవంతుడు దక్షుడు, జారిపడడు. కుమారులను, మనుమళ్ళను చూసి వారి పక్షాన్ని వహించడు. వారి తప్పు ఉన్నట్లయితే వారిని కూడా శిక్షించడానికి వెనుకాడడు. ఋషులు వారి (మానవుల) పుత్ర పౌత్రాదులను శపించారు, "మీరందరూ గర్భవతియగు గోపికను తీసుకు వచ్చారు, కానీ నిజానికి ఇతడు గోపబాలుడు ఇతడి కడుపులో మీరు ఏదైతే రోకలిని బంధించి కట్టారో దాని వలననే మీ యొక్క వినాశనం జరుగుతుంది." ఇది విని కృష్ణుడు ఇలా అన్నాడు, "ఋషులు ఏదైతే పలికారో, అది సరియైనదే. ఎవరు ఎలాంటి కర్మలు చేస్తారో వారు అలాంటి ఫలాన్ని అనుభవించనీ." భగవంతుడు తటస్థుడై ఉంటాడు, దక్షుడై ఉంటాడు. కావాలనుకొంటే శాపాన్ని మరొక విధంగా మార్చగలడు. కానీ అలా చెయ్యడు. అతడు దక్షుడు. **(సశేషం)**



## ఇష్టునిపై నిష్ఠ, దృఢత్వం మరియు ఆత్మవిశ్రాంతి వలన సాఫల్యత

హనుమంతుడు శ్రీరాముని ఆజ్ఞచే దూతగా సీతాదేవి వద్దకు లంకకు వెళ్తూ ఉన్నాడు. దారిలో దేవతలు, గంధర్వులు మొదలగు వారు అతడి బలపరాక్రమాలను, సేవానిష్ఠలను పరీక్షించడానికై నాగమాతయగు సురసను ప్రేరేపించారు. అప్పుడు సురస భయంకరమైన రాక్షస రూపాన్ని ధరించింది. సముద్రాన్ని దాటుకొంటూ వెళ్తున్న హనుమంతుడిని చుట్టుముట్టి అట్టహాసం చేస్తూ ఇలా అంది : "హాssss... హాssss... హాssss... ఓ కపిశ్రేష్ఠుడా ! ఈ రోజు బ్రహ్మ నిన్ను నాకు ఆహారంగా పంపించాడు. నేను నిన్ను విడిచిపెట్టను. నువ్వు వెంటనే నా నోటిలోకి వచ్చెయ్." అంటూ ఆ రాక్షసి తన భయంకరమైన నోటిని తెరిచింది.

ఒక నిజమైన సేవకుడికి స్వామి సేవ, స్వామి ఆజ్ఞను మించినవి ఏవీ ఉండవు. **'రామ కాజు కీన్హేఁ బిను మోహి కహాఁ బిశ్రామ్ ।'** రామకార్యం నెరవేర్చకుండా విశ్రాంతి ఎక్కడిది. అటువంటి నిష్ఠగల హనుమంతుడు వినయపూర్వకంగా సురసతో ఇలా అన్నాడు : "దేవీ ! నేను శ్రీరాముని ఆజ్ఞతో లంకకు వెళ్తూ ఉన్నాను. ఎప్పుడైతే సీతాదేవిని దర్శించి రాముడిని కలుస్తానో అప్పుడు నీ నోటిలోనికి వచ్చేస్తాను. ఇది నీ ముందు నిజంగా ప్రతిజ్ఞ చేసి అంటూ ఉన్నాను."

సురస నవ్వసాగింది : "అలా కాదు అంజనీ పుత్రుడా ! నాకు బ్రహ్మ వరమిచ్చాడు. 'ఎవ్వరూ నిన్ను దాటుకొని ముందుకు వెళ్ళలేరని.' నువ్వు నా నోటిలోనికి ప్రవేశించిన తరువాతనే ముందుకు వెళ్ళగలుగుతావు."

ఒకవైపున మృత్యువు, మరొకవైపున స్వామి యొక్క ఆజ్ఞ. అటువంటి వికటపరిస్థితిలో కూడా హనుమంతుడు విచలితుడు కాలేదు. ఎందుకంటే తన అంతర్యామియగు శ్రీరామునిలో శాంతుడై ఉన్నాడు. వెంటనే అంతర్‌ప్రేరణ లభించింది. అప్పుడతడు సురసతో ఇలా అన్నాడు, సరే మంచిది నన్ను మ్రింగేందుకు నీ నోటిని పెద్దగా చెయ్యి. సురస తన నోటిని ఒక యోజన (సుమారు 13 కి.మీ.) దూరందాకా పెంచితే హనుమంతుడు 10 యోజనాలు పెరిగాడు. ఇది చూసి సురస తన నోటిని 20 యోజనాలంతగా పెంచింది. అప్పుడు హనుమంతుడు 30 యోజనాలకు పెరిగాడు. పెంచుతూ పెంచుతూ హనుమంతుడు 90 యోజనాల దాకా పెంచినప్పుడు సురస తన నోటిని 100 యోజనాల పెంచింది. అది ఒక భయంకరమైన నరకంలా కనిపిస్తూ ఉంది.

అప్పుడు బుద్ధిమంతుడైన వాయుపుత్రుడు తన శరీరాన్ని వెంటనే బొటనవ్రేలి పరిమాణానికి మార్చుకొని నోటిలోకి వెళ్ళి వచ్చేశాడు. అతడు సురసతో ఇలా అన్నాడు : "నాగమాతా ! నేను నీ నోటిలోనికి ప్రవేశించి బయటికి వచ్చేశాను. దీనితో నీ వరం కూడా నిజమయ్యింది. ఇప్పుడు నేను శ్రీరాముని సేవకై వెళ్తూ ఉన్నాను."

హనుమంతుని యొక్క స్వామినిష్ఠ మరియు సేవలో తత్పరతను చూసి సురస తన అసలైన రూపంతో ప్రత్యక్షమై అతడికి సేవలో శీఘ్రసాఫల్యం లభించాలని ఆశీర్వదించింది. హనుమంతునికి తన ఇష్టుని సేవలో నిష్ఠ మరియు బుద్ధిచాతుర్యాన్ని చూసి దేవతలు, గంధర్వులు మొదలగువారు కూడా అతడిని ప్రశంసించసాగారు.

ఈ విధంగా మొట్టమొదట మనం మన జీవితంలో ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి. ఉదాహరణకు హనుమంతుడు తన ఇష్టుని యొక్క, తన ఆధ్యాత్మిక మార్గదర్శకుని యొక్క నిష్కామసేవలో లక్ష్యాన్ని ఏర్పరచుకొన్నట్లుగా. రెండవది మన ఆ సత్‌సంకల్పంలో ఆ ఉన్నత లక్ష్యంపట్ల ఎంత దృఢంగా మారాలంటే మన జీవితంలో కూడా హనుమంతుని యొక్క ఆ దృఢత్వం, నిష్ఠ అన్ని విధాలా చిగురించాలి, 'ప్రతిప్రాణికి పరమ హితైషియగు నా సర్వేశ్వరుని యొక్క దైవిక కార్యం చెయ్యకుండా నాకు విశ్రాంతి ఎక్కడిది ?' మూడవది పని మధ్య మధ్యలో మరియు ఆటంక పరిస్థితులు ఎదురైనప్పుడు తన హృదయంలో సత్తా, స్ఫూర్తి, సామర్థ్యాలకు కేంద్రంగా **(శేషం 23వ పేజీలో)**

ఆశ అనే విషపు తీగె సమూలంగా నశించినప్పుడు జనన-మరణాది దు:ఖాలు నశించిపోతాయి. ఇక మళ్ళీ అవి జనించవు.



## దు:ఖాన్ని పండుగగా మార్చుకొనే కళ

**– పూజ్యబాపూజీగారు**

మనం దు:ఖాన్ని కోరుకోము, దు:ఖాన్ని భగవంతుడు నిర్మించలేదు. దు:ఖం మనకు ఇష్టం లేదు కూడా. అయినప్పటికీ దు:ఖం ఎందుకు కలుగుతుంది ? ఎందుకంటే భగవంతుని రహస్యాన్ని, భగవంతుని లీలను, భగవంతుని జ్ఞానాన్ని మనము ఎరుగము. మన మనస్సు యొక్క కల్పనలతో మనం దు:ఖాన్ని కలిగించుకొంటాము, సుఖాన్ని కలిగించుకొంటాము. వాస్తవానికి అనుకూలత ఎక్కడ ఉంటుందో దానిని మనం సుఖం అని అంటాము, ప్రతికూలత ఉంటే దానిని మనం దు:ఖం అని అంటాము.

శాస్త్రాలు ఇలా అంటాయి : **అనుకూలవేదనీయం సుఖం ప్రతికూలవేదనీయం దు:ఖమ్ ।** ఈ అనుకూలత ప్రతికూలత అనేవి విధాయకుని యొక్క విధానం. ఆ విధాత యొక్క విధానం. అనుకూలతను కలిగించి అతడు మిమ్మల్ని ఉదారునిగా చెయ్యాలనుకొంటాడు దానితో మీరు అతడివైపు వెళ్ళాలని. ప్రతికూలతను కలిగించి మీ యొక్క ఆసక్తిని తొలగిస్తాడు. విధానం అనేది ఏదైతే ఏర్పరచబడుతుందో అది మన శుభం కోసమై ఉంటుంది. మనకు ఏదైతే మంచిదిగా అనిపించదో అది కూడా ఉన్నట్లయితే విధానం శుభదాయకంగా ఉందని అనుకోవాలి. ఏదైతే మనకు మంచిదిగా అనిపిస్తుందో మననుండి లాక్కొనబడుతుందో అది విధానం యొక్క కృప అనుకోవాలి. మనం ఏమి చేస్తామంటే ఏదైతే మంచిగా అనిపిస్తుందో అది లాక్కొనబడితే దు:ఖాకార వృత్తి ఏర్పడుతుంది. 'నేను దు:ఖితుడిగా ఉన్నాను' అనే తెలివితక్కువతనాన్ని మనలో నింపుకొంటాము. మనకు దేనిలో నయితే మన శ్రేయస్సు దాగిఉండదో అటువంటి దు:ఖంగానీ, కష్టంగానీ ఏదీ ఉండదు. అందువలననే ఎప్పుడైనా దు:ఖం, కష్టం వచ్చిందంటే అది విధాయకుని యొక్క విధానమని తెలుసుకోవాలి. మనకు శుభాన్ని కలిగించడానికై వచ్చాయి, ఆసక్తిని పోగొట్టడానికై వచ్చాయి. లోకంపై మోహమమతలను పోగొట్టడానికై వచ్చాయి. వాహ్ ప్రభూ వాహ్ నీకు జయమగుగాక !

దు:ఖాన్ని మీరు భజనగా మార్చుకోగలుగుతారు, దు:ఖాన్ని జ్ఞానంగా మార్చుకోగలుగుతారు. దు:ఖాన్ని వివేకంగా మార్చుకోగలుగుతారు. దు:ఖాన్ని దు:ఖహారి యగు పరమాత్మగా మార్చుకోగలుగుతారు. దు:ఖం మీకు భగవత్ప్రాప్తికి సాధనగా మారిపోతుంది. సుఖం వచ్చి మీరు దానికి భోగిగా మారినట్లయితే సుఖం మిమ్మల్ని రోగిగా మార్చేస్తుంది. సుఖం వచ్చినప్పుడు ఎవరైతే దానికి భోగిగా మారారో వారు నరకాలలో పడ్డారు, వ్యాధులలో పడ్డారు.

అంటే మీరు ఒకవేళ త్వరగా దు:ఖాల నుండి దాటుకోవాలనుకొంటే సుఖాల లోభత్వాన్ని విడిచిపెట్టండి. సుఖాల లోభత్వాన్ని విడిచిపెట్టడంతోనే మీకు మీ అంతరాత్మతో ఏదైతే అనుబంధం ఉందో అది స్పష్టమౌతుంది. ఎలాగైతే నీటిపైన ఉండే నాచును తొలగించినట్లయితే నీరు కనిపిస్తుందో అలాగే సుఖాల లోభత్వాన్ని తొలగించుకొన్నట్లయితే సుఖం యొక్క, మధుమయ ఆనందం యొక్క అలలు ఎగసిపడడం మొదలౌతుంది. దు:ఖం యొక్క భయంతో మీరు భయభీతులు కాకండి. దు:ఖం వచ్చిందంటే పండుగ చేసుకోండి. 'వాహ్ ! వచ్చేసింది, వాహ్ వాహ్ ! మంచి జరిగింది, బాగుంది. ఈ దు:ఖం, కష్టం అనేవి ఆసక్తిని తొలగించి హరిపట్ల ప్రీతిని మేల్కొల్పేవి, వాహ్ సోదరా ! వాహ్ !!' బయట నుండి దు:ఖం కనిపిస్తుంది కానీ నీ యొక్క భగవంతునికి చెందిన స్మరణతో దు:ఖం కూడా కలగా మారిపోతుంది, సుఖం కూడా స్వప్నంగా మారిపోతుంది. ఆనంద స్వరూపుడగు పరమాత్మ మన సొంతమౌతాడు. ❒

(22వ పేజీ తరువాయి భాగం)

సదా విరాజిల్లే ఆ అంతర్యామిలో కొంత శాంతులం కావాలి, నిస్సంకల్పులం కావాలి. దీని వలన దైవిక కార్యాన్ని ఉత్తమ రీతిలో పూర్తి చెయ్యడానికి చక్కని వివేకం, సత్ప్రేరణ మనకు లభిస్తుంది. అందరూ మనల్ని పొగిడినప్పటికీ, మనకు మనదేహంపైన కాకుండా అంతర్యామిపై ఆత్మీయత, నిష్ఠ మరియు జాగరూకత సుదృఢం కావడం వలన మనం మన ఉన్నత లక్ష్యం నుండి పతనం కాము. కేవలం ఆ దైవిక కార్యాన్నే కాదు మన జీవితాన్ని కూడా పరమసఫలం గావించుకోగలుగుతాం. ❒



## అయ్యయ్యో !
## ఎటువంటి దు:ఖదాయకమైనదో మమత !

– పూజ్యబాపూజీగారు

**తులసి మమతా రామ సోం, సమతా సబ్ సంసార్ ।**

ఒకవేళ మమతను కలిగి ఉండాలనుకొంటే అంత ర్యామియగు భగవంతునిపైననే మమతను కలిగించుకో. 'నా కుమారుడు ఏమౌతాడు. నా కుమార్తె ఏమౌతుంది, దుకాణం ఏమౌతుంది, ఫలానా వారి సంగతి ఏమౌతుంది, ఆమెకు ఏమౌతుంది.' అలా ఆలోచించేవాళ్ళు దు:ఖితులై మరణిస్తారు. తరువాత ఎక్కడికి వెళ్తామో, ఏ జన్మలో తిరుగాడుతామో ఏమాత్రం తెలియదు. ఎవరైనా బుద్ధి మంతుడైన వ్యక్తి అటువంటి నిస్సహాయస్థితిని కోరుకోడు. ఎలాగైతే ఇంటినుండి బయలుదేరేముందే బుద్ధిమంతుడైన వ్యక్తి  ఆలోచించుకొంటాడు ఎక్కడికి వెళ్ళాలని, ఏమి తినాలి, ఎక్కడ ఉండాలని మొదలైనవన్నీ. అలాగే జీవన సంధ్య ముగియకముందే నిర్ణయించు కొంటాడు, మరణిస్తే నా గతి ఏమౌతుందని అని ముందుగానే ఆలోచించు కొంటాడు. ఒక నాయనమ్మ, తాతయ్య ఉన్నారు. వారి కోడలికి ఇద్దరు పిల్లలు, ఒక కొడుకు, ఒక కుమార్తె. నానమ్మకు, తాతయ్యకు తమ మనవడు, మనవరాలిపైన చాలా ప్రేమ ఉండేది. మరణించిన తరువాత వాళ్ళు ఆడ కుక్క, మగకుక్కగా జన్మించారు. మనవడు, మనవరాలు మలవిసర్జనకై ఎప్పుడైతే బయట కూర్చుంటారో వీరిద్దరూ కాపలా కాసేవాళ్ళు. ఎవరైనా దారిలో వెళ్తూ ఉంటే, లేదా ఏదైనా కుక్క ఆ దారిలో వెళ్తూ ఉంటే ఆడకుక్క బాగా మొరిగేది. ఒకరోజున కోడలికి కోపమొచ్చింది. ఆడకుక్క ప్రతిరోజూ బాగా అల్లరి చేస్తుంది అని ఆమె కట్టె తీసుకొని బాగా కొడితే దాని నడుము విరిగింది. రెండు కాళ్ళను ఈడ్చుకొంటూ ఈడ్చుకొంటూ, కుంటు కుంటూ నడిచేది. ఇప్పుడు అది మొరగడం తగ్గిపోయింది. దైవయోగం అనండి, సర్వసమర్థుడగు భగవంతుని లీల అనండి ఆ మగకుక్క మరియు ఆడకుక్కకు పూర్వజన్మ గుర్తుకు వచ్చింది. మగకుక్క ఇలా అంది : "దొంగముండా ! మనవడు మనవరాలిపైన ఉండే మమతనే ఆడకుక్క, మగకుక్కగా పుట్టించింది. నువ్వు మొరిగేదానివి. నన్ను మొరిగేటట్లు చేసేదానివి. మొరిగినదాని ఫలితం చూడు. ఎవరు నీవారు. ఏ కోడలినైతే గారభంగా చూసుకొనేదానివో ఆ కోడలు పిల్లల కారణంగానే నీ నడుములు విరగొట్టింది. ఒకవేళ ఇదే మమతను భగవంతుని పట్ల కలిగించుకొని ఉండి ఉంటే నీకు-నాకు ఈ దుర్గతి పట్టేది కాదు. ఇప్పుడైనా నోరుమూసుకొని కూర్చో.

తరువాత కొడుకు-కోడలికి ఎవరో సంత్ ద్వారా తెలిసింది 'వీళ్ళే మా తల్లిదండ్రులు ! ఇప్పుడు ఆడకుక్క -మగకుక్కగా మారి వచ్చారు. పిల్లలు మల విసర్జనకు వెళితే అక్కడ అవి కాపలా కాసేవి' అని.

ఓ భగవంతుడా ! అయ్యయ్యో ! ఎటువంటి దు:ఖదాయకమైనదో ఈ మమత ! భగవంతుని పట్ల మమతను కలిగించుకోకుండా పుత్రులు, పౌత్రులు, ఇల్లు మొదలగు వేటిపైనైనా మమతను కలిగించుకొంటే అక్కడికి వెళ్ళవలసి ఉంటుంది. భగవంతుడి దయతో భగవంతుడే మీకు ప్రియమైనవాడు కావాలి, భగవంతుడే మీకు మీవాడుగా అనిపించాలి, భగవంతుడి దయతో భగవంతుడి పైననే మనస్సు లగ్నం కావాలి. భగవంతుడి కోసమై తత్పరతతో పనిచెయ్యి. ఉదాహరణకు భార్య భర్తకోసమై అత్తకు, మామకు, బావకు, తోడికోడలికి, చుట్టాలకు సేవ చేస్తుంది. అలాగే భగవంతుడి కోసమై అందరితో వ్యవహరించు, కానీ మమత కోసమై కాదు. 'భవిష్యత్తులో ఇతడు పనికి వస్తాడు, నాకు ఇతడు మేలు చేస్తాడు, అది చేస్తాడు...' అలా కాదు, భగవంతుని కోసమై కర్మలను ఆచరించు.

నర-నారీమణుల రూపంలో, పక్షుల రూపంలో, పశువుల రూపంలో అన్ని చోట్లా చైతన్యం అనేది ఆ పరమేశ్వరునిదే. ఓ హరీ ! ఓ నారాయణా ! ఓ భగవంతుడా ! కేవలం భగవంతుని జ్ఞానం, భగవంతుని స్మరణం మరియు భగవంతుని పట్ల ప్రీతి. ఒకవేళ ప్రేమిం చాలనుకొంటే అతడినే ప్రేమించు, ప్రార్థించాలనుకొంటే అతడినే ప్రార్థించు, మమతను కలిగిఉండాలనుకొంటే అతడి పట్లనే కలిగించుకో. ఒకవేళ జగడమాడాలనుకొంటే కూడా అతడితోనే జగడమాడు ఎందుకంటే అతడి వంటి నిజమైన మిత్రుడు మరియు సంబంధీకుడు ఎవ్వరూ ఉండరు. ❐



# పెద్దలను గౌరవించడం వలన కలిగే శుభఫలం

కురుక్షేత్ర యుద్ధభూమిలో కౌరవ పాండవుల ఇరువురి సైన్యాలు యుద్ధం కొరకు నిలబడి ఉన్నాయి. సైన్యాలు తమ తమ వ్యూహాలను పన్ని ఉన్నాయి. వీరుల యొక్క ధనుస్సులు చేతబట్టబడి ఉన్నాయి. యుద్ధం ప్రారంభం కావడానికి ఇక కొద్ది క్షణాలు మాత్రమే ఉన్నాయని తెలుస్తూ ఉంది. వెంటనే ధర్మరాజగు యుధిష్ఠిరుడు తన కవచాన్ని తీసి రథంపై పెట్టాడు. అస్త్రశస్త్రాలను కూడా అక్కడే ఉంచి రథాన్ని దిగి కాలి నడకనే కౌరవ సైన్యంలోని భీష్మపితామహునివైపుగా వెళ్ళసాగాడు.

తమ అగ్రజుడు అలా ఆయుధాలు లేకుండా శత్రుసైన్యం మధ్యకు కాలినడకన వెళ్ళడాన్ని చూసి అర్జునుడు, భీమసేనుడు, నకులుడు, సహదేవుడు కూడా తమ రథాల నుండి క్రిందికి దిగారు. వారు కూడా ధర్మరాజు వద్దకు చేరుకొని వెంట వెంట నడువసాగారు. శ్రీకృష్ణచంద్రుడు కూడా పాండవుల వెంట నడుస్తూ ఉన్నాడు. భీమసేనుడు, అర్జునుడు మొదలగు అగ్రజులు దిగులుపడసాగారు. "మహారాజా ! మీరు చేయుచున్న దేమిటి?" అని ప్రశ్నించసాగారు.

ధర్మరాజు ఎవ్వరికీ ఎటువంటి సమాధానాన్ని ఇవ్వలేదు. శ్రీకృష్ణచంద్రుడు అందరినీ శాంతంగా ఉండమని సైగ చేసి ఇలా అన్నాడు. "ధర్మరాజగు యుధిష్ఠిరుడు ఎల్లప్పుడూ ధర్మాన్నే ఆచరిస్తాడు. ఇప్పుడు కూడా అతడు ధర్మాన్ని ఆచరించడంలోనే ఉన్నాడు.

ఎదురుగా కౌరవ సైన్యంలో గొప్ప కోలాహలం చెలరేగింది. "ధర్మరాజు పిరికివాడు. అతడు మన సైన్యాన్ని చూసి భయపడిపోయాడు. భీష్ముడిని శరణు వేడుకోవడానికి వస్తూ ఉన్నాడు."అని అందరూ అనుకో సాగారు. మరికొందరు ఇది భీష్మపితామహుని తనవైపుకు తిప్పుకోవడానికి ఇతడు ఆడుతున్న నాటకమని తమ సందేహాన్ని వ్యక్తం చేశారు. సైనికులు సంతోషంగా కౌరవులను ప్రశంసించసాగారు.

ధర్మరాజు నేరుగా భీష్మపితామహుని వద్దకు చేరి చేతులు జోడించి అతడికి నమస్కరించి ఇలా అన్నాడు:

"పితామహా ! మేము వివశులమై మీతో తప్పనిసరి పరిస్థితిలో యుద్ధం చెయ్యవలసి వస్తూ ఉంది. దీనికి మీ యొక్క ఆజ్ఞను, ఆశీర్వాదాన్ని ఇవ్వండి."

భీష్ముడు ఇలా అన్నాడు: "భరతశ్రేష్ఠా ! ఒకవేళ నువ్వు ఈ విధంగా వచ్చి యుద్ధానికి నన్ను అనుమతిని కోరనట్లయితే నేను నీకు పరాజయం కలగాలని తప్పక శపించేవాడిని. ఇప్పుడు నేను నీపై ప్రసన్నుడనయ్యాను. నువ్వే విజయాన్ని పొందు. వెళ్ళు, యుద్ధం చెయ్యి. నువ్వు నా నుండి వరాన్ని కోరుకో. అగ్రజా ! మనుష్యుడు ధనానికి బానిస. ధనం ఎవ్వరికీ బానిస కాదు. ధనం ద్వారా నన్ను కౌరవులు తమ స్వాధీనం చేసుకొని ఉన్నారు. దీని వలన నేను నపుంసకునివలె మాట్లాడుతూ ఉన్నాను. మీ పక్షాన యుద్ధం చెయ్యడం తప్ప ఇక ఏదైనా నువ్వు నన్ను కోరుకో. యుద్ధం మాత్రం నేను కౌరవుల పక్షాన మాత్రమే చేస్తాను."

ధర్మరాజు కేవలం ఇలా అడిగాడు. "మీరు అజేయులు. అయినప్పటికీ మిమ్మల్ని మేము సంగ్రామంలో ఏవిధంగా గెలువగలము?"

భీష్మపితామహుడు అతడితో ఈ విషయాన్ని గురించి వేరొక సమయంలో అడగాలని అన్నాడు.

అక్కడి నుండి ధర్మరాజు ద్రోణాచార్యుని వద్దకు చేరుకొని అతడికి నమస్కరించి, అతడిని కూడా యుద్ధానికి అనుమతినిమ్మని కోరాడు. ఆచార్యుడగు ద్రోణుడు కూడా అదే మాటను చెప్పి ఆశీర్వదించాడు. కానీ ఎప్పుడైతే ధర్మరాజు ద్రోణాచార్యుడు ఓడిపోయే మార్గాన్ని గురించి ప్రశ్నించగా అప్పుడు ఆచార్యుడు స్పష్టంగా ఇలా తెలిపాడు: "నా చేతిలో ఆయుధం ఉండగా నన్ను ఎవ్వరూ చంపలేరు. కానీ ఎవరైనా నమ్మదగిన వ్యక్తి నోటి నుండి యుద్ధంలో ఏదైనా అప్రియమగు వార్త

విన్నప్పుడు నేను ధనుస్సును ప్రక్కనపెట్టి ధ్యానస్థుడ నవుతాను. ఆ సమయంలో నన్ను చంపవచ్చు."

ధర్మరాజు ద్రోణాచార్యునికి నమస్కరించి కృపాచార్యుని వద్దకు చేరుకొన్నాడు. అతడికి నమస్కరించి యుద్ధానికి అనుమతిని కోరగా కృపాచార్యుడు కూడా భీష్మపితామహుడు చెప్పినమాటలనే చెప్పి ఆశీర్వదించాడు. ధర్మరాజు మాత్రం తమ కులగురువైన కృపాచార్యుని మరణానికి సంబంధించిన రహస్యాన్ని అడగడానికి సాహసించలేకపోయాడు. ఈ దారుణ విషయాన్ని అడగాలనుకొంటూనే అతడు దు:ఖంతో మూర్ఛితుడయ్యాడు. కృపాచార్యుడు అతడి మనస్సులోని విషయాన్ని గ్రహించి ఇలా అన్నాడు: "రాజా! నేను అవధ్యుడను. (చంపదగని వాడిని). ఎవ్వరి వలన కూడా నేను చంపబడను. కానీ నేను మాటిస్తున్నాను. ప్రతిరోజూ ప్రాత:కాలాన భగవంతుడిని మీ విజయం కొరకు ప్రార్థిస్తాను. యుద్ధంలో మీ విజయానికి నేను అడ్డు పడను."

ఆ తరువాత యుధిష్ఠిరుడు మామయగు శల్యుని వద్దకు నమస్కరించడానికి వెళ్ళాడు. శల్యుడు కూడా భీష్ముడు చెప్పినట్లే చెప్పి ఆశీస్సులను ఇచ్చాడు. దానితో పాటు యుద్ధంలో తన నిష్ఠూరపు మాటలతో కర్ణుడిని నిరుత్సాహపరుస్తూనే ఉంటానని అతడు మాటిచ్చాడు.

గురుజనులకు నమస్కరించి, వారి అనుమతిని, విజయానికి ఆశీస్సులను పొంది యుధిష్ఠిరుడు సోదరులతో సహా తన సైన్యం వద్దకు తిరిగివచ్చాడు. అతడి యొక్క ఈ విధేయత భీష్ముడు, ద్రోణుడు మొదలగువారి హృదయాలలో అతడి పట్ల సానుభూతిని కలిగించాయి. వీరి సానుభూతి లేకుండా పాండవులు విజయాన్ని సాధించడం అత్యంత దుస్సాధ్యం.

సమస్యలతో కూడి ఉన్న జటిలమగు నేటి జీవితం సామాన్యమనిషికి ఏ రణరంగంకంటే కూడా తక్కువగా అనిపించదు. ఇందులో సుఖశాంతుల సరితను ప్రవహింపజేయాలను కొంటే ఈ పౌరాణిక ఘట్టాన్ని ప్రేరణగా చేసుకొని మనం కూడా మన గురుజనులను, పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలి. ❒

అమూల్యమైన మానవ జీవితం యొక్క సాఫల్యం భగవంతుని పొందడంలోనే ఉంది. జనులందరిలో భగవత్ జ్ఞానాన్ని, భక్తిని, ప్రీతిని పెంచేటటువంటి "ఋషిప్రసాద్" మాస పత్రిక అనే 'సత్సంగ గంగ' లక్షలాది, కోట్లాది హృదయాలను పవిత్రంచేసి మానవ జీవితాన్ని సార్థకం చేస్తూ ఉన్నది. భరత ఖండంలోని విభిన్న పండుగలు, ఉత్సవాలు వంటి పలు శుభ సందర్భాలలో మీ యొక్క ప్రియమిత్రులకు, స్వజనులకు, సంబంధీకులకు మరియు సాధకులకు ఈ పత్రికను చేర్చి పుణ్యాన్ని ఆర్జించండి.

| | |
|---|---|
| రెండు సంవత్సరాల చందా | : రూ॥ 100/- |
| ఐదు సంవత్సరాల చందా | : రూ॥ 225/- |
| జీవత చందా | : రూ॥ 500/- |

ఎమ్.ఓ. పంపించడం కొరకు చిరునామా :

## "ఋషి ప్రసాద్ కార్యాలయము"

**సంత్ శ్రీ ఆశారామ్‌జీ ఆశ్రమము,**
**3-6-240, హిమాయత్‌నగర్, హైదరాబాద్-29**
**ఫోన్ : 040 - 30602680, 93912 33462**

**(11వ పేజీ తరువాయి భాగం)**

"బయటపడే మార్గం ఏమిటంటే తనతో సహా, తన స్థిరమైన పదవితో సహా సర్వజగత్తును సర్వవ్యాపకుడగు గోవిందునిగా తెలుసుకొని పశ్చాత్తాపాన్ని వదిలిపెట్టు. ఓ ధృవుడా ! ఎప్పటిదాకా నిద్రదూరం కాదో అప్పటిదాకా స్వప్న నరుడికి స్వప్నం యొక్క స్థానంలో ఎక్కడో ఒక చోట ప్రయాణం సాగించవలసి ఉంటుంది. స్వప్నం యొక్క స్థానాలలో బుద్ధిమంతులకు ఉచ్ఛ నీచ భావాలే ఉండవు. ఓ ధృవుడా ! సకల శరీరాలతో సహా స్వప్న జగత్తు మిథ్య. స్వప్నద్రష్టయే సత్యం' - అనేది తెలుసుకోవడమే లోకమనే చీకటి బావి నుండి బయటపడడం."

"ఏ చింతా లేదు, అంతా గోవిందుడే అయినప్పుడు పశ్చాత్తాపం కూడా గోవిందుడే, పశ్చాత్తాప పడకపోవడం కూడా గోవిందుడే."

విష్ణువు ఇట్లన్నాడు : "ఇప్పుడిక మేము వెళ్తాం. నీకు శుభమగుగాక. నీకు సంత్ మహాత్ముడు దర్శనమిస్తాడు." విష్ణుభగవానుడు అంతర్ధానమయ్యాడు. ధృవుడు ఒకానొక వనంలో సంచరించసాగాడు.

**(ఆధ్యాత్మిక విష్ణుపురాణం నుండి)** ❒

(పేజీ నం. 10 యొక్క 'పూజ్యబాపూజీగారిని అపకీర్తిపాలు చెయ్యడానికి యోచించి పన్నిన పన్నాగం' శేషం)

**గురుకులం యొక్క సాత్త్విక భోజనం మరియు నియమం-జపం మొదలగునవి చేసి అక్కడి సంయమన వాతావరణంలో ఉండడం ఆమెకు కఠినంగా ఉండేది. ఆమె దొంగతనంగా సినిమాలు చూసేది. ఆమె గురు కులం నుండి వెళ్ళిపోవాలని కోరుకొనేది. ఎలా వెళ్ళాలా అని ఆమె ఆలోచిస్తూ ఉండేది. అర్ధరాత్రి దాకా గురుకులం యొక్క పైకప్పుపై తిరుగుతూ ఉండేది."**

వెళ్ళిపోవడానికి కొన్నిరోజుల క్రితం ఇలా అంది : **"నాకు పేరు కావాలి. నేను ఈ గురుకులాన్ని అపకీర్తిపాలు చేస్తాను. పేరుపాడైతే దానంతట అదే మూతపడుతుంది. ఇక తండ్రి నన్ను ఇక్కడి నుండి తీసుకొని వెళ్ళాల్సి ఉంటుంది."**

గురుకులం పేరును పాడు చెయ్యడానికి ఆమె బాపూజీగారిని అపకీర్తిపాలు చేసే పద్ధతిని ఎంచుకొంది. విశ్వవిఖ్యాత సంత్‌ను అపకీర్తిపాలు చెయ్యడానికి అన్నిటికంటే సులభమైన మార్గం – 'వ్యక్తిత్వంపై బురద చల్లడం'.

ఆరోపణ చేస్తున్న అమ్మాయి యొక్క స్నేహితురాలు ఇలా అంటుంది : "నేను ఆమెను అడిగాను నువ్వు బాపూజీగారిపైన అబద్ధపు ఆరోపణ ఎందుకు చేశావు ? అప్పుడు ఆమె ఇలా అంది : నాతో ఎలా చెప్పిస్తే, అతా నేను చెబుతున్నాను."

తల్లి-దండ్రులతో ఆ అమ్మాయి షాజహాఁన్‌పూర్ చేరుకొంది. కొన్ని రోజుల తరువాత ఆమె సోదరుడ్ని పోలీసుల ద్వారా ఛింద్‌వాడా గురుకులం నుండి వెనక్కు పిలవడం జరిగింది. వెళ్ళే సమయంలో లిఖిత పూర్వకంగా మరియు వీడియో ఇంటర్వ్యూలో అతడు గురుకులం పట్ల సద్భావనను తెలిపాడు. తరువాత కుట్ర దారులు కలిసిన తరువాత అతడు తన వాంగ్మూలంలో ఇలా అన్నాడు, 'గురుకులంలో భోజనం పెట్టరు, పస్తులు ఉంచేవారు, కేవలం మాంసం-చేపలు తినిపిస్తారు' అని, ఇది పచ్చి అబద్ధం, ఇది సాధ్యం కానే కాదు. ఇటువంటి పూర్తి అసత్య ఆరోపణలు చేయించడం జరిగింది, అవి అక్కడి మీడియాలో వచ్చాయి. ఈ విధంగా ఎలాంటి ఎలాంటి అసత్యపు ఆరోపణలు చెయ్యబడ్డాయి, అమ్మాయి ద్వారా కూడా నిరాధారమైన ఆరోపణలు చెయ్యబడ్డాయి. దుష్టపన్నాగదారులు అన్న-చెల్లెళ్ళతో అటువంటి పచ్చి అబద్ధాలను చెప్పించారు. అటువంటి వాంగ్మూలాలతోనే కుట్రదారుల కుట్ర యొక్క దుర్గంధం బయటకు వచ్చేది.

## మెడికల్ రిపోర్టు పూర్తిగా సామాన్యం

ఆరోపణ చేస్తున్న అమ్మాయి యొక్క మెడికల్ టెస్ట్ రిపోర్టులో వ్రాయబడింది ఆమె శరీరంపైన ఎక్కడా గాట్లుగానీ, బైట్(పళ్ళతో కొరికిన) గుర్తులుగానీ లేవు. ఆమె పట్ల ఎటువంటి లైంగిక-వేధింపులు (సెక్సువల్ ఎసాల్ట్) మరియు శారీరక-వేధింపులు (ఫిజికల్ ఎసాల్ట్) జరగలేదు. మెడికల్ రిపోర్టు పూర్తిగా సాధారణంగా ఉన్నప్పటికీ రేప్‌కై ఆపాదించబడే నానబెయిలబుల్ సెక్షన్ 376 ఇప్పటికీ మోపబడి ఉంది. అమ్మాయి కూడా తన వాంగ్మూలంలో ఎక్కడా 'రేప్ జరిగింది' అని చెప్పలేదు.

## ఇష్టం వచ్చినట్లుగా అల్లిన కథ !

అమ్మాయి అంటుంది : "బాపూజీగారు నన్ను గదిలోకి పిలిచారు, మా అమ్మ గది బయట కూర్చొని ఉంది. బాపూజీ తలుపులు మూసి నా బట్టలు విప్పాలను కొన్నారు నేను అరవబోగా నా నోటిని మూసేశారు. గంటన్నర దాకా నా శరీరాన్ని చేతితో నిమరసాగారు. తరువాత నాతో అన్నారు : 'తల్లి- దండ్రులకు చెప్పకు. లేదంటే నిన్ను ప్రాణాలతో చంపేస్తాను.'

గంటన్నర తరువాత గది నుండి బయటికి వచ్చినప్పుడు భయపడిపోయి ఉన్నాను. తల్లితో కలిసి కాంపౌండ్ బయటనే ఉన్న సాధకుడి ఇంటిలోకి వెళ్ళాను. నేను నా తల్లి-దండ్రులకు ఏమీ చెప్పకుండా నిద్రపోయాను.'

ఎటువంటి కల్పితమగు మాటలు ! ఏ అమ్మాయి అనారోగ్యంతో ఉందో, చికిత్స జరిగిందో, మానసికంగా బాధతో ఉందో, ఆమెను ఛింద్‌వాడా నుండి షాజహాన్ పూర్ మరియు అక్కడ నుండి జోధ్‌పూర్ (2000 కి.మీ. కంటే అధిక దూరం) తల్లి-దండ్రులతోపాటు పిలిపించి తల్లి గది బయట కూర్చొన్నప్పుడు ఎవరైనా సాధారణమైన లేదా తెలివితక్కువ మనిషి కూడా కన్య యొక్క నోటిని మూసి గంటన్నర దాకా శరీరం పైభాగాన్ని చేతితో

నిమురుతూ ఉండడం, చెడు చేష్టలను చేస్తూ ఉండడం, దగ్గరలో రైతు యొక్క ఇల్లే కాక తల్లి-దండ్రులు కూడా ఉన్నప్పుడు - ఇది సంభవమే కాదు. తల్లి కుటీరం వెలుపుల కూర్చొంటే ఆమెకు అమ్మాయి యొక్క అరుపుల శబ్దం ఎందుకు వినిపించ లేదు ? గంటన్నరదాకా ఎవరికైతే లైంగిక-వేధింపులు జరిగాయో అటువంటి 16-17 సంవత్సరాల అమ్మాయి తల్లి ఎదుటకు వచ్చినప్పుడు తల్లికి ఆమె యొక్క పరిస్థితిని చూసి మనస్సులో అనుమానం కలగదా ? వేధింపులు గంటన్నరదాకా జరిగాయి, అని అమ్మాయికి అటువంటి పరిస్థితిలో ఎలా తెలిసింది ? ఆమె గడియారం చూసి లోపలకు వెళ్ళిందా, బయటకు వచ్చిన తరువాత గడియారం చూసిందా ?

అమ్మాయి వాంగ్మూలంలో ఇలా వ్రాయించింది 'నేను మెదలకుండా నోరుమూసుకొని గదిలోకి వెళ్ళి తల్లి-దండ్రులతోపాటు నిద్రపోయాను.' అలా జరిగినప్పుడు ఎవరైనా ఎలా నిద్రపోగలుగుతారు ? తరువాత ఉదయం రైతు పిల్లలతో కలిసి ఆడింది, 200 రూపాయలు కూడా ఇచ్చింది. కారులో స్టేషన్ చేరుకొంది. గంటన్నర దాకా ఒకవేళ ఆమె నోటిని మూసి ఉంచి, చేతితో నిమురుతూ ఉంటే, ఆమె వ్యతిరేకిస్తూ ఉంటే ఆమె శరీరంపైన ఎక్కడైనా గుర్తులు పడేవి కావా ? గంటన్నర దాకా మూయబడిన నోటిని చూసి ఆమె తల్లి మనస్సులో అనుమానం కలగలేదా ?

గది మూసి ఉంది. గడిపెట్టబడి ఉంది. లైట్ ఆఫ్ చేసి ఉంది. అటువంటి పరిస్థితిలో గంటన్నర దాకా అమ్మాయి లోపల ఉంటే అక్కడే బయటే కూర్చొన్న తల్లి తలుపును ఎందుకు కొట్టలేదు ? లేదా ముగ్గురు యువకులను బయట నిలబెట్టారని చెబుతున్నప్పుడు వారిని ఎందుకు ప్రశ్నించలేదు ?

ఆ అమ్మాయి యొక్క కల్పిత మాటలు కాకుండా సంఘటన గురించిన సమాచారం ఏముంది ? ఆ మాటలను ధృవపరచడానికి సాక్ష్యం ఏముంది ? మెడికల్ రిపోర్టు సాధారణంగానే ఉంది. సంఘటన గురించి చెబుతుంది ఆగష్టు 15న అని, మరి ఎఫ్ఐఆర్ నమోదు చెయ్యబడింది 20న. అలా ఎందుకు ? అమ్మాయి ఉత్తరప్రదేశ్‌కు చెందినది, చదువుతున్నది ఛింద్‌వాడా(మ.ప్ర.)లో, అల్లబడిన సంఘటన జోధ్‌పూర్ (రాజస్థాన్)లో జరిగిందని చెబుతుంది, దాని ఎఫ్.ఐ.ఆర్ ఢిల్లీలో రాత్రి 2-45 గం॥లకు ఎందుకు ? అది కూడా కమలా మార్కెట్ పోలీసు స్టేషన్‌లోనే ఎందుకు ? ఒకవేళ వారు ఉత్తరప్రదేశ్ నుండి ట్రెయిన్, బస్సు లేదా విమానంలో కూడా ఢిల్లీ చేరుకొనేటట్లయితే కమలా మార్కెట్‌కు ముందు 3 ముఖ్య పోలీసు స్టేషన్లు మెయిన్ రోడ్డు దగ్గరకు ఉంటాయి. అక్కడ ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయించలేదు ? ఆమె వేసిన ప్రతి అడుగుపైన అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఎవరైతే భారతీయ సంస్కృతి యొక్క ప్రచార-ప్రసారాలు, సమాజం యొక్క విస్తృత సేవలు, బాలలు, యువత మరియు మహిళల ఉత్థాన్నం, వ్యాధిగ్రస్తులకు చికిత్స, పేదలకు కొరకు భండారాలు, ప్రతి ప్రకృతి విపత్తిలో సహాయ కార్యక్రమాలు మొదలగు వాటిలో 50 సంవత్సరాల నుండి నిమగ్నమై ఉన్నారో అటువంటి అత్యంత లోకప్రియమైన ఒక మహాసంత్‌ను, ఒక 16-17 సంవత్సరాల వయస్సుగల ఒక అమ్మాయి యొక్క నిరాధారమైన, ఒక్కటి కూడా పక్కా ఆధారం లేని మాటలను ఆధారంగా చేసుకొని పోలీసులు జైలుకు పంపించగలరా ? అంటే వీటన్నిటి వెనుక ఏ రాజనీతి ఉంది ? హిందూ ధర్మం యొక్క వేర్లను నరికేయడానికా ? ప్రజల యొక్క ధర్మం పట్ల గల శ్రద్ధను పోగొట్టి వారిని మతమార్పిడి కొరకు ప్రోత్సహించడానికా ? హిందూ ధర్మం ఉన్నంత వరకే భారతదేశం భారత్‌గా ఉంటుంది. వాళ్ళు ధర్మాన్ని అంతం చేసి భారతదేశాన్నే అంతం చెయ్యాలనుకొంటున్నారా ? ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మేధావివంతమగు సమాజం దీనిపైన గట్టిగా దృష్టిని పెట్టాలి. ఆధారంలేని మాటలను ప్రచారం చేసి టిఆర్‌పి పెంచుకొనే మీడియాపైన అంకుశం పెట్టే గట్టి చట్టం భారతీయ రాజ్యాంగంలో ఉండి తీరాలి. లేదంటే సమాజం అన్ని రకాలుగా భ్రమకు గురికాబడుతుంది, ధర్మం మరియు సంత్‌ల పట్ల విశ్వాసాన్ని కోల్పోతుంది. ఇంకా వారు హిందూ సంత్‌ల పట్ల మాత్రమే ఆరోపణలు ఎందుకు చేస్తారు ? మన సంస్కృతి మరియు ధర్మం పట్ల శ్రద్ధ తొలగిపోతే ఇక సర్వనాశనమే !

**యతో ధర్మ: తతో జయ: ।**
**యతో ధర్మ: తతో అభ్యుదయ: ।**
సంత్‌లే లేకపోతే జీవితమే దిశాహీనమౌతుంది.
**సంత్ న హోతే జగత్ మేఁ, తో**
**జల్ మర్‌తా సంసార్ ।**

బ్రహ్మజ్ఞానీ మహాపురుషులు అపారమైన కష్టాలను, నిందలను అవమానాలకు ఓర్చుకొంటూ కూడా లోక-కల్యాణ కార్యంలో నిరంతరం నిమగ్నమై ఉంటారు. అది వారికి స్వాభావికంగానే ఉంటుంది.

**తరువర్ సరోవర్ సంత్‌జన్ చౌథా బర్‌సే మేహ్ ।**
**పరమారథ్ కే కారణే చారోం ధరియా దేహ్ ॥**

**బాపూజీగారి సాధకులపైన**
**కూడా జరిగింది ఘోర అత్యాచారం**

దేశ-విదేశాలకు సాధకులలో ఈ దుష్ప్రపన్నాగానికి వ్యతిరేకంగా ఘోర కోపం వ్యాపించింది. దేశమంతటా శాంతిపూర్వకంగా వ్యతిరేకిస్తూ ర్యాలీలు, ధర్నా-ప్రదర్శనలు మొదలుపెట్టబడ్డాయి.

పూజ్యబాపూజీ 3 సాధకులపైన కూడా అసత్యపు ఆరోపణలు చెయ్యబడ్డాయి. వారిలో ఒక సాధకుడైన శివ పట్ల పోలీసులు ప్రశ్నించాలనే నెపంపై ఉగ్రవాదిగా వ్యవహరించారు. ఆరోపణ చేస్తున్న అమ్మాయి చెప్పింది, ఆగష్టు 15న రాత్రి వారందర్నీ శివాభాయి పిలిచి తీసుకెళ్ళాడు. అయితే శివభాయి టికెట్ మరియు మొబైల్ లోకేశన్ ఆధారంగా తెలుస్తున్నదేమిటంటే సాయంత్రమే ఢిల్లీకి వెళ్ళిపోయాడని. శివభాయితో పోలీసులు రిమాండ్ బలంతో తెల్లటి కాగితంపైన సంతకాలు తీసుకొన్నారు. ఆ విధంగా చెయ్యడానికి పోలీసులపై ఎంతగా ఒత్తిడి ఉండవచ్చు ! శివభాయిని నిర్దయగా కొట్టడం జరిగింది, ప్రలోభాలు చూపెట్టడం జరిగింది, చెవి పొరను పాడుచెయ్యడం జరిగింది. బాపూజీగారికి వ్యతిరేకంగా వాంగ్మూలాన్ని చెప్పించ డానికి కుట్రదారులకు పోలీసులపైన ఒత్తిడి లేదా ? మోచేతులు మరియు మోకాళ్ళపైన బూట్లతో గాయ పరుస్తారు. 'ఇవన్నీ మెడికల్ టెస్ట్‌లోకి రాలేవు' అంటారు. అలా అంటూ శారీరక బాధతోపాటు మానసిక బాధను కలిగిస్తారు. ఏదైతే శివభాయికి ఇవ్వబడిందో అటువంటి బాధను భగవంతుడు ఏ నిర్దోషికీ ఇవ్వకూడదు, పూజ్య బాపూజీగారిపైన కూడా అటువంటి ఒత్తిడి తేబడింది. చదివి వినిపించకుండానే కాగితాలపైన సంతకాలు తీసుకోవడం జరిగింది.

ఎప్పుడైతే 'సహారా సమయ్' మరియు 'పి-7' న్యూస్ ఛానళ్ళు అడిగాయో అప్పుడు శివభాయి మొత్తం పరిస్థితిని వివరించి చెప్పాడు : "బాపూజీ ఎన్నడూ ఏ అమ్మాయితో ఏకాంతంలో కలవరు. నేను 8 సంవత్స రాల నుండి గురుదేవులతో ఉంటున్నాను. అలా జరగనే జరగలేదు, ఇది కేవలం కుట్రదారుల యొక్క సెట్టింగే. మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నట్లుగా నా వద్ద ఎటువంటి సాక్ష్యమూ లేదు, ఏ సీడీ లేదు. నన్ను పోలీసులు బలవంతపెడ్తున్నారు. పోలీసులు నా శిఖ (పిలక)ను పీకేశారు, మేమేది చెబితే దానినే నువ్వు చెప్పాలని నన్ను బాగా కొట్టారు, బెదిరించారు. నా వద్దకు కాగితాలు కూడా తెచ్చి నీ వద్ద నుండి మాకు సీడీ లభించింది - అలా అని సంతకం చేసి అంగీకరించు. అయితే నా వద్ద ఎటువంటి సీడీ లేదు." శివ కోర్టులో ఈ విషయం గురించి కూడా ఫిర్యాదు చేశాడు.

ఈ విషయం గురించిన నిర్ధారణ మరియు మీడియాలో నడుస్తున్న అబద్ధపు మాటల గుట్టును బట్టబయలు చేస్తూ డీసీపీ అజయ్ పాల్ లాంబా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఇలా అన్నాడు : "మాకు ఎక్కడి నుండి కూడా ఎటువంటి సీడీగానీ, ఎటువంటి మూవీగానీ లేదా వీడియో క్లిప్‌గానీ లభించలేదు. ఇవన్నీ అసత్యపు మాటలు."

ఏ వ్యక్తినైనా పోలీసులు కష్టడీలోకి తీసుకొన్న 24 గంటల తరువాత మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం అనేది అనివార్యం. అయినప్పటికీ చట్టవిరుద్ధమైన పద్ధతిలో జోధ్‌పూర్ పోలీసు 3 రోజులు రిమాండ్ తీసుకొన్న తరువాత శివభాయిని కోర్టులో హాజరు పరచింది.

ఛింద్‌వాడా గురుకులం యొక్క వార్డన్ శిల్పితో గత 6 నెలలో పూజ్యబాపూగారు ముఖాముఖీగా గానీ లేదా ఫోన్ ద్వారా గానీ ఎటువంటి మాటలు జరగలేదు. జోధ్‌పూర్ పోలీసు ఛింద్‌వాడా వెళ్ళి ఆమెపైన కూడా

ఒత్తిడి తెచ్చారు. దానితోపాటు ఆరోపణ చేస్తున్న అమ్మాయి యొక్క స్నేహితురాళ్ళను కూడా అదిరించి, బెదిరించి వారిని కూడా ఆ విధంగానే వాంగ్మూలం ఇచ్చేటట్లుగా చేశారు. మూడు గంటలలో పూర్తికావలసిన విచారణను 3 రోజుల దాకా చేస్తూ కుత్సితమగు ప్రయత్నాలు చెయ్యడం జరిగింది. దీనితో ఇబ్బందులకు గురైన విద్యార్థినులు 'రాజస్థాన్ పోలీసులు అలా ఎందుకు ఒత్తిడికి గురిచేస్తున్నారు ?' అంటూ ప్రశ్నించి, వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, అప్పుడుగానీ రాజస్థాన్ పోలీసులు ఛింద్‌వాడా నుండి వెనక్కు వెళ్ళలేదు.

ఇది కుట్రదారుల యొక్క ఒత్తిడి, ప్రలోభన మరేదైనా అనండి, స్పష్టంగా కనిపించడం లేదా ? దీనితో స్పష్టమయ్యేదేమిటంటే భారతీయ సంస్కృతిని ఛిన్నా-భిన్నం చేసి ఎంతటి ఘోర దుష్టపన్నాగం జరుగుతూ ఉంది. లేకపోతే దేశానికి సేవ చేస్తున్నటువంటి మహాపురుషుడు మరియు వారి సాధకుల పట్ల ఉగ్రవాదుల వలె ప్రవర్తించి ఉండరు. ఇది ఘోర నిందనీయం. ఒక అమ్మాయి యొక్క నిరాధారమైన మాటలను ఆధారంగా చేసుకొని అటువంటి సంత్‌ను, ఎవరి ప్రవచనాలను మొత్తం ప్రపంచానికి చెందిన కోట్లాది ప్రజలు శ్రద్ధాపూర్వకంగా వింటారో, ఆ మహాపురుషుని పట్ల కోట్లాది ప్రజల ధార్మిక భావనలు ముడిపడి ఉన్నాయి, వారి పట్ల అటువంటి దుర్ వ్యవహారం ఈ న్యాయ-ప్రణాళిక మరియు చట్టవ్యవస్థ యొక్క దుర్వినియోగం కాకపోతే మరేమిటి ? ❐

## సీడీ, డీవీడీ కూడా లభిస్తాయి !

పూజ్యబాపూజీగారికి వ్యతిరేకంగా జరుప బడుతున్న పన్నాగం యొక్క వాస్తవికతను తెలుసుకోవడానికి చూడండి సెప్టెంబరు నెల యొక్క 'ఋషి దర్శన్' డీవీడీని. దుష్టపన్నాగం గురించి ప్రత్యేక సీడీ కూడా లభిస్తుంది. దీనిని సాధు-సంతుల వద్దకు, మఠ- మందిరాల వద్దకు, సామాజిక సంస్థల వద్దకు మరియు కార్యాలయాలకు చేరవేయండి. సమాజంలోని ప్రముఖులకు మరియు ప్రతి వ్యక్తి వద్దకు చేరవేసే సేవను చెయ్యండి. దీనిని కేబుల్‌లో చూపించండి, పబ్లిక్ ప్రదేశాలలో చూపించండి మరియు సత్యాన్ని ప్రచారం చెయ్యండి.

## సంత్ సతాయే తీనోం జాయేఁ, తేజ్ బల్ ఔర్ వంశ్

**సంత్ సతాయే తీనోం జాయేఁ తేజ్ బల్ ఔర్ వంశ్ ।**
**ఐసే ఐసే కయీ గయే, రావణ్ కౌరవ్ ఔర్ కంస్ ॥**

సూక్ష్మ జగత్తులో సంత్‌ల నిట్టూర్పు ఎంతో పనిచేస్తుంది. ఈ శక్తి ఎలెక్ట్రానిక్ శక్తికంటే కూడా ఎక్కువ పని చేస్తుంది.

గుజరాత్‌లోని ద్వారకాకు చెందిన ఒక సంత్ స్వామీ కేశవానంద్‌జీ పట్ల ఇటువంటి అన్యాయమే జరిగింది. వారిని బలత్కారం యొక్క అబద్ధపు కేసులో ఇరికించి, 12 సంవత్సరాల శిక్షను విధించడం జరిగింది. అధికారులు లాలూచీ పడ్డారు. కేశవానందజీని మీడియా ఎంతగా అపకీర్తిపాలు చేశారంటే ఏ లాయరూ వారి తరఫున వాదించడానికి సిద్ధం కాలేదు. చివరికి వారిని జైలుకు పంపించడం జరిగింది. కానీ ఏ అధికారియైతే ఈ కుట్రను పన్నాడో అతడిని గోధ్రాలోని ఒక చిరుతపులి చంపి పారేసింది. రెండవ అధికారి అశాంతికి లోనయ్యాడు, మూడవ అధికారి మరేదో అనుభవించవలసి వచ్చింది... వారంతా నాశనమై పోయారు, కానీ కేశవానందజీ గారిని ఇప్పటికీ అక్కడి ప్రజలు గౌరవిస్తారు, వారి ఆదర-సత్కారాలు గావిస్తారు. 12 సంవత్సరాల శిక్షలో 7 సంవత్సరాలు అనుభవించారు తరువాత నిజం బయటపడడంతో అప్పుడు అపీల్ చేసుకొన్న మీదట వారిని నిర్దోషులుగా ప్రకటించడం జరిగింది.

ఓ సనాతన సంస్కృతి యొక్క సుపుత్రులారా ! అటువంటి వారిని అనీశ్వరవాదులనండి లేదా తమ అహంకారాన్ని నిరూపించుకోడానికి ఎంతవరకైనా వెళ్ళే తమోగుణ ప్రధాన ప్రకృతికి చెందిన కూటనీతజ్ఞులనండి, వారిని ఎదుర్కొనడానికి ఇప్పుడు మనమంతా సిద్ధం కావాలి. ఓం... ఓం... ఓం... అన్యాయం చెయ్యడం పాపం, అయితే అన్యాయాన్ని సహించడం రెండింతల పాపం. ఇప్పుడు మనం ఉద్యమించాల్సి ఉంది, మన సంస్కృతి రక్షణ కొరకు మరియు సేవ కొరకు మనం సాహసులం కావాలి. ధైర్యవంతులమై, వెనుకా ముందూ చూసుకొని మనం అడుగు ముందుకెయ్యాలి. ఉద్యమం, సాహసం, ధైర్యం, బుద్ధి, శక్తి మరియు పరాక్రమం - ఈ ఆరు సద్గుణాలు ఇవి మన స్వంత ఇంటి ఖజానా. ఇప్పుడు ఆ ఖజానాను తెరవాలి. ❐



## ఆ ఘడియలు ఆత్మసాక్షాత్కారం నాటివి

**- పూజ్య బాపూజీగారు**

(పూజ్యబాపూజీగారి ఆత్మసాక్షాత్కార దినోత్సవం : ఆశ్వయుజ శుక్ల పక్ష విదియ దానిననుసరించి 6 అక్టోబరు 2013)

సంవత్సరంలో రెండవ(రోజు) నవరాత్రి... 40 రోజుల అనుష్ఠానం నర్మదానది ఒడ్డున పూర్తయ్యింది. తపన పెరిగింది. ఎలా అనిపించేదంటే మాటిమాటికీ 'నువ్వు లీలాశాహ్‌జీ వద్దకు వచ్చెయ్. నేను అక్కడే కలుస్తాను.' అని ఇష్టదైవం అంటున్నట్లుగా అనిపించేది.

నేను అనుష్ఠానం చేసేవాడిని. అనుష్ఠానం యొక్క మాలలు ఎప్పటిదాకా పూర్తికావో అప్పటిదాకా నిద్రించడం సంభవం కాదు. మా నియమం అలా ఉండేది. మాల చేస్తూ చేస్తూ ఎప్పుడైనా మధ్యలో పగలు ఎవరైనా వచ్చి ఉన్నట్లయితే మాలలు చెయ్యడం ఆగిపోతే నియమం పూర్తిచెయ్యడానికి 1-1.30 గంటలయ్యేది. మాలలు పూర్తి చేసి నిద్రిస్తే యౌవనదశ నిద్ర ఎలా పట్టేదంటే కళ్ళు తెరుస్తూనే తెల్లవారిపొయ్యేది. ఉదయాన లేచి నర్మదా నదికి వెళ్తే అక్కడ ఇసుక కాళ్ళల్లో దూసుకుపోయేది. ఎందుకంటే అడవిలో ఏదైతే మా గుహ ఉండేదో, అందులో చుంచెలుకలు తిరుగుతూ ఉండేవి. అవి రాత్రిపూట మా చర్మాన్ని నాకుతూ ఉండేవి. తినేవి కూడా. ఒకానొక సంతు తెలియజేశాడు, "కాళ్ళకు ఏవైతే గాయాలయ్యాయో అవి చుంచెలుకలు నీ పాదాలను కొరికి తినడం వల్ల ఏర్పడ్డాయి." ఆ రోజులలో ఏమీ తెలిసేది కాదు. లక్ష్యం ఆ పరమతత్త్వాన్ని, పరమశాంతిని పొందాలనేదే. శివుని గుడికి వెళ్తే శివునిపైన ఏవైతే అలంకరణకై వెయ్యబడిన పూలు, మారేడాకులు ఉండేవో అవి ఆశీర్వాదంగా క్రిందపడేవి. ఒక్కొక్కసారి పార్వతీదేవి శ్రీవిగ్రహం నుండి క్రిందపడితే, ఒక్కొక్కసారి గణపతిదేవుని నుండి, ఒక్కొక్కసారి హనుమంతుని శ్రీ విగ్రహం నుండి అలాపడేవి. గుడిలోకి వెళ్తూనే అలాంటి అద్భుతాలు జరిగేవి. కానీ ఈ అద్భుతాల తరువాత కూడా ఆత్మశాంతి, ఆత్మప్రాప్తి మాత్రం కలగడం లేదు...

మనస్సులోనే ఇలా ప్రశ్నించేవాడిని, భగవంతుడా ! నువ్వు ఎప్పుడు దర్శనమిస్తావు, ఎలా దర్శనమిస్తావు ? అని అంటే లోపలి నుండి ఇలా వినిపించేది : 'గురు చరణాల వద్దకు వెళ్ళు, లీలాశాహ్‌జీ చరణాల వద్దకు వెళ్ళు. నేను అక్కడే అన్ని రూపాలలో దర్శనమిస్తాను.'

'అంటే ఈ మాటలు ఎవరంటున్నారు ?'

'ఎవరిని నువ్వు అనుష్ఠానం చేస్తూ ఉన్నావో అతడే మాట్లాడుతున్నాడు.'

"కానీ ఈ రెండు గొంతులూ నావే. ఇది నా భ్రమ కాదు కదా ?"

'కాదు-కాదు, నువ్వెళ్ళు. మళ్ళీ మనం కలుద్దాం.'

గురుదేవులు నైనితాల్ నుండి ముంబయి వద్ద గల వజ్రేశ్వరిలోని ఏకాంతవనానికి వచ్చి ఒకానొక శాంత ప్రదేశంలో విడిదిచేశారు. మేము అక్కడి చిరునామాను తెలుసుకొన్నాం. 40 రోజుల అనుష్ఠానం పూర్తవ్వగానే మేము అక్కడికి చేరుకొన్నాం. ఉదయం 9.30, పావుతక్కువ 10 కావచ్చు, గురుదేవుల దర్శనమయ్యింది. కళ్ళ నుండి జలజలా కన్నీళ్ళు కారాయి. గురుదేవులు కళ్ళల్లో కళ్ళు పెట్టి చూస్తూ ఇలా అడిగారు : "ఎలా ? ఎక్కడి నుండి వచ్చావు ?" గురుదేవులు ఇంటికి పంపి ఉన్నారు. తరువాత మేము ఇంటి నుండి నర్మదానది ఒడ్డుకు వెళ్ళాం. ఇంట్లో ఉండడం మాకు సాధ్యం కాలేదు. గురుదేవులు కళ్ళల్లో కళ్ళు పెట్టి చూశారు. తపన ఉంది. కళ్ళల్లో కన్నీళ్ళున్నాయి, వాణి మౌనంగా ఉంది. అన్నీ తెలిసిన శిరోమణి సద్గురుదేవుల యొక్క చిత్తం నుండి పవిత్రమగు మాటలు ఉచ్చరింపబడ్డాయి. "భగవంతుడు అంతా మేలే చేస్తాడు, మంచికే చేస్తాడు."

మధ్యాహ్నం భోజనాదులు అయ్యాయి. కొంతసేపు కాళ్ళు జాపుకొన్నాము. ఎడమవైపుకు తిరగి కొంతసేపు పడుకొన్నాము. ఇంతలో సేవకుడు వచ్చాడు. సాంయీc పిలుస్తున్నారు. సుమారు మధ్యాహ్నం సుమారు పావు తక్కువ రెండుగంటలు కావచ్చు. సాంయీc కూర్చొని ఉన్నారు.

ఒకసేవకుడు (శిష్యుడు) పంచదశి గ్రంథం ఏడవ ప్రకరణం చదువుతూ ఉన్నాడు. గురూజీ వినమని సైగ

చేశాడు. అందులో ఇలా ఉంది – **కిమిచ్ఛన్ కస్య కామాయ శరీరమనుసంజ్వరేత్ ।** నాకు బాగా గుర్తుంది. ఎప్పుడైతే మనం శరీరం కానప్పుడు మనం శాశ్వతమగు అమర ఆత్మలం, సత్-చిత్-ఆనందం మన యొక్క సహజమైన స్వరూపం. దీనిని తెలుసుకొంటే శరీరాన్ని ఎవరు కోరుకొంటారు ? ఏ కోరికల్లోనో చిక్కుకొని లోకం యొక్క తాపాన్ని ఈ జీవుడు భరిస్తాడు ? అజ్ఞానం వలన శరీరాన్ని 'నేను' అని భావిస్తాడు, లోకంలోని వస్తువులను 'నావి' అని భావిస్తాడు. ఇది లభించిందంటే సుఖంగా ఉంటాను, దీనిని పొందగలిగితే సుఖంగా ఉంటాను... కారుణ్ బాద్‌షా వలె ఎంతెంతగా కూడబెట్టుకొన్నప్పటికీ చివరికి – తీసెయ్యండి వీటిని అని అనకతప్పదు.

ఈ కష్టం నేను చెయ్యవలసిన అవసరం లేక పోయింది. గురుకృప వివేకమనే వెలుగునిచ్చింది. పొందాలనుకొంటే ఆ పరబ్రహ్మ పదవిని పొందాలి. జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశేభ్య: । ఆ ఆత్మదేవుడిని తెలుసుకోవడం వలన మనుష్యుడు అన్ని బంధనాల నుండి శాశ్వతంగా ముక్తుడైపోతాడు. వాటికై తపన, నిమగ్నత ఉండేవి. 'పంచదశి'ని చదివే వ్యక్తి చదువుతూ ఉన్నాడు. మేము వింటూ ఉన్నాం. గురుదేవులు తన స్వభావంలో, విశ్రాంతి యోగంలో ఏ ప్రకారంగా కూర్చొని ఉన్నారంటే ఆజ్ఞాకేంద్రంపైన గురువు యొక్క చెయ్యి ఉంది. మేము వింటూ ఉన్నాం. గురువును కూడా దర్శిస్తూ ఉన్నాం.

**చాతక మీన పతంగ్ జబ్ పియా బిన్ రహ్ పాయ్ ।**
**సాధ్య కో పాయే బినా సాధక్ క్యోం రహ్ జాయ్ ॥**

గురుదేవులు కొంత దృష్టిని సారించి ఇలా అన్నారు : "అర్థం చేసుకొంటూ ఉన్నావా?" నేను వినయంగా చేతులుజోడించాను. తరువాత ప్రకరణ యొక్క సత్‌సంగం జరుగుతూనే ఉంది. బుద్ధిపూర్వకమైన వివేకం మన యొక్క స్థానానిది. అది పాండిత్యానికి సంబంధించినది కావచ్చు. అటువంటి పాండిత్యంతో కాదు గానీ మామూలుగా సంకోచంతో 'అవును' అని అన్నాను.

దేనిచే అన్ని వివేకాలు పుట్టి లీనమైపోతాయో ఆ పరమ వివేకస్వరూపంలో సర్వదా సంచరించే నా యొక్క శివస్వరూపులగు గురుదేవులు మరొక దృష్టి సారించారు. అంతే, అంతటా వ్యాపకత్వం–వ్యాపకత్వం, ఆనందం–ఆనందం, అనంతం–అనంతం... మాట ఎక్కడికి పోయిందో, కళ్ళు తెరుచుకొనే ఉన్నాయా !

**ఆశ్వయుజ శుద్ధ రెండున, రెండువేల ఇరవై ఒకటిన ।**
**మధ్యాహ్నం రెండున్నరకు ఈశుడు కలిసెను ఈశుని ॥**
**దేహమంత ఇక మిథ్యయే, జగతి అయ్యె నిస్సారం ।**
**అయ్యెనప్పుడే ఆత్మతో అతడికి సాక్షాత్కారం ॥**

స్థూల దేహం, సూక్ష్మదేహం, కారణ దేహం – అనేవి ప్రకృతికి చెందినవి. వీటిలో పరివర్తన ఉంటుంది. కారణదేహంలో నిద్ర వస్తుంది. మేలుకోవడం ఉంటుంది. సూక్ష్మదేహంలో ఆలోచన పుడుతుంది, వికారాలు పుడతాయి, వెళ్ళిపోతాయి. స్థూల దేహంలో కూడా బాల్యదశ, యౌవనం, వృద్ధాప్యం వస్తాయి, మారిపోతాయి. అయినప్పటికీ ఏదైతే మారదో అందులో నిలిచిఉండే నా లీలాశాహ్‌జీ భగవంతునికి కోట్లాది ప్రణామాలు, మళ్ళీ–మళ్ళీ ప్రణామాలు ! ఇది మాకు సాధ్యం కానిది. మేము ప్రయత్నించినట్లయితే కర్తాభావం నిలిచి ఉంటుంది. కొన్ని అనుభూతులు లభిస్తాయి కానీ అహంకారం పెరుగుతుంది. అవి లభించనట్లయితే వైఫల్యం యొక్క విషాదంలో పడతాం. విషాదంలో పడనీయలేదు, అహంకారంలో చిక్కుకోనీయలేదు. మన హృదయంలోనే హృదయేశ్వరుని దర్శింపజేసే సద్గురువు లీలాశాహ్‌జీ గారికి ఎన్ని ప్రణామాలు చేసినప్పటికీ వారి యొక్క కృపకు ఋణం తీర్చుకోలేము. అప్పటికీ కొంత సమయం తరువాత గురువు గారి పాదాల వద్దకు వెళ్ళాను. వారిని ప్రార్థించాను. "మీరు ఏదైతే ఇచ్చారో దాని నుండి ఋణ విముక్తుడను కావడానికి నన్నేదైనా ఆజ్ఞాపించండి. నాకేదైనా సేవను ఇవ్వండి."

నా గురుదేవులు ఇలా అన్నారు : "సేవ చేస్తావా ?"

నేనన్నాను : "అవును."

"ఏదైతే లభించిందో దానిలో స్థిరంగా ఉండు. ఇతరులను జాగృతం చెయ్యి. నువ్వు పానం చెయ్యి, ఇతరులచే పానం చేయించు."

ఇది వారి యొక్క సంకల్పమే ఇతరులచే పానం చేయిస్తూ ఉంది. నేను ఏమీ చెయ్యడం లేదు. ఇది వారి యొక్క ప్రసాదమే. సంగీతం కూడా వారిదే, పాట కూడా వారిదే. నిమిత్తమాత్రంగా ఈ శరీరం కనిపిస్తూ ఉంది. ఎవరైతే ప్రయోగించగలుగుతారో ఆ సంగీత వాయిద్యం వారిదే అవుతుంది. ఎవరైతే పాడగలుగుతారో ఆ పాట వారిదే అవుతుంది. వారే పాటను పాడుతూ ఉన్నారు, వారే వాయిద్యాన్ని వాయిస్తూ ఉన్నారు. ఓ గురుకృపా ! నువ్వు సదా నా హృదయంలో నివాసం ఉండాలి. ❐





## ఆరోగ్యానికి, పర్యావరణ రక్షణకు అమోఘమైనది ఆవునెయ్యి

దేశవాళి ఆవునెయ్యి శారీరక మానసిక మరియు భౌతిక వికాసంలో రోగనివారణతోపాటు పర్యావరణ శుద్ధికి ఒక గొప్ప సాధనం. దీనిని సేవించడం వలన :

(1) బలం, వీర్యం, ఆయుష్షు పెరుగుతాయి. పిత్తం శాంతిస్తుంది.

(2) స్త్రీ సంబంధమగు అనేక సమస్యలు కూడా దూరమౌతాయి.

(3) ఎసిడిటి మరియు మలబద్ధకం దూరమౌతాయి.

(4) ఒక గ్లాసు పాలల్లో ఒక చెంచా ఆవునెయ్యి మరియు మిశ్రీ కలిపి త్రాగడం వలన శారీరక మరియు మస్తిష్క బలహీనతలు దూరమౌతాయి.

(5) యౌవనదశ చాలాకాలందాకా ఉంటుంది. నల్లని ఆవు యొక్క నెయ్యి వలన వృద్ధుడైన వ్యక్తి కూడా యువకుడిగా మారతాడు.

(6) గర్భవతియైన తల్లి నెయ్యిని సేవించడం వలన గర్భంలోని బిడ్డ కూడా బలవంతుడుగా, తెలివైనవాడుగా మారతాడు.

(7) ఆవునెయ్యిని సేవించడం వలన అది హృదయాన్ని బలంగా మారుస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను పెంచదు. పెరుగును కవ్వంతో చిలికి తయారు చేసిన వెన్నతో తయారైన నెయ్యి హృదయవ్యాధులలో కూడా లాభదాయకం.

(8) దేశవాళీ ఆవు యొక్క నెయ్యిలో క్యాన్సర్‌తో పోరాడే, మరియు దానిని నిరోధించగలిగే ఆశ్చర్యాన్ని కలిగించే సామర్థ్యం ఉంది.

**గుర్తుంచుకోండి :** నెయ్యిని అధికంగా సేవించడం వలన అజీర్ణం కలుగుతుంది. ప్రతిరోజూ 10 నుండి 15 గ్రాముల నెయ్యి సరిపోతుంది.

**ముక్కులో నెయ్యి వేయడం వలన :**

(1) మానసిక శాంతి మరియు మెదడుకు శక్తి లభిస్తుంది.

(2) జ్ఞాపకశక్తి మరియు నేత్రజ్యోతి పెంపొందుతాయి.

(3) మైగ్రేన్‌లో ఉపశమనం కలుగుతుంది.

(4) సైనస్ సమస్య తొలగిపోతుంది.

(5) వెంట్రుకలు తెల్లబడడం, రాలడం ఆగిపోయి క్రొత్తవెంట్రుకలు రావడం మొదలౌతుంది.

(6) రాత్రి రెండు ముక్కుపుటాలలోను రెండు రెండు చుక్కలు ఆవునెయ్యి వెయ్యడం వలన, రాత్రికి నాభిపైన, అరికాళ్ళపైన ఆవునెయ్యిని రాసి నిద్రించడం వలన గాఢనిద్ర వస్తుంది.

**పరిమాణం :** నాలుగు నుండి ఎనిమిది చుక్కలు

**ఆవునెయ్యితో వాతావరణాన్ని శుద్ధంగా, పవిత్రంగా మార్చండి**

(1) అగ్నిలో ఆవునెయ్యిని ఆహుతి ఇవ్వడం వలన దాని పొగ ఎంత దాకా విస్తరిస్తుందో అక్కడిదాకా మొత్తం వాతావరణ కాలుష్యం మరియు అణు ప్రభావం లేకుండా పోతుంది. కేవలం ఒక చెంచాడు ఆవునెయ్యితో ఆహుతి ఇవ్వడం వలన ఒక టన్ను ప్రాణవాయువు (ఆక్సిజన్) ఏర్పడుతుంది. మరే ఉపాయంతోను ఇది సాధ్యం కాదు.

(2) ఆవు నెయ్యి, బియ్యంతో ఆహుతి ఇవ్వడం వలన ఎన్నో మహత్త్వపూర్ణమగు వాయువుల ఉదాహరణకు - ఇథిలీన్ ఆక్సైడ్, ప్రోపిలీన్ ఆక్సైడ్, ఫార్మల్డిహాయిడ్ మొదలగు ఉత్పన్నం అవుతాయి. ఇథిలీన్ ఆక్సైడ్ గ్యాస్ నేడు అన్నిటికంటే అధికంగా ఉపయోగపడే క్రిమి నిరోధక గ్యాస్, అది ఆపరేషన్‌తోపాటు ప్రాణాల్ని కాపాడే ఔషధులలో ఉపయోగించబడుతుంది.

(3) మనుష్యశరీరంలో చేరుకొన్న రేడియో ధార్మిక కిరణాల దుష్ప్రభావాన్ని నశింపజేసే అంతులేని సామర్థ్యం ఆవునెయ్యిలో ఉంది. ❐

**ప్రత్యేక సూచన**

'ఋషి ప్రసాద్' మాస పత్రికకు మనియార్డర్ పంపించేటప్పుడు మీ పేరును, చిరునామాను, పిన్‌కోడ్‌ను, ఫోన్ నంబరును వ్రాయడం మరవకండి.

# సంస్థా సమాచారం

**('ఋషి ప్రసాద్' ప్రతినిధి)**

25 నుండి 31 జులై దాకా నివాయి (రాజ.)లో పూజ్యబాపూజీ నివాసం జరిగింది. ఆ తరువాత **ఆగష్టు 1 (మధ్యాహ్నం)** బాపూజీ **లాల్‌సోట్** చేరుకొన్నారు. ఇక్కడ భక్తుల ద్వారా తయారుచెయ్యబడిన క్రొత్త ఆశ్రమం ఆరంభం సంత్ శ్రీ కరకమలాలతో జరిగింది.

ఆగష్టు 1 రాత్రికే పూజ్యబాపూజీ **జైపూర్** ఆశ్రమం చేరుకొన్నారు. **ఆగష్టు 2న** అందరూ కోరుకొనే వారయ్యే రహస్యాన్ని చెబుతూ పూజ్యశ్రీ ఇలా అన్నారు : "మీరు ఎక్కడికైనా వెళ్ళినట్లయితే మీ తెలివితో, శరీరంతో, మనస్సుతో, ధనంతో ఇతరులకు జ్ఞానం పెరిగేటట్లుగా, ఆరోగ్యంగా చక్కగా ఉండేటట్లుగా సేవను చెయ్యాలి. 'నేను పెద్దదానిని, నేను పెద్ద 'సేరును...' ఈ అభిమానాన్ని కలిగించుకోకండి, మీ వ్యక్తిగత ఖర్చును తగ్గించుకోండి. అలా చేసినట్లయితే ప్రభావ వంతులుగా కాగలుగుతారు, మిమ్మల్ని కోరుకోవడం జరుగుతుంది." ఆ తరువాత బాపూజీ చేరుకొన్నారు పుష్కర్‌కు చెందిన దుంగరియా ఆశ్రమానికి. ఇక్కడ 2 (సాయంత్రం) నుండి 3 (ఉదయం) దాకా పూజ్యశ్రీ నివాసం జరిగింది.

**3 (సాయంత్రం) మరియు 4 ఆగష్టు (ఉదయం)న పాలీలో** పూజ్యబాపూజీగారు సత్‌సంగ-వర్షాన్ని కురిపించారు. **ఆగష్టు 4 (మధ్యాహ్నం) సుమేర్‌పూర్‌లో** సత్‌సంగం కేవలం ఒక్క పూట మాత్రమే జరగవలసి ఉండగా భక్తుల ప్రార్థన మరియు పిలుపు మేరకు భక్తవత్సలుడగు గురువర్యులు ఆగష్టు 6 (ఉదయం) దాకా అక్కడ ఉండి అందరినీ సత్‌సంగ-అమృతంతో తృప్తులను గావించారు.

**ఆగష్టు 6 (మధ్యాహ్నం)న** సత్‌సంగ-గంగా ప్రవాహం చేరుకొంది **సిరోహీ**లోకి. దీని పూర్వపు నామం శివపురిగా ఉండేది. 18 సంవత్సరాల తరువాత ప్రియమైన బాపూజీని తమ మధ్యగాంచి ప్రజలు 24 గంటల కంటే కూడా తక్కువ సమయంలో సత్‌సంగానికై పూర్తి ఏర్పాట్లు చేసేశారు. సత్‌సంగ పిపాసులతో మండపం పూర్తిగా నిండిపోయింది.

సత్‌సంగం యొక్క తరువాత మజిలీ **ఆగష్టు 7న** కవియగు మాఘుని జన్మభూమి **భీనమాల్.** దీని మూల నామం 'శ్రీమాల్ నగర్'గా ఉండేది. అనగా 'శ్రీ' (లక్ష్మి) యొక్క నగరం. ఆగష్టు **8న బాడ్‌మేర్**వాసులు పూజ్యబాపూజీ గారిని తమ మధ్య గాంచి సంతోషంతో పరవశించి పోయారు.

**ఆగష్టు 9 (సాయంత్రం)**న **బాలోతరా**లో సత్‌సంగం తరువాత **10 మరియు 11 ఆగష్టున భక్తికి** నిలమైన **జోధ్‌పూర్**లో పూజ్యశ్రీ భక్తి మరియు జ్ఞానం యొక్క సత్‌సంగ గంగను ప్రవహింపజేశారు. ఆ సమయంలో పూజ్యశ్రీ గారి నివాసం పాల్ గాఁవ్, జోధ్‌పూర్‌లో ఉన్న ఆశ్రమంలో జరిగింది.

12 నుండి 16 ఆగష్టు ఉదయం దాకా పూజ్యబాపూజీ గారి నివాసం మణయిాలో ఒక రైతు ద్వారా నిర్మించబడిన కుటీరంలో జరిగింది.

16 (మధ్యాహ్నం) మరియు ఆగష్టు 17న ఢిల్లీలోని రజోకరి ఆశ్రమంలో నివాసం తరువాత **18 నుండి 20 ఆగష్టు (ఉదయం)** దాకా రక్షాబంధన మహోత్సవం మరియు పూర్ణిమ దర్శన-సత్‌సంగం **ఢిల్లీ**లోని రామలీలా మైదానంలో జరిగింది. ఇక్కడ మొదటి 2 రోజులు విడవకుండా వర్షం కురిసినప్పటికీ శ్రద్ధాళువుల సమూహంలో ఎటువంటి లోటూ కనిపించలేదు.

**20 (మధ్యాహ్నం) మరియు 21 ఆగష్టున** రక్షాబంధన మహోత్సవం మరియు పూర్ణిమ దర్శన-సత్‌సంగాల నిమిత్తం భక్తవత్సలురు పూజ్య బాపూజీ చేరుకొన్నారు **అహ్మదాబాద్ ఆశ్రమానికి.** ఢిల్లీ మరియు ఇక్కడ రెండు ప్రదేశాలలో సాధకుల తరఫునుండి బ్రాహ్మణులు వైదిక మంత్రోచ్చారణ ద్వారా మరియు భక్తులు మానసిక రూపంగా తమ గురుదేవులకు రక్షాసూత్రాన్ని కట్టారు.

పూజ్యబాపూజీ 24 సాయంత్రం ఇండోర్ ఆశ్రమం చేరుకొన్నారు. **25 ఆగష్టు (సాయంత్రం) ఇండోర్** ఆశ్రమంలో సంత్‌సంగ-కార్యక్రమం సుసంపన్నమయ్యింది. 27 ఆగష్టున పూజ్యశ్రీ **సూరత్** చేరుకొన్నారు. **28 మరియు 29 ఆగష్టున** జన్మాష్టమి మహోత్సవంలో సత్‌సంగ-వర్షంతోపాటు ఉట్టిని పగలగొట్టే కార్యక్రమం మరియు విశాల సంత్ సమ్మేళనం కూడా జరిగింది.

ఇక్కడ భారతదేశం నలువైపుల నుండి వచ్చిన సంత్‌లు దుష్ప్రచారకులకు చెప్పారు మొత్తం సంత్-సమాజం పూజ్య బాపూజీగారి వెంటే ఉంది. భ్రమకు గురిచేసే ప్రచారంతో సంత్-సమాజం మరియు ధర్మప్రేమీ, దేశప్రేమీ ప్రజలు ఏవిధంగానూ భ్రమలకు గురికారని. **(చదవండి పేజీ 4)**

# సంత్‌లపైన దౌర్జన్యం అనగా సంస్కృతిపైన గొడ్డలి వేటు




పూజ్య సంత్ శ్రీ ఆశారామ్‌జీ బాపూగారు




'ధర్మ రక్షా మంచ్' సంకల్ప సభ అధ్యక్షులు పూజ్య బాపూజీగారు



"ఈ (వ్యక్తిత్వంపై) ఆరోపణ నిరాధారం, కుట్ర. నా నిజాయితీ నాతో ఉంది. సత్యానికి సెగ తగలదు, అసత్యానికి కాళ్ళుండవు. భారతీయ సంస్కృతికి వ్యతిరేకంగా ఎంతో లోతైన దుష్ప్రచారం జరుగుతూ ఉంది. కాబట్టి భారతదేశం యొక్క శ్రేయోభిలాషులందరూ సంస్కృతి రక్షణ కొరకు ఒక్కటి కావాలి."

- పూజ్య సంత్ శ్రీ ఆశారామ్‌జీ బాపూగారు



"పూజ్యబాపూజీగారిపైన ఏదైతే బురద చల్లబడిందో, ఏవైతే పూర్తిగా అసత్యపు ఆరోపణలు చెయ్యబడ్డాయో వాటిని విన్న ప్రతి హిందువు యొక్క మనస్సు బాధకు లోనయ్యింది."- శ్రీ అభయ వర్తక్, జాతీయ ప్రవక్త, సనాతన సంస్థ



"అఖిల భారతీయ సంత్ సమితి సంత్‌లు పూజ్యబాపూజీగారి వెంట ఉన్నారు."

- 'అఖిల భారతీయ సంత్ సమితి' జాతీయ మహామంత్రి మహామండలేశ్వరులు శ్రీ దేవేంద్రానందగిరిజీ



"దేశమంతటా తిరుగుతూ ప్రతి వ్యక్తి మనస్సులో మంచి సంస్కారాలను మేల్కొల్పడం అనేది ఒక జాతీయ కర్తవ్యం. అదే ఇప్పటిదాకా మనదేశాన్ని జీవించగలిగేటట్లు చేసింది. దీని బలంతో మనం ఉజ్జ్వల భవిష్యత్తు యొక్క స్వప్నాన్ని చూస్తూ ఉన్నాము. పూజ్యబాపూజీ మొత్తం దేశమంతటా సంచరిస్తూ జాగరూకతను కలిగించే శంఖారావాన్ని పూరిస్తూ ఉన్నారు. సర్వధర్మ సమభావన యొక్క శిక్షణను ఇస్తూ ఉన్నారు, సంస్కారాలను కలిగిస్తూ ఉన్నారు మరియు మంచి-చెడుల మధ్య భేదాన్ని తెలియజేస్తూ ఉన్నారు. నేను బాపూజీగారి చరణాలలో వినమ్రతతో నమస్కరించాలని కోరుకొంటున్నాను." - శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి, మాజీ ప్రధానమంత్రి



"మొత్తం దేశంలో ఒక రకమైన వాతావరణం తయారు చెయ్యబడుతూ ఉంది. మన సంత్‌లపైన అబద్ధపు ఆరోపణలు చెయ్యబడుతూ ఉన్నాయి. మన పూజ్య సంత్ ఆశారామ్ బాపూగారి వయస్సు 73 సంవత్సరాలు. వారిపైన రేప్ కేసును బనాయించి వారిని అరెస్టు చేస్తారా ? మీ హృదయాలలో సంత్‌ల పట్ల ఏ గౌరవం ఉందో, నిష్ఠ ఉందో, శ్రద్ధాభావనలు ఉన్నాయో వాటిని లేకుండా చేసేస్తాం అని హిందూ సమాజానికి చెప్పడానికే ఈ అరెస్టు." - విశ్వహిందూ పరిషత్తు యొక్క ముఖ్య సంరక్షకులు మరియు మాజీ జాతీయ అధ్యక్షులు శ్రీ అశోక్ సింఘాల్



"నేడు ఈ ప్రపంచంలోని అన్యాయాలకు, దుష్కర్మలకు అందరి కంటే పెద్ద శత్రువులు ఎవరైనా ఉన్నారంటే వారు బాపూజీగారే. అందువలననే వారిపైన ఎక్కువ దాడులు (దుష్ప్రచారాలు) జరుపబడుతూ ఉన్నాయి."

- 'సుదర్శన ఛానల్' యొక్క ఛైర్మన్ శ్రీ సురేశ్ చౌహాన్



"సంత్ ఆశారామ్‌జీ బాపూ నిర్దోషులు. సంత్‌లు వారి వెంటే ఉన్నారు."

- భాజపా ఉపాధ్యక్షులు సాధ్వీ ఉమాభారతి

# పూజ్యబాపూజీగారిపైన మోపబడిన అబద్ధపు, ఇష్టారీతి ఆరోపణలు మరియు వారి అరెస్టుకు వ్యతిరేకంగా బహిరంగ వ్యతిరేక-ప్రదర్శనలు

RNP. NO. GAMC 1504/2012-14
(Issued by SSPOs Ahd, valid upto 31-12-2014)
Licence to Post without Pre-payment.
WPP No. 13/12-14
(Issued by CPMG UK. valid upto 31-12-2014)
RNI NO. GUJTEL/2005/15870

Posting at Dehradun G.P.O. between 1st to 17th of every month.




స్థలాభావం వలన అన్ని ఫోటోలను ప్రచురించలేకపోతున్నాము. ఇతర అనేక ఫోటోల కొరకు వెబ్‌సైట్ www.ashram.org ను చూడండి

'A 2 Z' మరియు 'సుదర్శన్' వంటి సంస్కృతినిష్ఠ కలిగిన విశిష్ట ఛానళ్ళు పూజ్యబాపూజీగారి కోట్లాది శిష్యుల యొక్క మరియు జాగరూకులైన ప్రజల యొక్క పిలుపును సమాజం దాకా చేర్చాయి. కానీ ఇతర అనేక ఛానళ్ళు మౌనం దాల్చాయి. అలా ఎందుకు ?

